Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి:02 | సంచిక: 38 | మంగళవారం | జనవరి 06, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.02 | Issue No.38 | Tuesday | 06,January 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## నాలెడ్జ్ బేస్ట్ సొసైటీ తయారులో

# యూనివర్సిటీలది కీలకపాత్ర

❖ వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు... సంస్కరణల అంబాసిడర్లు ❖ ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా తయారుచేయడమే మా లక్ష్యం ❖ వైస్ చాన్సలర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- నాలెడ్జి బేస్డ్ సొసైటీని తయారుచేయడంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పబ్లిక్ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..విద్యారంగాన్ని నడిపించే నాయకులు, సంస్కరణల అంబాసిడర్లుగా వైస్ ఛాన్సలర్లు పనిచేయాలని కోరారు.

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే...

# తెలుగు జాతి పురోగతి



జల వివాదాల శాశ్వత పరిష్కారం నా లక్ష్యం

సాగునీటి వ్యవస్థకు దారి చూపించింది ఎన్టీఆర్

కాళేశ్వరం నిర్మాణానికి నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు

తెలుగుభాష పరిరక్షణ ఉద్యమానికి సీఎం పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు: తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా ఉంటేనే తెలుగు జాతి పురోగతి సాధ్యమవుతుందని... ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని... తెలుగు వారంతా ఐక్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. గుంటూరులో సోమవారం శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని తపాల శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ... 'మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా, తెలుగే మనకు మాతృభాష. తెలుగు వారంతా ఐకమత్యంగా ఉంటేనే అగ్రస్థానంలో నిలుస్తాం. సాగునీటి వ్యవస్థకు దారి చూపింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ కాలువలు తెచ్చారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి లిఫ్ట్, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో నీటిని పొదుపు చేసి 20 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశాం.

మిగతా 2లో

## వైద్యారోగ్య శాఖ ప్రతి కదలికపై ప్రజలకు నిరంతర సమాచారం



19 నెలల కూటమి పాలనలో రోజుకొక పత్రికా ప్రకటన విడుదల

ప్రజారోగ్య భద్రత దిశగా ప్రయత్నాలపై 413 ప్రకటనలు జారీ

ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కృషి

మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- సమగ్ర పురోభివృద్ధికి అత్యంత కీలకమైన నాణ్యమైన మానవ వనరుల ఏర్పాటుకు ప్రజారోగ్య భద్రత అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని గత 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఈ దిశగా వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రతి ప్రయత్నాన్ని ప్రజలకు తెలియజేయడంపై దృష్టి సారించామని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ ప్రయత్నంలో భాగంగా గత 19 నెలల్లో వివిధ అంశాలపై మంత్రిత్వ శాఖ 413 పత్రికా ప్రకటనలు జారీ చేసిందని సోమవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యవహరించిందని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సమాచారం అందజేయడంపై వైద్యారోగ్య శాఖ దృష్టిపెట్టిందని మంత్రి తెలిపారు.

రోజుకొక ప్రకటన జారీ

గత 19 నెలల కాలంలో సుమారు మొత్తం 380 పనిదినాలుండగా ప్రజల సమాచారం కోసం కనీసంగా ప్రతి పనిరోజుకి ఒక పత్రికా ప్రకటన జారీ చేయడం జరిగిందని మంత్రిసత్యకుమార్ తెలిపారు. మొత్తం 413 పత్రికా ప్రకటనల్లో 132 ప్రకటనలు తమ కార్యాలయం నుండి వివిధ ప్రధానాంశాలపై జారీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ రీతిన మంత్రి కార్యాలయం వారానికి సగటున 2 పత్రికా ప్రకటనలు జారీ చేసిం దని తెలిపా రు. మంత్రిత్వ శాఖ అధీనంలోని పలు విభాగాలు, జాతీయ ఆరోగ్య మిష న్( ఎన్‌హెచ్‌ఎం) కింద అమలు చేయబడుతున్న దాదాపు 35 ఆరోగ్య పథకాల అమలు గురించి 281 పత్రికా ప్రకటనలు విడుదలైనట్లు తెలిపారు

మీడియాకు కృతజ్ఞతలు

ప్రజారోగ్య భద్రత ప్రాధాన్యత దృష్ట్యా వైద్యారోగ్య శాఖ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేయవేడంలో ఆసక్తి చూపిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న పలు ప్రధాన కార్యక్రమాలకు కూడా విస్తృత ప్రాచారాన్ని కల్పించి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

పత్రికా ప్రకటనల్లో చోటు చేసుకున్న అంశాలు

గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో వైద్యారోగ్య రంగంలో నెలకొన్న పరిస్థితులు మరియు వాటిని చక్కదిద్దడానికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు చర్యలు, ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపర్చడానికి అవసరమైన చర్యల గుర్తింపు

మిగతా 2లో..

## ఆవకాయ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- క్షేత్రస్థాయి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్య అమరావతి ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పకడ్బందీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి సోమవారం పున్నమిఘాట్‌ను సందర్శించారు. కార్యక్రమాల షెడ్యూల్, వేదికల వద్ద సీటింగ్ అరేంజ్‌మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. ఇప్పటికే పూర్తయిన ఏర్పాట్లతో పాటు చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. కలిసికట్టుగా ఆవకాయ్ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.



దసరా ఉత్సవాలు, భవానీ దీక్షా విరమణల సందర్భంగా ఆధునిక సాంకేతికత సహకారంతో భక్తుల భద్రతకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడంతో ఇదే స్ఫూర్తితో ఆవకాయ్ ఉత్సవాలకు తరలివచ్చే సందర్శకుల భద్రతకు పెద్దపీట వేస్తూ భద్రతా ప్రణాళికల అమలుకు సీపీ రాజశేఖరబాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు.

## ఈ నెల 18న మేడారంకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి, హైదరాబాద్:- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునరుద్ధరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహా మంత్రులు హాజరు కానున్నారు.కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభాపతి, ఇతర మంత్రులకు మేడారం మహా జాతరకు ఆహ్వానం అందింది. అసెంబ్లీలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ ఆహ్వాన పత్రికలను అందించారు. మేడారం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించింది.

మిగతా 2లో..

# భోగాపురం నిర్మాణం క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదే..

అసెంబ్లీలో చర్చకు సిద్ధమా... జగన్ కు మంత్రి సవిత సవాల్

బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత

ఘనంగా బెస్త, షేక్ కార్పొరేషన్ల పాలకమండళ్ల ప్రమాణస్వీకారం



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకన్న జగన్

ఎయిర్ పోర్టు, రాయలసీమల ఎత్తిపోతలపై

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ : భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం క్రెడిట్ మొత్తం సీఎం చంద్రబాబుదేనని, జగన్ ఫేక్ ప్రచారం మానుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జగన్ కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. తన నీలి మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని జగన్ మంత్రి సవిత హెచ్చరించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణ స్వీకారలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భోగాపురం విమానాశ్ర య నిర్మాణంలో కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబునేని తేల్చి చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది కూడా సీఎం చంద్రబాబేనన్నారు. శనివారం భోగాపురం ఎయిర్ పోర్టు విమానం ల్యాండ్ అయ్యిందని, ఉత్తరాంధ్ర ప్రజల్లో కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. మరో ఆరు నెలల్లో ఎయిర్ పోర్టు ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

అసెంబ్లీకి రా చర్చిద్దాం...

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధంతా తన వల్లేనని జగన్ ఫేక్ ప్రచారాలు చేసుకుంటున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఎర్ర బస్ రాని భోగాపురంలో ఎయిర్ పోర్టు ఎందుకని విమర్శలు గుప్పించిన విషయం జగన్ కు గుర్తు లేదా..? అని ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి కారణం సీఎం చంద్రబాబేనంటూ జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆ ప్రాజెక్టు నిలిచిపోవడానికి జగన్ అసమర్థతే కారణమన్నారు. జగన్ కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని, సభలో తప్పెరిదో తేలుద్దామని మంత్రి సవిత సవాల్ విసిరారు.అయిదేళ్ల పాలనలో తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి జగన్ ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటి అమరావతిని పట్టించుకోవడం మానేశారని, పోలవరం ప్రాజెక్టును గాలి కొదిలేశారని మండిపడ్డారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేవారన్నారు. జగన్ ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే ఇబ్బందులు తప్పవని మంత్రి సవిత హెచ్చరించారు.

బీసీలకు వెన్నుదన్నుగా సీఎం చంద్రబాబు

అనంతరం బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణస్వీకారాల సందర్భంగా చైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి సవిత ప్రమాణస్వీకారం చేయించారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## చైనాకే కాదు.. యావత్ ప్రపంచానికి ఒక గుణపాఠం



ఒక దేశం తన ప్రజలకు ఎంత మంది పిల్లలు ఉండాలో నిర్ణయించ గలదా..? ఒకప్పుడు ఈ ప్రశ్నకు చైనా ధైర్యంగా 'అవును' అని చెప్పింది. దశాబ్దాల పాటు అమలైన వన్ చైల్డ్ పాలసీ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది. జనాభా పెరుగుదల ఆపితే అభివృద్ధి వేగం పెరుగుతుందన్న నమ్మకం ఆ నిర్ణయానికి బలం. కానీ ఇప్పుడు అదే దేశం పూర్తిగా విరుద్ధమైన పాలసీలతో వెళ్తోంది. 'పిల్లలు పుట్టాలి, కుటుంబాలు పెద్దవిగా మారాలి' అని పిలుపునిస్తోంది. ఇది కేవలం పాలసీ మార్పు కాదు చైనా ఎదుర్కొంటున్న లోతైన జనాభా సంక్షోభానికి ప్రతిస్పందన.ఇటీవల చైనా తీసుకున్న చర్యలు చూస్తే ఈ ఆందోళన ఎంత తీవ్రమైందో అర్థమవుతుంది. కండోమ్స్, బర్త్ కంట్రోల్ పిల్స్ వంటి గర్భ నిరోధక సాధనాలపై 13 శాతం పన్ను విధించడమే కాకుండా, పిల్లల సంరక్షణకు సంబంధించిన ఖర్చులపై పన్ను మినహాయింపులు ప్రకటించింది. పిల్లలు పెంచితే ఆర్థికంగా లాభం ఉంటుందన్న సందేశాన్ని ప్రభుత్వం స్పష్టంగా పంపిస్తోంది. కానీ ఇక్కడ అసలు ప్రశ్న డబ్బు ఇస్తే ప్రజలు పిల్లలు కనడానికి సిద్ధపడతారా? చైనా ప్రభుత్వం ఇప్పుడు బేబీ బూమ్ గురించి మాట్లాడుతున్నా, గతం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుంచి దూరం కాలేదు. వన్ చైల్డ్ పాలసీ కాలంలో కుటుంబాలపై జరిగిన ఒత్తిడి, బలవంతపు గర్భస్రావాలు, జరిమానాలు ఇవి కోట్లాది మందిని మానసికంగా ప్రభావితం చేశాయి. 'పిల్లలు ఎక్కువైతే నేరం' అన్న భావన తరతరాలుగా మెదళ్లలో నాటుకుపోయింది. ఇప్పుడు ఒక్కసారిగా 'ఇంకా పిల్లలు కావాలి' అని చెప్పడం ఇప్పటికి ఇప్పటికి మారే విషయం కాదు.మరొక ముఖ్యమైన అంశం జీవన విధానం మారిపోయింది. పట్టణీకరణ పెరిగింది, విద్యా స్థాయి పెరిగింది, మహిళలు ఉద్యోగాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఒకప్పుడు కుటుంబం అంటే భద్రతగా భావించిన సమాజం, ఇప్పుడు వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇస్తోంది. పిల్లల పెంపకం ఖర్చు మాత్రమే కాదు, సమయం, కెరీర్‌పై ప్రభావం కూడా పెద్ద ప్రశ్నగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం పన్ను మినహాయింపులు ఇచ్చినంత మాత్రాన నిర్ణయాలు మారవు. చైనా ఎదుర్కొంటున్న అసలు సమస్య జనాభా తగ్గుదలతో పాటు వృద్ధాప్య జనాభా వేగంగా పెరగడం. యువత సంఖ్య తగ్గితే, కార్మిక శక్తి బలంగా తగ్గుతుంది. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. పెన్షన్లు, హెల్త్‌కేర్ ఖర్చులు పెరుగుతాయి. ఈ భయమే ప్రభుత్వాన్ని బేబీ బూమ్ పాలసీ వైపు నడిపిస్తోంది. కానీ పాలసీ మార్పులు, ప్రోత్సాహకాలు ఇవి లక్షణాలకు చికిత్స మాత్రమే. మూలకారణం ప్రజల మనస్తత్వంలో ఉంది.ఇక్కడే 'ఎంపిక & విశ్వాసం' అనే అంశం ముందుకు వస్తుంది. ప్రజలకు నిజమైన ఎంపిక ఉందా..? ప్రభుత్వం నేడు చెప్పేది రేపు మళ్లీ మార్చుకోదన్న విశ్వాసం ఉందా? గతంలో ఒక పాలసీతో జీవితాలను నియంత్రించిన ప్రభుత్వం, ఇప్పుడు విరుద్ధంగా మాట్లాడితే ప్రజలు అనుమానం వ్యక్తం చేయడం సహజం. 'ఈ రోజు పిల్లలు కనమంటారు, రేపు మళ్లీ ఆపమంటారా?' అనే ప్రశ్న ప్రతి యువ జంట మనసులో బలంగా నాటుకుంది. అందుకే చైనా సమస్య డబ్బు కంటే లోతైనది. ఇది నమ్మకానికి సంబంధించినది. సమాజంలో పిల్లలు కనడం గౌరవంగా, భద్రంగా, భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుందన్న విశ్వాసం కలగాలి. ఉద్యోగ భద్రత, వర్క్–లైఫ్ బ్యాలెన్స్, చైల్డ్‌కేర్ సదుపాయాలు, విద్యా వ్యవస్థ ఇవన్నీ కలిసి పని చేయాలి. కేవలం పన్ను రాయితీలు చిన్న భాగమే.ఈ పరిణామం ప్రపంచానికి కూడా ఒక పాఠం. జనాభా విధానాలు సంఖ్యల ఆట కాదు. అవి ప్రజల జీవితాలపై చూపే ప్రభావం. ఒకసారి మనస్తత్వం మారితే, దాన్ని తిరిగి మార్చడం అత్యంత కష్టం. చైనా ఇప్పుడు అదే సత్యాన్ని ఎదుర్కొంటోంది. చివరికి ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. జనాభాను చట్టాలతో నియంత్రించవచ్చు, కానీ పెంచలేం. ప్రజల మనసులు మారకుండా జనాభా మారదు. నమ్మకం తిరిగి రాకపోతే, ఏ బేబీ బూమ్ పాలసీ అయినా కాగితాల పైనే మిగిలిపోతుంది.

## నాలెడ్జ్ బేస్ట్ సొసైటీ తయారులో యూనివర్సిటీలది కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి

సమావేశానికి అధ్యక్షత వహించిన గౌరవ గవర్నర్ గారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పుట్టినరోజున కూడా సమావేశానికి హాజరైన గవర్నర్ గారి అంకితభావం అందరికీ స్ఫూర్తి. పాదయాత్ర మార్గదర్శనం

నా సుదీర్ఘపాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ యువతను నేను ప్రత్యక్షంగా కలిసి వారి ఆశలు, ఆకాంక్షలను తెలుసుకున్నాను. వారిలో చాలామందికి సర్టిఫికెట్లు ఉన్నా, ఉన్నతవిద్య పూర్తిచేసి బయటకొచ్చినపుడు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు. విద్యార్థులు, యువత ప్రశ్నలకు జవాబు చెప్పేందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నాను. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిని కలిసినప్పుడు ఆయన ఒక కీలక రాజకీయ ప్రముఖుడు హెచ్ ఆర్ డి శాఖను చేపట్టటం ఇదే మొదటిసారి చూశాను అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగ అభివృద్ధిపై మాకు గల నిబద్ధతకు ఇదే నిదర్శనం.

5అంశాలపై వీసీలు దృష్టి సారించాలి

పబ్లిక్ యూనివర్సిటీల బలోపేతానికి ఉన్నత విద్యలో ఐదు అంశాలపై దృష్టిసారించాలని భావిస్తున్నాను.

మొదటిది – బోధన, అవసరాల మధ్య వ్యత్యాసం. ఈరోజు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు నాణ్యతా ప్రమాణాలు లేని విద్య. మన డిగ్రీలకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ తక్కువగా ఉంది. ఇటీవల నేను స్టాన్‌ఫర్డ్ పూర్వ విద్యార్థుల సమావేశానికి వెళ్లగా, స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (MBA ప్రోగ్రామ్ నిర్వహించే సంస్థ) తమ మొత్తం కరికులం మార్పులు చేసింది. నేను ఎంబిఏ చేస్తున్న సమయంలో ఒకసారి మార్చారు, ఇప్పుడు మళ్లీ పూర్తిగా కొత్త పాఠ్యాంశాల రూపకల్పన చేస్తున్నారు. అందుకే కాలానుగుణంగా పాఠ్యాంశాలు పూర్తిస్థాయిలో మార్పులు చేపట్టడంపై దృష్టి పెట్టాలని వీసీలను కోరుతున్నాను.

రెండో సవాలు –ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు. తగిన ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు లేకపోవడంతో మనం ఇచ్చే డిగ్రీలకు విశ్వసనీయత తగ్గిపోతోంది. పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం అంతంత మాత్రమే ఉండడంతో ఇది మరింత కష్టతరం అవుతోంది.

మూడో సవాలు –ప్రయోజనం లేని పరిశోధనలు. పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. మన సంస్థల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లు బలహీనంగా పనిచేస్తున్నాయి.

నాలుగవ సవాలు –విద్యపై కన్నా అధిక సమయం పరిపాలనా అంశాలపై వెచ్చిస్తున్నారు. మన విద్యాసంస్థల్లో పాలన, నాయకత్వం, అధ్యాపక లోటు వంటి సమస్యలు ఉన్నాయని నాకు తెలుసు. ఈ సమస్యలు మనం తీసుకున్న నిర్ణయాల వల్ల కాకుండా, పాత వారసత్వ నిర్ణయాల కారణంగా వచ్చాయి. అయినప్పటికీ, మనం అకడమిక్ స్టాండర్డ్స్ పై మరింత సమయం కేటాయించాలి. అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచి, మన నిర్ణయాలు పాత పద్ధతులపై కాకుండా డేటా ఆధారంగా ఉండేలా చూసుకోవాలి.

ఐదవ సవాలు –విద్యార్థుల అనుభవంలో సమానత్వం, నిలకడ లోపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మార్గదర్శకత, సంక్షేమం, మానసిక మద్దతు లేమి పెద్ద సవాలుగా ఉంది.

భవిష్యత్ అవకాశాలపై దృష్టిపెట్టాలి

ఆర్థిక ఒత్తిడిని అధిగమించేందుకు ఆర్థిక స్వావలంబన వైపు యూనివర్సిటీలు అడుగులు వేయడం కూడా అవసరం. మన విద్యాసంస్థలు ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రతిభను తయారు చేశాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల సిఇఓలలో మన పూర్వవిద్యార్థులు ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం దీనికి ఉదాహరణ. ఈ నెట్‌వర్క్‌ను వినియోగించి ఆర్థిక స్వావలంబనను పెంచడం మన బాధ్యత. అదనంగా ప్రాంతీయ, సామాజిక, లింగ అసమానతలు అనే అంశంపై కూడా దృష్టి పెట్టాలి. ఉన్నత విద్యా వ్యవస్థలో ఈ ఐదు లోపాలు ఉన్నాయి. ఈరోజు జరుగుతున్న వీసీల సమావేశం ఈ ప్రాథమిక అంశాల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని నేను ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా యువతకు ఏది అవసరం, మనం ఏం నేర్పుతున్నాం అన్న దానిపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశ్రమలతో అనుసంధానం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం. నేను వెళ్లిన ప్రతి విశ్వవిద్యాలయంలో దీన్నే ప్రాధాన్యంగా చెప్పాను. రాబోయే దశాబ్దానికి సరిపోయేలా మన సిలబస్‌లో మార్పులు చేయాలి. ఎందుకంటే నాలెడ్జి చాలా వేగంగా మారుతోంది, రాబోయే 10 సంవత్సరాల్లో వచ్చే ఉద్యోగాలలో 80% ఇప్పటికీ తెలియని రంగాల్లో ఉండబోతున్నాయి. ఇవే మనం ఎదుర్కొనే ఆర్థిక సవాళ్లు.

పాతపద్ధతులను విడనాడాలి

ఇందుకోసం మనం యావత్ విద్యా విధానాన్ని ప్రక్షాళన చేయాలి. నాణ్యత కొలమానంగా విద్యార్థి ఏమి అర్థం చేసుకుంటాడు, దాన్ని ఎలా ఆచరణలో పెడతాడు అనే అంశంపై దృష్టిపెట్టాలి. పాతకాలపు పాఠాలను బోధించడం కొనసాగిస్తే, మనం సమయాన్ని వృథా చేయడం మాత్రమే కాదు — మన పిల్లలకు ద్రోహం చేసినట్లవుతుంది. అందుకే విశ్వవిద్యాలయాలు తమ పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షించి నవీకరించాలి. మల్టీ డిసిప్లినరీ విద్యను స్వీకరించాలి. బోధనను వాస్తవ జీవిత అవసరాలతో అనుసంధానం చేయాలి. ఇది మనందరి సామూహిక బాధ్యత. రెండవ అంశం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం. డిగ్రీలు పనికి గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని తీసుకురావాలి. నేను నా "పాదయాత్రలో" చూసినట్లు, మన సంస్థల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందలేకపోయినా, అమీర్ పేటలో నాలుగు నెలల శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం పొందగలిగారు. అమీర్ పేట ఎక్కడుందో మీ అందరికీ తెలుసు. ఇది మనం పరిష్కరించాల్సిన ప్రధాన అంశం. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు — ఇది మన సంస్థల వైఫల్యం. విశ్వవిద్యాలయాలు విద్య, ఉపాధి మధ్య వారధిగా మారాలి. ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత కోర్సులు, పూర్వ విద్యార్థుల మార్గదర్శకత్వం ప్రధాన పాత్ర పోషించాలి. మూడవ అంశం పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం. ఇది కేవలం పత్రికలలో ప్రచురణల నుండి ప్రయోజనాత్మక పరిశోధనల వైపు మారాలి. పరిశోధన అనేది విశ్వవిద్యాలయ ఆత్మ. విశ్వవిద్యాలయాలు నీటికొరత, వాతావరణ మార్పులు, వ్యవసాయ ఉత్పాదకత, ప్రజారోగ్యం, పోషకాహార సవాళ్లు వంటి సమస్యలకు పరిష్కారం అందించే సంస్థలుగా మారాలి. ఆవిష్కరణలు, స్టార్టప్స్, పేటెంట్లు, టెక్నాలజీ బదిలీలు విద్యా వ్యవస్థ విస్తరణకు దోహదపడాలి. నాల్గవ అంశం పాలన, నాయకత్వం, బోధకుల ప్రతిభ ప్రభావంతంగా పనిచేస్తుంది.

విద్యార్థులతో మాట్లాడండి

విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా సుస్థిరంగా ఉండాలి, వనరులను విభిన్నంగా అభివృద్ధి చేసుకోవాలి, అల్యూమ్నీతో అనుసంధానం ఏర్పరచుకోవాలి. ప్రాంతీయ అభివృద్ధిలో భాగం కావాలి. విద్యార్థుల అనుభవాలను పట్టించుకోని విశ్వవిద్యాలయం అది ఎంత పాతదైనా, ఎంత ప్రతిష్ఠాత్మకమైనదైనా — సమయానుకూలత కోల్పోతే ప్రమాదకరం. అందుకే నేను వైస్ చాన్సలర్‌లను ప్రతి వారం కొద్ది గంటలైనా విద్యార్థులతో నేరుగా మాట్లాడే "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నాను. విద్యార్థులతో ఎక్కువ పరస్పర చర్చలు జరగడం అవసరం.

ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా మారాలి

ప్రపంచ స్థాయి పబ్లిక్ విశ్వవిద్యాలయాలు మన లక్ష్యం. ఇది మన గౌరవ చాన్సలర్ గారు నాకు స్పష్టంగా ఇచ్చిన మార్గదర్శకం. "నాకు ప్రపంచ స్థాయి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కావాలి." మనం అందరం కలిసే దానిని సాధించగలం. మీ స్వతంత్రతను పరిరక్షిస్తాం, ప్రతిభను గుర్తిస్తాం, నేను మా గౌరవ చాన్సలర్ గారికి హామీ ఇస్తున్నాను. ఆయన నాయకత్వంలో మనందరం కలసి రాష్ట్ర పబ్లిక్ విశ్వవిద్యాలయాలను గర్వపడేలా తయారు చేస్తాం.

మన సరికొత్త ప్రయాణం ఈరోజు నుంచే ప్రారంభం కావాలి. ఇక్కడ చర్చించిన ప్రతి అంశంలో మీరు విజేతలై తదుపరి సమావేశంలో ఫలితాలు చూపాలి " అని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

## వైద్యారోగ్య శాఖ ప్రతి కదలికపై ప్రజలకు నిరంతర సమాచారం

మొదటిపేజీ తరువాయి

మరియ వాటి అమలు, వైద్యులు ఇతర సిబ్బంది నియామకం, బోధానాసుపత్రుల పనితీరు మెరుగుపర్చడానికి 30 సూత్రాల కార్య ప్రణాళిక, క్రమం తప్పకుండా మంత్రి నిర్వహించిన సమీక్షలు, వైద్య సిబ్బంది హాజరు మెరుగుపర్చడానికి చేపట్టిన నియంత్రణ మరియ దాని ఫలితాలు, వివిధ సమయాల్లో కొన్ని వ్యాధులు ప్రబలినప్పుడు చేపట్టిన చర్యలు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ప్రజారోగ్య రక్షణకు చేపట్టిన చర్యలు, పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి, హైబ్రిడ్ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా, ఆరోగ్య-ఐశ్వర్య-ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రగ్స్ మరియు ఆహార పదార్థాల తనిఖీ ప్రయోగశాలల నిర్మాణం, ఆయుష్ సేవల విస్తృతి, క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణం, డయాగ్నొస్టిక్ పరికరాల కొనుగోలు, కొత్త శానిటేషన్ ఏజెన్సీల నియామకం, 108 మరియు 104 సేవల నిర్వహణకు పటిష్టమైన నిబంధనలతో కొత్త ఏజెన్సీ నియామకం వంటి పలు అంశాలపై నిరంతరం మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

మొదటిపేజీ తరువాయి

## తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే... తెలుగు జాతి పురోగతి

గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం. ఆంధ్రా ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరు అందించాం. ప్రతి ఏడాది గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. గతేడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి సుమారు 6,282 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీళ్లను తెలంగాణ వాడుకున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదు. ఏపీలో నదులను అన్నింటినీ అనుసంధానించాలి. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

మాతృ భాష పరిరక్షణ మన బాధ్యత

ఘన చరిత్ర కలిగిన మన మాతృ భాషను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలి. సంక్రాంతికి ముందే మనకు అమ్మ భాష పండుగ వచ్చింది. మాతృభాషకు మనం ఇచ్చే గౌరవ వందనమే ఈ ప్రపంచ తెలుగు మహా సభలు. ఈ మహత్తర కార్యక్రమాన్ని తలపెట్టిన ఆంధ్ర సారస్వత పరిషత్‌కు నా ప్రత్యేక అభినందనలు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరును ఈ వేదికకు పెట్టినందుకు కృతజ్ఞతలు. తెలుగు భాషకు ఎంతో ఘన చరిత్ర ఉంది. వందలాది భాషలున్న మన దేశంలో కేవలం 6 భాషలకే ప్రాచీన హోదా లభించాయి. అందులో తెలుగు ఉండటం మనందరికీ గర్వకారణం. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో తెలుగు మాట్లాడేవారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారి సంఖ్య 10 కోట్లకు పైగానే ఉంది. ఈ సభలకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం సంతోషదాయకం. ఇలాంటి సభలు తెలుగు భాష పరిరక్షణకు, భాష గొప్పదనాన్ని చాటేందుకు ఉపయోగపడతాయి. తమిళనాడు, కర్నాటక, ఒడిశా, బెంగాల్‌లో కూడా తెలుగు చదివే విద్యార్థులు ఉన్నారు. దేశంలో జాతీయ భావన పెరగాలి. ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలి. ఇది దేశ ప్రజల మధ్య ఐక్యత తెస్తుంది. ఏ భాష తక్కువా కాదు... ఎక్కువా కాదు. మాతృభాష అమ్మతో సమానం. భాష అనేది మన సంస్కృతిని ముందుకు తీసుకు వెళుతుంది. మన అస్తిత్వాన్ని కాపాడుతుంది. అమ్మ భాషే లేకపోతే మన జీవితాలకు, మన జాతికి అర్థమే ఉండదని ముఖ్యమంత్రి అన్నారు.

తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహనీయులు

తెలుగు సాహిత్యంలో మనకు ముందుగా గుర్తు వచ్చేది అదికవి నన్నయ్య రాసిన మహాభారతం. కవిత్రయం నుంచి అష్ట దిగ్గజాల వరకు... గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు... ఎందరో మహానుభావులు తెలుగు భాషకు సేవ చేశారు. తెలుగు వైభవాన్ని చాటారు. పోతన భాగవతం, శ్రీనాథుడి భీమ ఖండం, వేమన, సుమతి, భాస్కర పద్యాలను మర్చిపోలేం. అన్నమయ్య, రామదాసు, వెంగమాంబ, మొల్ల ఇలా భక్తి మార్గంలోనూ తెలుగుకు వన్నె తెచ్చారు. తెలుగును విశ్వవ్యాప్తం చేశారు. తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ... జ్ఞానపీఠ్ అవార్డులు సొంతం చేసుకుని మన ఖ్యాతిని మరింత పెంచారు. గ్రాంథిక భాషకే పరిమితమైన తెలుగు వచనాన్ని ప్రజల వ్యవహార భాషగా మార్చిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తిని తెలుగు జాతి మర్చిపోదు. మద్రాసీలని పిలిచిన వారందరికీ తెలుగు వారి ఆత్మగౌరవం ఏమిటో చూపించిన వ్యక్తి ఎన్టీఆర్. నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. దేశంలో మొదటిసారి భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆనాడు తెలుగు జాతి ఐక్యత కోసం బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు రామోజీ రావు గారు చేసిన సేవను మరిచిపోలేం. సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన పీవీ నరసింహారావు తెలుగు వారు కావడం మనకు గర్వ కారణం. ఇటాలియన్ యాత్రికుడు 'నికోలో డి కాంటే' తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి 'సుందర తెలుంగై' అని కీర్తించారు. మన ప్రాస - యాస, మన సంధులు - సమాసాలు, మన సామెతలు – పొడుపు కథలు అన్నీ మనకే ప్రత్యేకం. అందుకే దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు కీర్తించారని సీఎం చంద్రబాబు అన్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలు అభినందనీయం

తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి కోసం ఆంధ్ర సారస్వత్ పరిషత్ సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సభల ద్వారా విదేశాల నుంచి తెలుగు ప్రతినిధుల్ని ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. కవి సమ్మేళనాలు, సదస్సులు, పుస్తక ప్రదర్శనలతో తెలుగు సంస్కృతిని సదస్సులో చాటారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి, ప్రతిభ చూపిన వారికి పూర్ణ కుంభ పురస్కారాలు, ఆంధ్ర శ్రీ – ఆంధ్ర సారస్వత రత్న వంటి అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం. నాడు 1911లో చెన్నయ్‌లో నాటిన చిన్న విత్తనం 1949లో హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్‌గా ఎదిగింది. ఇప్పుడు మరింతగా విస్తరిస్తోంది. గజల్ శ్రీనివాస్, కడిమిళ్ల వరప్రసాద్, మేడికొండ శ్రీనివాస్, చక్రావధానుల రెడ్డప్ప వంటి వారు 2017లో ఆంధ్ర సారస్వత్ పరిషత్‌ను మళ్లీ ఊపిరి పోశారు. 2022లో భీమవరంలో, 2024లో రాజమండ్రిలో, ఇవాళ గుంటూరులో ఈ సంబరాలు చేస్తున్నారు. 2027లో మారిషస్ లో నిర్వహించ తలపెట్టారు. తెలుగు మహా సభలకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. విలువలు నేర్పేది సంస్కృతి. ఆ సంస్కృతికి మూలం భాష.. భాషాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం. అలాగే వివిధ దేవాలయాల్లో ఆస్థాన విద్వాంసులను, ఆస్థాన కవులను నియమించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ప్రపంచ మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

టెక్నాలజీతో భాషను కాపాడుకోవడం సులభం

హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో ప్రజలు మాట్లాడే ఏకైక భాష తెలుగు. మాతృభాష మన మూలాలకు సంకేతం. ముందు మాతృభాషలో రాణిస్తేనే ఏ రంగంలోనైనా రాణిస్తాం. టెక్నాలజీ వల్ల భాషను కాపాడుకోవడం సులభతరం అవుతుంది. ఉద్యోగానికి, ఉపాధికి ఇంగ్లీష్ అవసరం. జీవితానికి మాతృభాష అవసరం. భాష కేవలం కమ్యూనికేషన్ మాత్రమే కాదు. అది మన ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఆధారం. మాతృభాషను కాపాడితేనే సంస్కృతి నిలబడుతుంది. ఎన్టీఆర్ 1985లో హైదరాబాద్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని స్థాపించారు. రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ఎన్టీఆర్ చాటి చెప్పగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని నేను పిలుపునిచ్చాను. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు జాతి ముందుండాలని నాడు సైబరాబాద్ నిర్మించి ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాం. నేను ఇచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు వారు అద్భుతంగా రాణిస్తున్నారు. సమైక్యాంధ్రలో తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా నవ్యాంధ్రలో రెండోసారి ముఖ్యమంత్రి పనిచేసే అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు జీవితమంతా రుణపడి ఉంటాను. చాలా దేశాల్లో జనాభా తగ్గుతోంది. వయోవృద్ధులు పెరుగుతున్నారు. మన దేశానికి యువత గొప్ప వరం. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదాం. ప్రపంచంలో తెలుగు జాతి గొప్ప స్థానంలో నిలవాలన్నదే నా సంకల్పం. మన కవులు, కళాకారులు, వారసత్వ సంపదను కాపాడుకుందాం. భారతీయ కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పది. మన సంస్కృతిని చాటి చెప్పే పండుగలను ఆనందంగా జరుపుకుందాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరయ్యారు.

## 'భోగాపురం' నిర్మాణం క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదే..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు జీవో నెం.217 రద్దు చేశామన్నారు. చేపల వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి 20 వేల పెంచామన్నారు. మత్స్యకారులకు డీజిల్ ను రూ.6 లకు అందజేస్తున్నామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు. త్వరలో అమలుచేయబోయే ఆదరణ 3.0 పథకంలో మత్స్యకారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీల ఆత్మ గౌరవానికి ప్రాధాన్యమిస్తూ, త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అంతకుముందు మంత్రి సవితను మత్స్యకార సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బి.శ్రీధర్, షేక్ కార్పొరేషన్ ముక్తాయర్ సహా పలు కార్పొరేషన్ల చైర్మన్లు పేరేపి ఈశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, సీహెచ్.పాపారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 18న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మేడారంలో ఇప్పటికే భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి సుమారు 2 లక్షల మంది భక్తులు తరలి వచ్చారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, జంపన్న, నాగులమ్మకు ముడుపులు కట్టి తమ భక్తిని చాటుకున్నారు. గద్దెల వద్ద పసుపు, కుంకుమ సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించిన కూటమి ప్రభుత్వం!

**దేశంలో మొదటిసారి తగ్గించిన ఘనత సిఎం చంద్రబాబుదే.**
**ట్రూ ఆఫ్ చార్జీల కింద 4900 ప్రజలకు లబ్ది**
**శెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ చెప్పింది**

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం
గత ప్రభుత్వంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన జగన్ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీలు ట్రూ అప్ లో ఉన్న చార్జీలను కింద చేసి సుమారు 4900 కోట్ల లబ్దిని ప్రజలకు చేకూర్చడం జరిగిందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ 2019లో మనకి మిగులు విద్యుత్ ఇచ్చిన చంద్రబాబునాయుడు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిది సార్లు విద్యుత్ రేట్లు పెంచి ప్రజలపై 32,000 కోట్ల రూపాయల ఆర్థిక భారం వేయటం జరిగిందని చప్పిడి పేర్కొన్నారు.ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత వేలకోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. ఒక యూనిట్కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం జగన్ ప్రభుత్వంలో రైతులకు ఆక్వా



రైతులకు యూనిట్ మూడున్నర వసూలు చేస్తే ప్రస్తుత యూనిట్ రూపాయిన్నర తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు .జగన్ 5. 9 రూపాయల విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి 4.7కి కొనుగోలు చేస్తుంది రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు బీసీ వర్గాలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ విధంగా సూపర్ పాలన కూటమి ప్రభుత్వం చేస్తుందని డాక్టర్ చప్పిడి తెలిపారు .వైఎస్ఆర్ నాయకులు వారి పత్రికలలోనూ మాటలలోనూ ప్రజలను తప్పుదారి పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జగన్ ఏ విధంగా అయితే తాడేపల్లి ప్యాలెస్ లో ఉండి పరిపాలన సాగించారో అదేవిధంగా వారి నాయకులు రోడ్లమీదకు రాకుండానే స్టేట్మెంట్లు ఇస్తున్నారని చప్పిడి ఎద్దేవా చేశారు.

## ఘనంగా జిల్లా ఎపిఎన్‌జిజిఓ ఎన్నికలు

**అధ్యక్ష,కార్యదర్శులుగా చోడగిరి శ్రీనివాస్, నెరుసు రామారావు**



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు
ఏలూరు జిల్లా ఎ పి ఎన్ జి జి ఓ ఎన్నికలు నగరంలోని డీసీఎంఎస్ కన్వెన్షన్‌లో సోమవారం ఘనంగా జరిగాయి.జిల్లా నూతన అధ్యక్షుడిగా చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శిగా నెరుసు రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకొని తదనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఉద్యోగుల ఉద్యమాల అణచివేత, అరెస్ట్ వంటి పనులను గత ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. ఓటమితోనే ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. ఇల్లును కూల్చివేసినట్లు ఏపీని గత ప్రభుత్వం కూల్చి వేసిందని మండిపడ్డారు. నూతన ఎన్జీవోస్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మూడు పర్యాయాలు గా తనను ఎన్నుకున్న ఉద్యోగస్తులకు రుణపడి ఉంటానని అలాగే అసోసియేషన్ తరపున ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తానన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, బి సి నాయకులు ఘంటా ప్రసాద రావు, ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, చోడే వెంకటరత్నం పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ఎపిఎన్‌జిజిఓ ఎన్నికలు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లా ఏపీఎన్జిజిఓ జిల్లా ఎన్నికలు స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ డీసీఎంఎస్ గ్రాండ్ కన్వెన్షన్ ఏ/సి హాల్లో నాయకులు నిర్వహించారు. ఏలూరు జిల్లా కైకలూరు సిహెచ్ సి లో హెడ్ నర్స్ గా పనిచేస్తున్న మార్లపూడి లీలారాణి సంఘ ఏపీ ఎన్ జి జి ఓ ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈమెకు తోటి సహ ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు శాలువా లు కప్పి పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో గౌరవంతో నాకు ఈ పదవి అప్పగించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్ గారి కి నెరుసు రామారావు గారి కి నాతోటి ఎన్నికైన ఏ పీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పదవి నాతోటి ఉద్యోగుల కోసం సమర్థవంతంగా పని చేసి సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.

## మన పల్లెకు మన ఎంపీ. ఏలూరు ఎంపీ ప్రత్యేక కార్యక్రమం

- ప్రతి మండలం, ప్రతి గ్రామం సందర్శించనున్న ఎంపీ.
- ఇటీవల టీడీపీపీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచనతో వెంటనే కార్యక్రమానికి రూపకల్పన చేసిన ఎంపీ.
- ఏడాది పొడవునా నిరంతరాయంగా కొనసాగనున్న మన ఊరు మన ఎంపీ కార్యక్రమం.
- ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునే మంచి ప్రయత్నం.

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రతి



మండలం, ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడే విధంగా మంగళవారం నుంచి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈమేరకు మీడియాకి ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 27న మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ (టీడీపీపీ) సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు పార్లమెంట్ సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలు కూడా గ్రామాలలో పర్యటించాలని సూచించారని చెప్పిన ఎంపీ, ముఖ్యమంత్రి సూచనల మేరకు పార్లమెంట్ సమావేశాలు లేని సమయంలో ప్రతి నెల కొన్ని రోజులు ఏలూరు పార్లమెంట్ పరిధిలో అన్ని మండలాలు, గ్రామాలు పర్యటించే విధంగా ప్రత్యేక కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునే ఈ కార్యక్రమానికి మన పల్లెకు మన ఎంపీc అనే పేరు నిర్ణయించారు. ఇందులో భాగంగా ముందుగా మంగళవారం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి భేటీ కానున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలియచేశారు.

### రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి

## రెవిన్యూ క్లినిక్ లను సద్వినియోగం చేసుకోవాలి.

- ప్రజలు నుండి వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి.
- ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ నిర్వహించారు. జిల్లా జాయింటు కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, ఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.వి జయరాజు, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్ లు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ క్లినిక్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం జవాబుదారీ తనంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ రోజు పిజిఆర్ ఎస్ తో పాటు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 28 మండలాలకు సంబంధించి 28 ప్రత్యేక



కౌంటర్లను ఏర్పాటు చేసి, ఆయా మండలాలు తహశీల్దారు, సిబ్బందితో రెవిన్యూ క్లినిక్ ద్వారా అర్జీలను కూడా స్వీకరించామని అన్నారు. స్వీకరించిన ప్రతీ అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపించి నప్పుడే ప్రజలు సంతృప్తిని చెందుతారని, అర్జీలు సంఖ్య తగ్గుతుందని అన్నారు. ప్రతీ అర్జీని ఆడిట్ చెయ్యడం జరుగుతుందని, ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పరిష్కారంలో క్షత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు. ఒక్కసారి వచ్చిన అర్జీ మరలా అదే అర్జీ రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.
పెదపాడు మండలం అప్పనవీడు గ్రామానికి చెందిన కనికిచర్ల కుమార్ బాబు యన్ హెచ్ 16 జాతీయ రహదారి విస్తరణలో గల డ్రైనేజీ సమస్య చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది, విచారణ చేసి పరిష్కారం చూపాలని అర్జీ ఇచ్చారు, ఏలూరు నగర పాలక సంస్థ పరిధి – శాంతి నగర్ నివాసి కట్నేని వెంకట గోపా లకృష్ణ నా 3.16 సెంట్లు భూమి భూసేకరణ చేశారు కాని ఇంతవరకు నష్టపరిహారం రాలే దు, భూసేకరణ నుండి నా భూమిని మినహాయింపు ఇవ్వాలని కోరారు, కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామానికి చెందిన పోపూరి శ్రీనివాసు పామాయిల్ మొక్కలకు సంబంధించి రావాల్సిన సబ్సిడీ సొమ్మును ఇప్పించాలని కోరారు, ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామనివాసి వీరమల్లు పెదకొండల రావు గ్రామం మధ్యలో డ్రైనేజీ కాలువకు ఆను కుని చేపలు, రొయ్యలు ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు నిర్మాణం వలన పర్యావరణ కాలుష్యం అవుతుందని ఆలోచన చెయ్యాలని కోరారు, రెవిన్యూ క్లినిక్ ద్వారా భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింటు ల్యాండు పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, వివిధ మండలాలు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సూపరెంటెంట్లు, సర్వేయర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎ పి ఎన్ జి జి ఓ ఉపాధ్యక్షురాలుగా మర్లపూడి లీలారాణి ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు
ఏలూరు జిల్లా ఎ పి ఎన్ జి జి ఓ జిల్లా ఎన్ని కలు స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ డీసీఎంఎస్ గ్రాండ్ కన్వెన్షన్ ఏ/సి హాల్లో అత్యంత వైభ వంగా నాయకులు నిర్వహించారు. ఏలూరు జిల్లా కైకలూరు సిహెచ్ సి లో హెడ్ నర్స్ గా పనిచేస్తున్న మార్లపూడి లీలారాణి ఎ పి ఎన్ జి జి ఓ సంఘ ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీ వ ఎన్నికయ్యారు. ఈమెకు తోటి సహ ఉద్యోగులు,మిత్రులు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో గౌరవంతో నాకు ఈ పదవి అప్పగించిన జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు చోడగిరి శ్రీనివాస్ కి నెరుసు రామా రావు కి నాతోటి ఎన్నికైన ఎ పి ఎన్ జి జి ఓ అసోసియేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పదవి నాతోటి ఉద్యోగుల కోసం సమర్థవంతంగా పని చేసి సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.

## యువత సోషల్ మీడియా వల్ల సమయాన్ని వృధా చేస్తున్నారని ఇది బాధాకరం.

**దేశ,రాష్ట్ర భవిషత్తు యువత చేతిలో ఉందని గుర్తు పెట్టుకోవాలి.**
**జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు.**




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
రాష్ట్రన్యాయ సేవాధికారసంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం 05 నుంచి 12వ తేదీ వరకు యువజన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా సోమవారం స్థానిక సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీకాలేజీ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు అన్నారు.
ఈ అవగాహన సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాదు మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా వల్ల సమయాన్ని వృధా చేస్తున్నారని, సమయం డబ్బుకన్నా ఎంతో విలువైనదని విద్యార్థులు క్రమశిక్షణతో దేశ భవిష్యత్తుకు కృషి చెయ్యాలని సూచించారు. అలాగే నేటి సమాజంలో ర్యాగింగు, మాదకద్రవ్యాలు వినియోగం పెరిగిందని ఇటువంటి దురాచారాలను అరికట్టడంలో విద్యార్థులు సహకారం చాలా అవసరమని సూచించారు. యువత మంచి భవిష్యత్తు ఇవ్వడానికి ఎన్నో చట్టాలను తయారు చెయ్యడం జరిగిందని, ప్రతి వ్యక్తి చట్టానికి లోబడి జీవించాలని కోరారు. చట్టాన్ని అతిక్రమించడమే నేరముగా పరిగణిస్తామని కావున విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. నేటి సమాజంలో తరచుగా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నారని వీటిని అరికట్టడానికి విద్యార్థులు సంబంధిత అధికారులకు సహకరించాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన, షెడ్యూల్ కులాలు, తెగలు, బాలబాలికలకు, వృద్ధులకు, ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు, మహిళలకు ఉచిత న్యాయ సహాయాన్ని న్యాయ సేవాధికార సంస్థలు అందించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారు దగ్గర్లోని న్యాయ సేవాధికార సంస్థలను కాని 15100 ద్వారా అన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ మాస్టరు పి.రత్నరాజు, క్రాఫ్ సోషల్ వర్కరు యస్.రవిబాబు, ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు, హరిబాబు మూడవ పట్టణ పోలీసుస్టేషను ఏఎస్ఐ యం.హరిచంద్రప్రసాదు, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్‌ఎస్‌లో 146, రెవెన్యూ క్లినిక్‌లో 141 అర్జీలు స్వీకరణ

## జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై మేఘా స్వరూప్

ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం
కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో వరుసగా 146 మరియు 141 అర్జీలు స్వీకరించబడినట్లు జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై మేఘా స్వరూప్ సోమవారం తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను హేతుబద్ధతతో పరిశీలించి, సమస్యలు తిరిగి ఓపెన్ కాకుండా సమగ్ర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిష్కారం సాధ్యమైన అర్జీలు తిరిగి ఓపెన్ కావడం వల్ల ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతోందని, పరిష్కారం కాని అంశాల విషయంలో స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయడం అధికారుల బాధ్యతని తెలిపారు. పరిష్కారం లభించిన ప్రతి అర్జీకి సంబంధించి అర్జీదారుతో ఫోటో తీసి అప్లోడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే కాలపరిమితి పాటించడం, శాఖల మధ్య సమన్వయం, ఫీల్డ్ స్థాయిలో పరిశీలన, డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండేలా మరికొన్ని ముఖ్య సూచనలు కూడా అధికారులకు చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించిన 141 దరఖాస్తుల్లో హక్కుల రికార్డు (ఆర్ ఓ ఆర్ ) ఉ 27, 22(అ ) నుండి తొలగింపు 20, రీ–సర్వే ఫిర్యాదులు 17, ఇతర అంశాలు 17, అసైన్‌మెంట్‌లు 16, భూసేకరణపై ఫిర్యాదులు 8, రీసర్వే (ఎస్ ఎస్ ఎల్ ఆర్ ) 7 ఆక్రమణలు/సాధారణ సర్వే 4, భూసేకరణ సమస్యలు 4, నమోదు సేవలు 3, మీసేవా (ఆదాయం) 2 తదితర విభాగాలుగా నమోదయ్యాయి. అలాగే పిజిఆర్ఎస్‌లో మొత్తం 146 దరఖాస్తుల్లో 134 ఆన్‌లైన్, 12 ఆఫ్‌లైన్గా స్వీకరించగా, శాఖల వారీగా పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి 82 హెూమ్14, మహిళలు పిల్లలువికలాంగులుసీనియర్ సిటిజన్లు 6, పరిశ్రమలు మరియు వాణిజ్యం 5గా అధికంగా ఉండగా, మిగిలిన శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఉమ్మడిగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, సీపీవో ఎల్. అప్పలకొండ, డీఎస్పీ బి. విద్య, డీఎల్డీవో ఏ. స్లివా రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### స్వీకరించిన కొన్ని అర్జీలు

రాజానగరం మండలం జి. యర్రంపాలెం గ్రామానికి చెందిన ఎస్కే. యూసుఫ్ తన అర్జీలో రెవెన్యూ శాఖ ద్వారా తనకు డీకేటీ (డి కే టి ) పట్టా జారీ అయిందని, అయితే కొన్ని సాంకేతిక అభ్యంతరాల కారణంగా భూమికి సబ్ డివిజన్ చేయడం లేదని, అందువల్ల సబ్ డివిజన్ మంజూరు చేయవలసిందిగా కోరారు.వేమగిరికి చెందిన వై. ధనలక్ష్మి తన భర్త నవంబర్ 2023లో మరణించారని,




ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. తాళ్లపూడికి చెందిన మాజీ సైనికుడు మాండ్రు బాబురావు తనకు ఎక్స్‌ఉమిలిటరీ కోటాలో సంక్రమించిన భూమి చూపించాలని కోరుతూ అర్జీ అందజేశారు.గోకవరం మండలం ఎస్సీ పేటకి చెందిన కొల్లపు అప్పలకొండ తనకు వారసత్వ హక్కుగా లభించిన భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు.రాజవోలుకి చెందిన బి.వి.వి. సత్యనారాయణ తన అర్జీలో కొత్తపేటఉ2 ప్రాంతంలో రహదారిపై కంకర, ఇసుక పడివుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.లాలాచెరువు సైక్లోన్ కాలనీకి చెందిన వి.వి.వి. రామారావు తన అర్జీలో కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలోని సర్వే నంబర్లు 50/2, 51/2లో తమకు చెందిన భూమిని ఉప్పెర్ల శేఖర్ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడని, తమ భూమిని తమకు స్వాధీనం చేయించాలని కోరారు.అదేవిధంగా బిక్కవోలు మండలం కొమరిపాలెంకి చెందిన మాజీ జెడ్పీటీసీ పీవీ రామారెడ్డి తన అర్జీలో గ్రామంలో అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయని, దీనిపై డిసెంబర్ నెలలో ఫోన్ ద్వారా విజిలెన్స్ ఎస్పీకి, అలాగే జనవరి 2న వ్యక్తిగతంగా కలిసి ఆధారాలతో కూడిన అర్జీ సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అక్రమ త్రవ్వకాల వల్ల ప్రభుత్వానికి జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# హనీ ట్రాప్ మోసాలు - ప్రజలు ఎలా బలవుతున్నారు?

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాస్తవాలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు మన జీవితంలో భాగమయ్యాయి. అయితే ఇవే కొందరు మోసగాళ్లకు ఆయుధాలుగా మారాయి. ఇటీవల "హనీ ట్రాపు పేరుతో అనేక మంది బాధితులుగా మారుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, యువకులు ఈ మోసాలకు సులభంగా చిక్కుకుంటున్నారు. అనంతరం జరిగే పరిణామాలకు లబోదిబోమంటున్నారు.

**హనీ ట్రాప్ అంటే ఏమిటి?**

ఆకర్షణీయమైన వ్యక్తి (సాధారణంగా మహిళ లేదా పురుషుడు) స్నేహం, ప్రేమ లేదా వ్యాపార సంబంధం పేరుతో దగ్గరయ్యి, వ్యక్తిగత సమాచారం సేకరించడం, వీడియో కాల్స్ లేదా ఫోటోలు రికార్డు చేసి బ్లాక్ మెయిల్ చేయడమే హనీ ట్రాప్.

**ప్రజలు ఎలా మోసపోతున్నారు?**

సోషల్ మీడియాలో తెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించడం. నకిలీ ప్రొఫైల్‌లను గుర్తించలేకపోవడం. వీడియో కాల్స్‌లో వ్యక్తిగతంగా ప్రవర్తించడం. భావోద్వేగాలకు లోనై వ్యక్తిగత రహస్యాలు చెప్పడం.ఒకసారి చిక్కుకున్నాక భయంతో డబ్బులు చెల్లించడం.హనీ ట్రాప్ వెనుక ఉన్న వాస్తవాలు ఎక్కువ హనీ ట్రాప్ కేసులు ఆన్‌లైన్ ద్వారానే మొదలవుతున్నాయి.మోసగాళ్లు గ్యాంగ్‌లుగా పని చేస్తారు.ఒకసారి డబ్బు ఇచ్చినా బ్లాక్ మెయిల్ ఆగదు.బాధితుల్లో చాలా మంది పరువు భయంతో ఫిర్యాదు చేయరు.టెక్నాలజీ పరిజ్ఞానం లేకపోవడం ప్రధాన కారణం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో సన్నిహితంగా మెలగకండి.వీడియో కాల్స్‌లో వ్యక్తిగత ప్రవర్తనకు దూరంగా ఉండండి. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపవద్దు.మీ సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ కట్టుదిట్టంగా ఉంచండి.అనుమానాస్పద మెసేజ్‌లు వస్తే వెంటనే బ్లాక్ చేయండి.బ్లాక్ మెయిల్‌కు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయండి.

**బాధితులు ఏమి చేయాలి?**

హనీ ట్రాప్‌కు గురైతే వెంటనే కుటుంబ సభ్యులు లేదా విశ్వసనీయుల సహాయం తీసుకోవాలి. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఆలస్యం చేయడం మోసగాళ్లకు మరింత అవకాశం ఇస్తుంది.

**సలహాలు సూచనలు...**

హనీ ట్రాప్ మోసాలు మన అప్రమత్తత లోపాన్ని ఉపయోగించుకుంటాయి. కాస్త జాగ్రత్త, అవగాహన ఉంటే ఈ మోసాల నుంచి తప్పించుకోవచ్చు. పరువు కంటే భద్రత ముఖ్యమని గుర్తుంచుకొని, అవసరమైనప్పుడు ధైర్యంగా చట్టాన్ని ఆశ్రయించడమే ఉత్తమ మార్గం.సమయస్ఫూర్తిని పాటిద్దాం... సైబర్ నేరాలు, హనీ ట్రాప్ లను తరిమి కొడదాం..

## విద్యార్థులకు రగ్గులు పంపిణీ.



**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

పెదపాడు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పెదపాడు జెడ్. పి.హైస్కూల్లో విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెదపాడు మానవత స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కే.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ తరఫున సుమారు 40 వేల రూపాయల విలువైన 300 రగ్గులు హై స్కూల్ విద్యార్థులతో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వృద్ధులు, వికలాంగులు, అనాధ పిల్లలకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ ఐ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అంబికా రమేష్, సభ్యులు యు వి సత్యనారాయణ, రాధాకృష్ణ, పాఠశాల ఇంచార్జ్ ఎస్ శ్రీనివాసరావు, ఫస్ట్ అసిస్టెంట్ విజయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పటిష్టత కూడా యుద్ధ ప్రాతిపదికన చర్యలు

### -ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నియోజకవర్గాభివృద్ధికి అవసరమైన పటిష్ట ప్రణాళికలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణలో భాగంగానే ప్రస్తుతం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పటిష్టతకు కూడా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. మండువేసవిలో సైతం నగర ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందించాలన్నదే తమ ఉన్నత లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఏలూరు నగర ప్రజలకు వేసవిలో సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు ఉపయుక్తంగా ఉన్న మల్కాపురంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు గతంలో పడిన గండిని పూడ్చే పనిని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. అయితే అక్కడితో సరిపెట్టకుండా ఆ సమస్య భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు అవసరమైన శాశ్వత చర్యలను కూడా చేపట్టాలని అప్పుడే నిర్ణయించి, తగు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి,ఆ దిశగా ప్రజాప్రతినిధులను, నగరపాలక సంస్థ అధికారులను కార్యోన్ముఖులను చేశారు. దీంతో తాజాగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ 4కోట్ల రూపాయలతో స్టోరేజ్ ట్యాంక్ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు ఉయ్యూరుకు చెందిన కాంట్రాక్టర్‌కు పనుల బాధ్యతలను అప్పగించారు. ఆ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ఆయా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి,కాంట్రాక్టర్‌తో పాటూ, కార్పొరేషన్ ఇరిగేషన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నిష్ణాతులకు పనుల నిర్వహణా బాధ్యతలను అప్పగించామన్న ఆయన,,, 40రోజుల వ్యవధిలోనే పనులు పూర్తయ్యేలా కీలక ఆదేశాలిచ్చామన్నారు.అలాగే బండ్ పటిష్టతకు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టామన్న ఆయన,,, తుప్పలు, మొక్కలు తొలగించడంతో పాటూ, చుట్టూతా 4 ర్యాంపులను నిర్మించినట్లు చెప్పారు. గతంలో గండిపడిన ప్రాంతంలో 60 మీటర్ల వెడల్పు, 9 మీటర్ల లోతు త్రవ్వి లీకేజీ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అత్యంత సమర్థవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు.కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, నగరపాలక సంస్థ ఎంఈ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డిఈ నారాయణరావు, ఏఈ సాయి, ఎలక్ట్రికల్ ఎఈ పవన్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ బాబు పుట్టినరోజు వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి**

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యక్తిగత సహాయకులు ఎరజర్ల శివ బాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి సభ్యులు, సౌద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమమును జిల్లా ఎస్పీ. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల పై అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నిర్వహించారు. ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా పేపర్‌లెస్ పద్ధతిలో జరిగింది. ప్రజలు తమ యొక్క విలువైన సమయాన్ని, డబ్బును వృథ చేయకుండా నేరుగా తమ సమీప సబ్-డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునేవారు వెబ్‌సైట్ ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ను సంప్రదించ వచ్చని తెలియజేశారు.మొత్తం 41 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూవివాదాలు, కుటుంబ గొడవలు, మోసపూరిత లావా దేవీలకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందాయి.అదనపు ఎస్పీ అడ్మిన్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.పబ్లిక్ గ్రీవెన్స్ నకు వచ్చిన ప్రజలకు సైబర్ నేరాలు జరిగే విధానము గురించి సైబర్ సెల్ మహిళా ఎస్ఐ వల్లి పద్మ ప్రజలకు అవగాహనను కల్పించి ఎవ్వరైనా సైబర్ క్రైమ్ గురైతే వెంటనే 1930 కి సమాచారం అందించిన ఎడల వారు సహాయ సహకారాలు అందిస్తారని, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మీ చుట్టు పక్కల వారికి కూడా సైబర్ క్రైమ్ పై అవగాహనను కల్పించాలి అని తెలియజేశారు.ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు భోజన ఏర్పాట్లు చేసినారు.

# రుద్రం కోటలో వికసిత్ భారత్ - జి రామ్ జి గ్రామసభ



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

మండలంలోని రుద్రంకోట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ నాగంపల్లి. స్వర్ణలత అధ్యక్షతన వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభను నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభకు పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు సారె. బాబ్జి, కొవ్వాల. క్రాంతి కుమార్, అమరవరపు. ఎంకన్న, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కూటమి నాయకులు మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ లో భాగంగా ఉపాధి హామీ చట్టానికి బదులు పనులలో మార్పులు చేర్పులు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగినదిఅని,ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం 100 నుంచి 125 రోజులు పనిని కల్పించడం, నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు సమయానికి కూలి చెల్లింపులు, ఆలస్యపు చెల్లింపులకు పరిహారం అదేవిధంగా, సాంకేతికత పరిజ్ఞానంతో శక్తివంతమైన టెక్నాలజీని ఉపయోగించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్ గ్రామాలలో మార్పుల కోసం స్వచ్ఛ సంక్రాంతి, స్వచ్ఛ గ్రామపంచాయతీ అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలో పెను మార్పు తీసుకురావడం జరిగిందిఅని అన్నారు. అదేవిధంగా గ్రామాలకు ఎన్నడూ లేని విధంగా ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అందులో ఇప్పటివరకు చెత్త సేకరణ కార్యక్రమంలో రుద్రంకోట గ్రామం,జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి, జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల. క్రాంతి కుమార్,తెలుగుదేశం పార్టీ అధికరా ప్రతినిధి అమరవరపు. వెంకన్న, కొవ్వాల. నరేష్, కొవ్వాల. రామకృష్ణ సచివాలయం సిబ్బంది జయరాజు, కృష్ణ అసిస్టెంట్ ,అనిత, రాంబాబు ఉపాధి హామీ సిబ్బంది సురేషు, తుంగ. శ్రీను , ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ ఫలితం... ఐదోసారి ఆయనే...

## బుట్టాయిగూడెం మండల టిడిపి అధ్యక్షుడిగా మొగపర్తి సోంబాబు.

**బుట్టాయగూడెం**



పార్టీ అభివృద్ధికి ఆయన పడిన శ్రమకు తగిన ఫలితం లభించిందని., మళ్లీ ( ఐదోసారి ) బుట్టాయగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి మొగపర్తి సోంబాబుని వరించడం పట్ల పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం రూపొందించిన కార్యక్రమాలతో పాటు, మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని అభివృద్ధి చేసిన సోంబాబుకు తిరిగి మండల అధ్యక్ష పదవి లభించడం సమంజసమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజాభిమానాన్ని తెలుగుదేశం పార్టీ వైపు మళ్లించడంలో మండల అధ్యక్షుడిగా మొగపర్తి సోంబాబు విజయం సాధించారని కొందరు పార్టీ నేతలు అభినందిస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా ప్రజా సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీస్కుళ్లడంలో, సమస్యలను పరిష్కరించడంలో సోంబాబు చూపిన చొరవ పార్టీకి లాభదాయకంగా మారిందన్నారు. ఐదవ సారి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించడంపై సోంబాబు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా భావించి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సహచర నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రణాళికాబద్ధంగా పార్టీని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# ముఖ్యమంత్రి ఈ నెల 7వ తేదీన పోలవరం పర్యటన సందర్భంగా సమీక్ష సమావేశం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, ముఖ్య మంత్రి పర్యటన ప్రాంతాలలో క్షత్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటించే మార్గాలు, హెలీ ప్యాడ్ ప్రాంతం,ప్రాజెక్టు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుపై ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షించారు. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రోటో కాల్ ప్రకారం చేయవలసిన ఏర్పాట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతిని సీఎం సమీక్షించే ప్రాంతంలో మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లపై రెవెన్యూ, ప్రాజెక్టు అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా స్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన సాగే ప్రతి ప్రదేశాన్ని అంగుళం వారీగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ మళ్లింపు, వి.వి.ఐ.పి. మూవ్‌మెంట్, ప్రజల రాకపోకలపై పోలీసు అధికారులకు కీలక సూచనలు ఇచ్చారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు పోలవరం ప్రాజెక్టు ఉన్నతాధికారులు, రెవెన్యూ విభాగం అధికారులు, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతినిధులు పాల్గొన్నారు.పర్యటన ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎస్పీ,కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, సీఐ బాల సురేష్ బాబు, కొయ్యల గూడెం ఎస్ఐ చంద్ర శేఖర్, టి నరసాపురం ఎస్ఐ జయ బాబు, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# వైసీపీ తప్పుడు ప్రచారాలు, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

- వినియోగంలో లేని అంబులెన్స్‌నీ చూపించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం
- రెడ్డి అప్పల నాయుడు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంబులెన్సుల నిర్వహణపై ఈనెల 2 వ తేదీ న సాక్ష దినపత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు స్వయంగా ఆసుపత్రిని సందర్శించి అంబులెన్సులను పర్యవేక్షించారు.108 అంబులెన్సులు సరిగా పనిచేయడం లేదని ప్రచురితమైన వార్తలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన స్పష్టం చేశారు.కావాలనే పాడైపోయిన, వినియోగంలో లేని అంబులెన్సులను చూపించి వార్తలు రాసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని సాక్ష మీడియాలో వచ్చిన కథనాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో అన్ని హంగులతో,ఆధునిక వైద్య సదుపాయాలతో పూర్తిస్థాయిలో పనిచేస్తున్న అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా సేవలందించేందుకు అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి నిర్లక్ష్యం జరగడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల కోసం రాష్ట్రం లో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఆయన తెలిపారు.ఇకనైనా వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి. వైసీపీ చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నుండి ఖండిస్తున్నాం అన్నారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి, కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలనను అందిస్తుంది. అంతేకానీ ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం సరైన విధానం కాదని వైసీపీ నాయకులకు జనసేన పార్టీ నుండి హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మీ ధోరణి ఇలాగే కొనసాగితే ఆ 11 కూడా మీకు రాకుండా ప్రజలు తమ ఓటుతో మీకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాఘవయ్య చౌదరి, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు వివిధ హోదాలలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కలెక్టర్: ఆర్. మహేష్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనంగా నిలిచేలా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారుల సమస్యలకు శత శాతం పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారుల ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ_ మాధవి సమగ్ర శిక్ష ఏపీ జి మమ్మీ, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, అర్జీదారుల నుండి సుమారుగా 220 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి సకాలంలో చర్యలు గైకొనాలన్నారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి గడువు దాటిన అర్జీలు ఉండడానికి వీలులేదని, ఆడిట్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశిం చారు.అర్జీలు ఒకే అంశంపై పునరావృతం కాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వేదిక ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి జవాబు దారితనంతో పరిష్కరించాలని. ప్రతి సమస్యకు పరిష్కారం చూపడానికి అధికారులు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలనీ ,ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వేగంగా, సమర్థ వంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్య తాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించి, తీసుకొన్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైన విధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు త్రాగునీరు, పారిశుధ్యం, సంక్షమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.



రెవెన్యూ సమస్యల వేగవంత పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్లు రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. సమస్య పరిష్కారానికి సానుభూతితో పాటు స్పష్టత, పారదర్శకత ముఖ్యమని,రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ తో పాటు ఉదయం 10.30 గంటలకు ఈ క్లినిక్లు అందుబాటులో ఉంటాయ న్నారు. తహశీల్దార్లు, ఆర్డీవో లు, రెవెన్యూ అధికారులు గ్రామాలకు సంబంధించిన అన్ని రికార్డులను అందుబాటులో ఉంచుకోవాల న్నారు. రిజిస్ట్రేషన్ కౌంటర్లో సరైన విదంగా అర్జీల నమోదు, రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అర్జీదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి, నమస్య పరిష్కారానికి అవసరమైన పత్రాలను ఇవ్వాల్సిందిగా పిటిషనర్కు మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కా రానికి సానుభూతి తో పాటు స్పష్టత, పారదర్శ కత అధికారులకు అవసరమన్నారు రెవెన్యూ క్లినిక్లో అడంగల్ తప్పుల నవరణ భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణ నవరణ, సర్వే నందరు తప్పులు మొదలైనవి ఎఫ్ లైన్ అర్జీలు, జాయింట్ ఎల్పీఎం నమన్యలు– ఆర్వోఆర్ అప్పీలు చేసుకునేందుకు– 22ఏ నిషేధిత భూముల రిజిస్టర్ నుంచి పట్టా భూ ములను తొలగించుట.– అక్రమణల తొలగింపు, అర్వోఎస్ ఆర్ పట్టా, ఇళ్ల స్థలాల పట్టాలు– భూ సేకరణ సమస్యలు. ఇతర రెవెన్యూ సంబంధిత నమస్యలు. పరిష్కరించ బడతాయ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.

**రోడ్డు భద్రత స్టిక్కర్ల ఆవిష్కరణ.**

ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా చేపట్టిన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా అవగాహన సదస్సు, రోడ్డు భద్రత గూర్చి స్టిక్కర్లు ఆవిష్కరించినట్లు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బందారు చల్లారావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా చల్లారావు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు జరుగుతున్నాయని,లో భాగంగా శిక్షణతో భద్రత– సాంకేతికత అనే నినాదంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు, దీనిలో భాగంగానే సోమవారం ఆటో డ్రైవర్లతో చట్టి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చట్టి అడ్డాలోని ఆటో డ్రైవర్ తో పాటు, సామాన్య ప్రజలు, రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

# విఆర్ పురంలో వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభ

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎంఆర్ఈజిఏ ) స్థానంలో, వికసిత భారత్– 2047 దార్శనికతకు అనుగుణంగా, భారత పార్లమెంటు, వికసిత భారత్ రోజ్ గార్ మరియు అజీవికా మిషన్ (గ్రామీణ) (విబి–జి రామ్ జి) చట్టం, 2025 ను ఆమోదించింది, ఈమేరకు సోమవారం వడ్డీ గూడెం పంచాయితీ లోని విఆర్ పురం గ్రామంలో గల పంచాయతీ కార్యాలయం వద్ద ఎంజిఎంఆర్ఈజిఏ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధికూలిలతో గ్రామసభ నిర్వహించారు. జరిగిన ఈ గ్రామసభలో కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపాధి శ్రామికుల ఉపాధి కోసం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలకు ప్రాధాన్యతతో పాటు, సామాజిక మరియు ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రభుత్వం ఆమోదించిందనీ అధికారులు తెలిపారు. వికసిత్ భారత్ – జి రామ్ జి ప్రధాన అంశాలు125 వేతన ఉపాధి హామీ, గ్రామసభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయత్ ప్రణాళిక (విజిపిపి), శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాల అనుసంధానం, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం, సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం దృఢమైన నిబద్ధత, సమర్థ పాలన మెరుగైన హామీ అదే వికసిత్ భారత్! లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఒడ్డు గూడెం పంచాయతీలో దాదాపు 22 లక్షల వరకు నిధులు ఉన్నాయని వాటిని ఏమి చేశారు అని అలాగే పంచాయితీలో పలుచోట్ల పలు సమస్యలు ఉన్నాయి అని వాటిని పరిష్కరించాలని సచివాలయం సిబ్బందిని సర్పంచ్ని స్తానిక ప్రజాప్రతినిధులు అడిగారు. దీనికి డిజిటల్ అసిస్టెంట్ బి బలరాం మాట్లాడుతూ పంచాయతీలో నెలకొని ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించటానికి కృషి చేస్తామని ఈ గ్రామ సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడి నరసమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండలాధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ, టీడీపీ రంపచోడవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు, ముత్యాల శంకర్రావు, బాగుల అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీజీబీ బ్యాంక్ పనితీరుపై మేనేజర్కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది

**టిడిపి శ్రేణులు వినియోగదారులు.**

ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 150 మంది స్ట్రక్చర్ వేల్యూ ఏపీజీబీ బ్యాంకులో పడలేదు అని ఆ బ్యాంకు సిబ్బంది సరిగ్గా స్పందించడం లేదని టిడిపి కార్యాలయంలోని టిడిపి మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావుని కలవడం జరిగింది వారు వెంటనే స్పందించి ఎంత మంది కైతే స్ట్రక్చర్ వేల్యూ డబ్బులు ఏ బ్యాంకులో అయితే పడలేదో వారి అందరిని తీసుకొని వీరి ఎకౌంట్ నెంబర్లు ఆధార్ నెంబర్లు వారి పేర్లు ఒక దరఖాస్తు తయారు చేసి ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ ని కలవడం జరిగింది మేనేజర్ మాట్లాడుతూ మా వద్ద ఎటువంటి సమస్య లేదు అంతా అక్కడే ఉంది అని ఆయన చెప్పడంతో అది కుదరదు మీ రెవిజినల్ మేనేజర్ తో మాట్లాడించండి అని మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు కోరగా వెంటనే వార్ స్పందించి రెవిజినల్ మేనేజర్ తో మాట్లాడం జరిగింది ఇక్కడ జరుగుతున్న సమస్యని వారికి వివరించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారిని కోరడం జరిగింది అలాగే రేపు చింతూరు ఐటీడీఏ పిఓని మీ బ్యాంకు పై ఫిర్యాదు చేయటానికి వెళ్ళటం జరుగుతుందని కూడా వారికి తెలియజేయడం జరిగింది యడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ ఎవరు అధైర్య పడాల్సిన భయం లేదని అందరికీ మా ప్రభుత్వం పోలవరం ప్యాకేజీ ఇస్తుందని అందరూ ధైర్యంగా ఉండండి మీకు ఎటువంటి సమస్య ఉన్న మాకు తెలియజేయండి అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చెలికాని ఉమామహేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు యడ్ల రాంబాబు. యడ్ల వెంకటేష్ నసుపల్లి వెంకటేశ్వర్లు గొట్టాల రామకృష్ణ,జగన్నాధం దుర్గారావు లక్ష్మ జోగామ్మ, వెంకటేశ్వరి, మహిళాలు పాల్గొన్నారు



# పాత చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 100 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విధంగా పాత చట్టాన్ని అమలు చేయాలి అని, సోమవారం రేకపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో కార్మికుల ఐక్య సంఘాలు డిమాండ్ చేశారు.మండలంలోని 'విబి జి ఆర్ఎం జిః గ్రామసభ రేకపల్లి సచివాలయ ముందు సర్పంచ్ పూనేంసరోజిని అధ్యక్షన సోమవారం జరిగింది. ఈ సభలో రైతు సంఘం వ్యవసాయ నాయకులు పంకు. సత్తిబాబు పాల్గొని వారు మాట్లాడుతూ. 2005లో వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ప్రతి కుటుంబానికి 100 రోజులు గ్యారెంటీ ఉంది. ఏడాదిలో మనం కోరినప్పుడు ప్రభుత్వం పని చూపించాలి ఈ రాష్ట్రంలో జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ వంద రోజులు పని పొందారు అని, ఎంతమంది పనిచేసిన కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీగా డబ్బులు విడుదల అయ్యేవి, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇవ్వాలి రాష్ట్రాల కేవలం 10 శాతం మాత్రమే ఇవ్వాలి, పనిచేసే చోట అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది, పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి, గ్రామపంచాయతీలు, రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పనులు చేపట్టాలి, ఈ చట్టం వల్ల ప్రతి పేద కుటుంబంలో వేలాది మంది చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి అని ఈఉపాధి హామీ చట్టం వల్ల మన రాష్ట్రంలో 25 లక్షల పేదలు సన్నా చిన్నకారు రైతుల భూములు అభివృద్ధి అయ్యాయి, వందలాది గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు, రోడ్ల అభివృద్ధి చెందాయి, 20 ఏళ్లుగా మన రాష్ట్రానికి సుమారుగా రూ. 80 వేల కోట్లు వచ్చాయి రాష్ట్రం అభివృద్ధి చెందాడానికి ఉపయోగపడిందనీ అన్నారు. పేరుకు మాత్రమే 100 నుంచి 125 రోజులు పెంచామని చెప్తున్నారు, ఇది పచ్చి బూటకం పేదలను మోసం చేయడానికి డబ్బులు లేకుండా పని దినాలు పెంచడం వల్ల ఉపయోగం లేదు, అంతే కాకుండా వ్యవసాయ సీజన్ ఉన్నప్పుడు ఉపాధి పనులు ఆపేస్తారు, ఇప్పటికే వ్యవసాయంలో కూలీలు చేసే ప్రతి పని యంత్రాలు చేస్తాయి, వ్యవసాయ సీజన్లో ఉపాధి పని లేక, వ్యవసాయ పనులు లేక కూలీలు ఆకలితో చావాల్సి వస్తుంది అని తెలిపారు. పాత చట్టాన్ని కాపాడుకుందాం కొత్త చట్టాన్ని రద్దు చేయించుకుందాం దీనికోసం రాష్ట్ర ప్రజలంతా ఏకం కావాలి, ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. వ్యవసాయ సంఘం నాయకులు సోయం. చిన్న బాబు, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, రైతు సంఘం నాయకులు పంకుసత్తిబాబు, డి వై ఎఫ్ ఐ పూణెం. కిరణ్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు రమాదేవి, సిపిఎం నాయకులు హాజరత్, జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఉపాధి హామీ ఎపిఓ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, పీ సా కమిటీ సభ్యులు సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలు 2026కు రాష్ట్ర స్థాయి ఎంపికలు

**జనవరి 8న కాకినాడలో నిర్వహణ**

**జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి**

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం



కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ స్కీం పథకంలో భాగంగా ఈ ఏడాది గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి తొలిసారిగా ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలు 2026 పేరుతో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించ నున్నట్లు ఈ పోటీలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఎంపికలను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జనవరి 8, 2026న కాకినాడలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ ఏజ్ కేటగిరిలో గిరిజన పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, హాకీ, ఫుట్బాల్ విభాగాల్లో ఈ ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఎంపికల్లో పాల్గొన దలచిన ఆసక్తి కలిగిన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన గిరిజన క్రీడా కారులు తమకు సంబంధించిన క్రీడా పరికరాలతో సహా జనవరి 8న గురువారం ఉదయం 9 గంటలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, నాగమల్లి తోట, జె ఎన్ టి యూ సమీపంలో, కాకినాడ క్రీడా ప్రాంగణం వద్ద హాజరుకావాలని సూచించారు.ఈ ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకా రులను మొదటి ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలుఉ2026 జాతీయ స్థాయి పోటీలకు పంపించ నున్నట్లు తెలిపారు.ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులకు టి.ఏ. అండ్ డి.ఏ.లు చెల్లించ బడవని స్పష్టం చేశారు.

## టీడీపీ సీనియర్ నాయకులు కదల వెంకటరెడ్డి గుండెపోటుతో మృతి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం





మండల పరిధి జీడిగుప్ప గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కథల వెంకట రెడ్డి (58) సోమవారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో తన నివాసం వద్ద గుండెపోటుతో మృతి చెందారు. వెంకటరెడ్డి మరణ వార్త తెలుసుకున్న మండల టిడిపి నాయకులు, భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ వెంకటరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి. మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వర రెడ్డి. ప్రధాన కార్యదర్శి. పాయం రామారావు. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఉలికిపాటు





ప్రజాభూమి ప్రతినిధి–మలికిపురం

మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోనీ ఓఎన్జిసి డ్రిల్లింగ్ ప్రదేశంలో సోమవారం మధ్యా హ్నం సుమారు 12:35 పేలుడు సంబవించింది. ధీంతో చుట్టు ప్రక్కల ప్రజలు భయభ్రాం తులకు గురయ్యారు. ప్రాణ భయంతో గ్రామాన్ని వదిలి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని దూరం గా వెళ్లిపోయారు. తరువాత కలెక్టర్ ప్రెస్ మీట్ ద్వారా జరిగిన సంఘటన గురుంచి తెలిపారు. డ్రిల్లింగ్ ప్రదేశాన్ని గతంలో ఓఎన్జిసి అన్వేషించి, ఆ తర్వాత వదిలివేసింది. ఈ డ్రిల్లింగ్ ప్రదేశాన్ని ఓఎన్జిసి సెప్టెంబర్ 2024లో డీప్ ఇండస్ట్రీస్కు సబ్– లీజుకు ఇచ్చింది. వనరుల ఉనికిని అన్వేషించడానికి మరియు గ్యాస్ నిల్వలను పరీక్షం చడానికి, గతంలోనే డ్రిల్లింగ్ పూర్తయి నందున,ప్రత్యేకంగా ఈ రోజు వారు కొంచెం లోతుకు (2.7 కి.మీ.) వెళ్లి పెర్ఫొరేషన్ కార్యాచ˘రణను నిర్వహించారు. దీనిని ‹వర్క్ ఓవర్ రిగ్› అని పిలుస్తారు.భూగర్భ పొరలో సుమారు 30–40 మిలియన్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని అంచనా వేసినట్లు సమాచారం. ప్రస్తుతం, డ్రిల్లింగ్ ప్రదేశాన్ని వేరుచేయబడింది మరియు సంఘటన జరిగిన ప్రాంతం నుండి మంటలు వ్యాపించ డానికి ఎటువంటి అవకా శాలు లేవు.ప్రస్తుతం, పేలుడు పరిస్థితి కొనసా గుతోంది మరియు పైప్లైన్ వ్యవస్థ కూలి పోవాలి లేదా మొత్తం గ్యాస్ రిజర్వాయర్ పీడనం తగ్గాలి.ఓఎన్జిసి యొక్క ప్రాంతీయ సంక్షభ నిర్వహణ బృందం పరిస్థితిని అంచనా వేస్తోంది మరియు పేలుడును అరికట్టడానికి గల మార్గా లను అన్వేషిస్తోంది.ఈ యొక్క మంటలు అరడా నికి సుమారు 24 గంటలు పట్టవచ్చు అని ఏ విధమయిన ప్రాణహాని లేదని కలెక్టర్ ఆర్. మహే ష్ కుమార్ తెలిపారు.స్టానిక ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్,ఎంపీ గంటి హరీష్ మధుర్ సచివాల యం లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.ఎస్. పి. రాహుల్ మీనా దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎవరు కంగారు పడవద్దని కిలోమీటర్ ధాటి నివాసం ఉన్న వాళ్ళకి ఏ విధామయిన హాని ఉండదని తెలిపారు.డి. ఆర్. ఓ._. మాధవి ఎవరయినా రెహాబిటేషన్ సెంటర్ లో ఉంటే వారికి కావాల్సిన సదుపాయలు చూడాల్సిందిగా స్థానిక ఎం. ఆర్. ఓ కి తెలిపారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 06 జనవరి 2025


## రబీ ఈ పంట నమోదు తప్పనిసరి



ప్రజాభూమి, ఎన్ పి కుంట

నంబులపూలకుంట మండలంలోని ధనియానిచెరువు, పి కొత్తపల్లి, ఎన్ పి కుంట, వెలిచెలమల, పెడబల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఈ పంట నమోదు ప్రక్రియను ఆయా రైతు సేవా కేంద్రంలోని గ్రామాల్లో పర్యటించి ఈ పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయా రైతు సేవా కేంద్ర సిబ్బందికి ఆదేశించడం జరిగింది. అలాగే ప్రతి రైతు బాధ్యతగా రైతు సేవా కేంద్ర సిబ్బందికి సహకరించి సాగు చేసిన ప్రతి పంటను ఫిబ్రవరి 15వ తేదీ లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే మామిడి, టమోటా, వరి, వేరుశెనగ పంటలకు సంబంధించి ఎవరైతే క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో వారు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాల్సిందిగా ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ఈ పంట నమోదు చేయించుకొని ఎడల ప్రభుత్వం అందించే పంటనష్టపరిహారం గానీ, ఇన్సూరెన్స్ గానీ, యాంత్రికరణ పరికరాలు కానీ, పంట కొనుగోలు గానీ, పంట రుణాలకు సంబంధించి వడ్డీ రాయితీ మొదలగు ప్రభుత్వం అందించే సబ్సిడీలు పొందాలి అంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని వారు తెలియజేశారు. రైతు రిజిస్ట్రేషన్ ఇదివరకు చేయించుకొని వారు ప్రభుత్వం ఇప్పుడు వెసులుబాటు కల్పించడం వలన రైతు రిజిస్ట్రేషన్ సంఖ్య ప్రక్రియను చేయించుకోవాలని వారు రైతులకు తెలియజేశారు. అలాగే కంది పంట సాగు చేసిన ప్రతి రైతు మద్దతు ధరకు ఏపీ మార్క్ ఫెడ్వారిచేత ప్రభుత్వం కొనుగోలు చేయబడుతుందని కావున కంది పంట సాగుచేసిన సంబంధిత రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో ముందస్తు కొనుగోలు ప్రక్రియకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారు తెలిపారు. అందరూ రైతు సేవా కేంద్ర సిబ్బందికి వారు ఈ పంట నమోదు చేసేటప్పుడు ఏపీ ఎయిమ్స్ యాప్ ప్రతి రైతుకు ఆండ్రాయిడ్ మొబైల్లో ఇన్ స్టాల్ చేయించి రైతులకు వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలని వారు తెలిపారు. అలాగే మండలంలో యూరియా కొరత ఎక్కడా లేదని ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాలను పర్యవేక్షణ చేసి అవసరం ఉన్న పంటలకు మాత్రమే మోతాదు ప్రకారం రైతులకు అందించాలని మరియు ఎప్పటికప్పుడు యూరియాఏ పంటకు ఎంత మోతాదు వాడాలో రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులకు తెలియజేసి ప్రత్యామ్నాయంగా యూరియాకు బదులుగా నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది సునీత, శ్రీకృష్ణ నాయక్, హరి, రాధ, నారాయణస్వామి మరియు రైతులు పాల్గొన్నారు.

## కేరళలో జరిగిన జాతీయ డిజిటల్ ఫెస్ట్‌లో రిషి విద్యార్థులకు జాతీయ గుర్తింపు



ప్రజాభూమి, ధర్మవరం

కేరళ రాష్ట్రంలోని కన్నూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి డిజిటల్ ఫెస్ట్ లో రిషి స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో ఇంటర్ వరకు దేశ వ్యాప్తంగా అనేక పాఠశాలల, కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో రిషి స్కూల్‌కు చెందిన చిన్న వయసు విద్యార్థులు మాత్రమే ఈ స్థాయిలో పాల్గొని విజయం సాధించడం విశేషం. ఈ డిజిటల్ ఫెస్ట్‌ను యూకే ఆధారిత సంస్థ "సైబర్ స్క్వేరు నిర్వహించగా, పోటీల్లో పాల్గొన్న సిరి, పంకజ్, పవన్ భార్గవ్,బింబమోహిత్, దివేష్, నిహస్వి, యశ్వంత్, తన్వి ప్రియ విద్యార్థులు తమ ప్రాజెక్టులు, డిజిటల్ నైపుణ్యాల వివరణను అద్భుతంగా వివరించి, అక్కడి అతిథులు, న్యాయనిర్ణేతలను మంత్రముగ్ధులను చేశారు. యూకే సైబర్ స్క్వేర్ వారు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. డీన్ భాస్కర్ మాట్లాడుతూ.. "ఇంటర్ స్థాయి వరకు ఉన్న పోటీల్లో చిన్న వయసు విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ... "విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి వల్లే జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు లభించింది" అని తెలిపారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ.. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాతినిధ్యం వహించిన విద్యార్థుల్లో రిషి స్కూల్ విద్యార్థులు మాత్రమే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం రిషి స్కూల్ కే సాధ్యం అని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి జాతీయ స్థాయిలో రిషి పాఠశాల ప్రతిష్ఠను పెంచిన విద్యార్థులు అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు రిషి స్కూల్ ఏఓ రంగా రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు.. ఇప్పుడు అదే తీరేనా..?

**-మెడికల్ కళాశాలల టెండర్ల అంశంపై జగన్ తీరుపై పరిటాల శ్రీరామ్ ఫైర్**

**-ధర్మవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్**

**-మొత్తం 33మందికి రూ.12.90లక్షల చెక్కులు అందజేత**



ప్రజాభూమి, ధర్మవరం

అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు, దౌర్జన్యాలతో పెట్టుబడులు రాకుండా చేశారని.. ఇప్పుడు అధికారం పోయాక కూడా అదే దోరణితో వ్యవహరిస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విమర్శలు చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు 12లక్షల 90 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తోపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజవర్గంలో మా ద్వారా 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని.. మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని పీపీపీ మోడల్లో చేపడితే దాన్ని జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొంటే అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా చేస్తారని శ్రీరామ్ అన్నారు....



## మన సంస్కృతి - మన భవిష్యత్ - జనవరి 14,15న ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో జనవరి 14,15న సాంస్కృతిక సంక్రాంతి వేడుకలు**

**జనవరి 14,15న గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలు.**



ప్రజా భూమి, ధర్మవరం

మన సంస్కృతి ఉ మన భవిష్యత్ అన్న నినాదంతో, రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి గౌరవ సత్యకుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో జనవరి 14, 15 తేదీల్లో గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ క్రీడలు మరియు కళారూపాలకు పునరుజ్జీవనం కలిగించే విధంగా ఉండబోతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. నేటి తరం మన సంప్రదాయాలను మరచిపోకుండా, వాటి గొప్పతనాన్ని తెలుసుకుని గర్వంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజలకు అంకితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాలిపటాల పోటీలు, గోలీలు, బొంగరాలు వంటి సంప్రదాయ ఆటలు, జిల్లా కోడి ప్రదర్శనలు, గంగిరెద్దులు, హరిదాసు వంటి ప్రజా కళారూపాలు, ముగ్గుల పోటీలు మరియు పల్లెటూరు ప్రత్యేక పిండి వంటల ప్రదర్శన వంటి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలకు ప్రథమ బహుమతిగా రూ.25,000, ద్వితీయ బహుమతిగా రూ.15,000, తృతీయ బహుమతిగా రూ.10,000 మరియు పాల్గొనే ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేయనున్నట్టు, అలాగే 120 కిలోల ఇసుక సంచి వెయిట్ లిఫ్ట్ పోటీకి రూ.15,000, రూ.10,000, రూ.5,000 నగదు బహుమతులు, కబడ్డీ పోటీలకు రూ.25,000 మరియు రూ.15,000 నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన 15 సంవత్సరాల పైబడిన వారు ముందుగా నమోదు చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించుకోవాలని, ముగ్గుల పోటీలకు అవసరమైన రంగులు, పిండి పోటీదారులే తీసుకురావాలని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ క్రీడాకారులు, కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని, మన సంస్కృతి పునరుద్ధరణకు ఇది ఒక గొప్ప వేదిక అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కావున ధర్మవరం పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మన సంస్కృతిని రాబోయే తరాలకు అందించే ఈ ప్రయత్నానికి తమ వంతు సహకారం అందించాలని హరీష్ బాబు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.



ఈ పోటీలలో పాల్గొనాలనుకునే వారు సంప్రదించవలసిన నంబర్లు: భాను: 868801 0509, నాగమణి: 9346634715, వరలక్ష్మ: 9490073710, రాణి: 9985112979, ఇసుక సంచి 120నెస్ర వెయిట్ లిఫ్ట్ పోటీ బహుమతులు: మొదటి బహుమతి: 15,000, రెండో బహుమతి: 10,000, మూడవ బహుమతి: 5,000 సంప్రదించవలసిన నంబర్లు: తమ్మినేని మదన్: 9666010034, సూరం మహేష్: 9985163381. కబ్బడి పోటీలు బహుమతులు: మొదటి బహుమతి: 25,000, రెండో బహుమతి:15,000. జూటూరు వెంకటేష్ : 9985049172, కోచ్ పృథ్వి: 9966492540 సంప్రదించాలన్నారు.

## ధర్మవరం పట్టణంలో భూకబ్జాలపై కలెక్టర్, ఆర్డిఓ లకు ఆధారాలతో సహా వినతిపత్రం సమర్పించిన తెదేపా నాయకులు

- **ఆక్రమణలకు గురైన మున్సిపల్ రెవెన్యూ రిజర్వుడ్ కమర్షియల్ స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలి**
- **ఇరిగేషన్ కాలువలు సైతం కబ్జా చేయడం దుర్మార్గం**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ, మున్సిపల్ రిజర్వ్ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం కుమార్, ధర్మవరం ఆర్డీవో మహేష్ కు ఆధారాలతో సహా వినతిపత్రం సమర్పించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా మున్సిపల్,రెవెన్యూ స్థలాలను



కబ్జా చేశారని మున్సిపల్ రిజర్వు స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని తక్షణమే మున్సిపల్,రెవెన్యూ రిజర్వుడ్ స్థలాల్లో నిర్మించిన భవనాలను వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచు కోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్, ధర్మవరం ఆర్డీవోల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే వీటిపై విచారణకు ఆదేశిస్తామని ఆక్రమణలకు గురైన మున్సిపల్,రెవెన్యూ రిజర్వు స్థలాలను చట్టబద్ధంగా స్వాధీనం చేసుకుంటామని, తెదేపా నాయకులకు కలెక్టర్, మరియు ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎర్రగుంట సర్కిల్లో గల సర్వే నెంబర్ 626లో మున్సిపల్ రిజర్వుడు స్థలంలో వైసిపి నాయకులు కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మించారని,భవనాలు నిర్మించిన 626 సర్వేనెంబర్ నిషేధిత జాబితాలో ఉన్నా కూడా తమ అధికార దర్పంతో అక్రమ రిజిస్ట్రేషన్ పొందారని తెదేపా నాయకులు ఆరోపించారు. అదేవిధంగా పార్థసారథినగర్ లో 534 సర్వే నెంబర్ కు సంబంధించిన ఇరిగేషన్ కాలువ పైన అక్రమ నిర్మాణం జరిగిందని అక్కడ కూడా కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి బాడుగలకు ఇచ్చారని ఇదంతా ప్రజాధనాన్ని లూటీ చేయడమేనని తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అదేవిధంగా పార్థసారధి నగర్ 24 వ వార్డులో మున్సిపల్ సిసి రోడ్డుపై అడ్డంగా అక్రమ ఇల్లు నిర్మాణం చేశారని అదేవిధంగా తారకరామాపురం తదితర ప్రాంతాల్లో భూ అక్రమణలకు పాల్పడ్డారని తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరామని తెదేపా నాయకులు తెలియజేశారు.

## బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ చైర్మన్ గా వైఎస్సార్సీపీ రెబెల్ అభ్యర్థి ముల్లంగి నాగమణి విజయం





ప్రజాభూమి అనంతపురం ప్రతినిధి

డిసెంబర్ 29న బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నికల కొరకు ఏపీ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో డిసెంబర్ 31 న ఫారం- 5 లో ఎంపీటీసీ సభ్యులకు నోటీస్ అందచేయడం విదితమే. ఆ మేరకు బొమ్మనహాళ్ మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నిక కొరకు నేడు సోమవారం ఉదయం 11 గం. నుండి మండల పరిషత్ సమావేశ మందిరం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సదరు బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల ఎన్నికకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 16 మంది ఎంపీటీసీ లకు గాను 14 మంది వైఎస్సార్సీపీ సభ్యులు ఒక ఇండిపెండెంట్ సభ్యులు కలిపి 15 మంది హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికల ప్రత్యేక సమావేశం ప్రక్రియ జరుగుచున్న సమయంలో వైఎస్ఆర్సీ పార్టీ అభ్యర్థి ఉద్దేహాల్ ఎంపీటీసీ కరూరు కల్పన తో కలిపి 8 మంది ఎంపీటీసీ సభ్యులు ఓటింగ్ నందు పాల్గొనకుండా బయటకు వెళ్లడం జరిగింది. మిగిలి ఉన్న 6 మంది వైఎస్సార్సీపీ సభ్యులు, ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 7 మంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనగా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పరహాల్ వైఎస్సార్సీపీ రెబెల్ అభ్యర్థి ముల్లంగి నాగమణికి మద్దతుగా 7 మంది చేతులు ఎత్తి తమ మద్దతు తెలుపగా మెజారిటీ సాధించిన ముల్లంగి నాగమణి విజయం సాధించినట్లు ఎంపీపీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి గంగాధర విజేతగా ప్రకటించారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన ముల్లంగి నాగమణికి ధృవీకరణ పత్రాన్ని ప్రిసైడింగ్ అధికారి అందించారు. సదరు ప్రత్యేక సమావేశానికి ఒకరు దర్గా హొన్నూర్ ఎంపీటీసీ నాగరత్నమ్మ గైర్హాజరయ్యారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మ నారాయణ, రాయదుర్గం ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించిన ఎంపీటీసీ లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మండల ఎంపీపీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మునివేలు,ఎంపిడిఓ విజయ భాస్కర్ తదితరులు సదరు ఎంపీపీ ఎన్నికలు సజావుగా నిర్వహించారు.

## యువతే దేశ సంపద -మత్తుకు బానిస కావొద్దు

**-బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి : అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారత దేశ సంపద యువతేనని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, ప్రభుత్వ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ జీవన పేర్కొన్నారు. ఒక దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత ఎంతో ప్రాధాన్యత పోషిస్తుందన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ యువ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో పయనించాలన్నారు. ముఖ్యంగా రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను సద్వినియోగం చేసుకుంటూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అవసరమైనటువంటి మంచి విషయాలను మాత్రమే ప్రతి అంశం నుండి ఎంచుకొని వాటిని తమ జీవితాల్లోకి అన్వయించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ప్రావీణ్యత సంపాదించాలన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుళితే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. మానసిక వైద్యనిపురాలు డాక్టర్ జీవన మాట్లాడుతూ, సమాజంలో ఎక్కువమంది చెడు అంశాలకు ఎక్కువగా ఆకర్షితులవుతూ తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సమతుల్యం కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోకపోవడమే ఇలాంటి దుష్పరిణామాలకు కారణమన్నారు. అతిగా సెల్ ఫోన్ ఉపయోగించడం, అవసరం లేని అంశాలపై దృష్టి సారించడం, తల్లిదండ్రుల అతి గారాబం వంటి అంశాలు కూడా చెడు మార్గంలో వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల జీవితాలు తీవ్ర దుర్భరంగా మారుతాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వల్ల శరీరంలోని అవయవాల పనితీరు మందగించడంతో పాటు సమాజంలో గౌరవ ప్రతిష్టలు కూడా దెబ్బతింటాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని అవగాహన ద్వారా మాన్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. సరైన పోషకాహారం, శారీరక శ్రమ, యోగా, ధ్యానం వంటి అంశాలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో అలవర్చుకోవడంతోపాటు వ్యతిరేక విధానాల ఆలోచనలను దూరంగా ఉంచాలన్నారు. భారతదేశానికి యువత గొప్ప సంపదని, అలాంటి యువత చెడు మార్గంలో వెళితే దేశ భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. ప్రతి విద్యార్థి చక్కటి ఆలోచన విధానంతో అంకితభావంతో విద్యాభ్యాసం సాగిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు సుదర్శన్, శ్రీనివాసరెడ్డి, కళావతి, సంతోషి కుమారి, మురళితో పాటు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# గండికోట ఉత్సవాలను విజ యవంతంగా నిర్వహిద్దాం

## -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజా భూమి, కడప సిటీ :



రాయలసీమ చారిత్రక, సాం స్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గండికోట ఉత్సవాలను అత్య శీత వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక కార్య చరణ ప్రణాళిక లు రూపొందించి విజయవంత శీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.ఆదివారం సాయ శ్రీత్రం గండికోట ఉత్సవాల ని ర్వహణ ఏర్పాట్లపై ఆయన జి జిల్లా అధికారులతో, ఈవెంట్ నిర్వహక ప్రతినిధులు,జిల్లా ప ర్యాటక శాఖ,ఏపిటిడిసి అది కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించా రు.వాటిపై ఆయన పలు సూ చనలు,సలహాలను అందించా రు,పనుల నాణ్యతతో ఎలాం టి రాజీ లేకుండా రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని ర కాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించా లని అధికారులకు ఆదేశించా రు.జనవరి 11,12, 13 తేదీల్లో జరగనున్న గండికోట పర్యాట క ఉత్సవాలను జిల్లా పర్యాట క,చారిత్ర,సాంస్కృతిక వైభవా న్ని విశ్వవ్యాప్తం చేసేలా, దేశం నలు దిక్కులా చాటేలా ఉత్స వాల నిర్వహణను విజయవశీ తం చేసేందుకు సంబంధిత శా ఖల అధికారులందరూ సమ న్వయంతో పని చేయాలన్నా రు.ఆంధ్రప్రదేశ్ తో పాటు హై దరాబాద్, బెంగుళూరు లకు చెందిన ఫైన్ ఆర్ట్స్ యూనివర్సి టీ స్టుడెంట్స్,విసిలను ఉ త్సవ ల్లో భాగస్వామ్యం చేయడం, ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ,చిత్ర క ళలపై పర్ఫార్మెన్స్,పోటీలు ని ర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాలు జరిగే మూ డు రోజుల పాటు ఉదయం 5. 30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు వివిధ అ శీశాలపై ప్రదర్శనలు ఉంటాయి అన్నారు.మొదటి రోజు రాయ లసీమ ప్రాంత చారిత్రకత, సాం స్కృతిక వైభవాన్ని తలపించేల వేదికపై కథలు చెప్పడం,నృత్య రూపకాలను ప్రదర్శించడం వం టి కార్యక్రమాలను నిర్వహించ డం జరుగుతుందన్నారు.ఒక ని ర్ణీత ప్రదేశంలో అడ్వెంచర్ స్పో ర్ట్తోపాటు సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.రెండవ రోజు రాయలసీ మ వంటల రుచుల పోటీలు ని ర్వహించడం జరుగుతుంది ఇం దులో ఎవరైనా పాల్గొనే అవకా శాన్ని కల్పించడం జరుగుతుం దన్నారు.ఈ ఉత్సవాలకు సం బంధించి గండికోట భౌగోళిక అంశాలు,ప్రకృతి అందాలు, గండికోట చారిత్రక వైభవాన్ని ఉట్టి పడేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వాయిస్ ఓవర్ కార్య క్రమాల ప్రదర్శన ఉంటుందన్న రు.ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆక ర్షణగా ప్రఖ్యాత మ్యూజిషన్ల ను ఆహ్వానించి లైవ్ షోను కూడా ప్రదర్శించే అవకాశం కల్పించడం జరుగుతుందన్న రు. ప్రత్యేకంగా గండికోట ఉత వాలకు సంబంధించి హెల్ప్ డె స్క్,రిజిస్ట్రేషన్ పాయింట్ కేం ద్రాన్ని ఏర్పాటు చేయడం,ఇశీ టాక్ సంస్థ ఆధ్వర్యంలో గండి కోట సాంస్కృతిక వైభవాన్ని తెలిపే కల్చర్ వాక్ కార్యక్రమా న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.సందర్శకులకు సంతృ ప్తి స్థాయిలో తాత్కాలిక వసతి గృహాలు,అన్ని రకాల రుచుల తోకూడినఫుడ్స్టాల్స్,సంతృప్తి కరమైన అనుభూతిని కలిగిం చేలా కార్యక్రమాలను తీర్చిది ద్దాలని సంబందిత అధికారుల ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ఉత్సవాల నిర్వహణకు స శీబంధించి ముందస్తు మీడియ ప్రచారం,సోషల్ మీడియా ద్వా రా విస్తృత ప్రచారం చెయ్యాలి చెరుకూరి శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వ ర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవోసాయిశ్రీ,డ్వాక్రాడిఆర్డీఏ,మెప్మా పిడీలు ఆది శేషా రెడ్డి, రాజ్యలక్ష్మ,కిరణ్ కుమార్,డీ పీపీ రాజ్యలక్ష్మ,రిమ్స్ సూపర్డె శీట్ డా.వెంకటేశ్వర్లు,డిఎంహె చ్ ఓ డా.నాగరాజు,ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్ర హ్మణ్యం,డీఈ పెంచలయ్య,ఎ పిఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్రశేఖర్,ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఈ ఏడుకొండలు,జిల్లా ఫైర్ ఆ ఫీసర్ ధర్మారావు,ఇంటాక్ ప్రతి నిధి చిన్నపరెడ్డి,విజ్ క్రాఫ్ట్ ఈవె శీట్ మేనేజ్మెంట్ డిజిఎం నంద కుమార్,మేనేజర్ ఉర్బీ తదిత రులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ప్రభుత్వం నిర్లక్ష్యం - ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కూటమి ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తుందని పార్లమెంట్ లో వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం పై ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించ డంతో మిగిలిన పనులను పూర్తి కాలేదు అన్నారు. దీని వలన రాయలసీమకు నీటి విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని పార్లమెంట్ లో నిరసన గళం ఇప్పారు.ఇటీవలే సుమారు 5 రోజుల క్రితం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్లక్ష్యం,అనుసరణ లేకపో వడం వల్ల రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భారత ప్రభుత్వం పర్యావరణ అనుమతిని తిరస్కరించింది. శ్రీశైలం డ్యామ్ నుండి నాగార్జున సాగర్ , కృష్ణా డెల్టాకు కేటాయిం పులు కాకుండా, ఎస్ ఆర్ బి సి కి 19 టీఎంసీలు , తెలుగు గంగకు 29 టీఎంసీలు , జి ఎన్ ఎస్ ఎస్ క కు 38 టీఎంసీలు, చెన్నై తాగునీటి అవసరాల కోసం 15 టీఎంసీలు నీటి కేటాయింపులు ఉన్నాయి అన్నారు.పైన పేర్కొన్న ప్రాజెక్టుల కోసం పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 854 అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడు 7000 క్యూసెక్కుల నీటిని డ్రా చేయవచ్చు అని తెలిపారు. అదేవిధంగా వరద రోజుల్లో 880 అడుగుల వద్ద 44000 క్యూసెక్కుల నీటిని డ్రా చేయవచ్చు అన్నారు. శ్రీశైలం డ్యామ్ కి ఎడమ వైపున ఉన్న పొరుగు రాష్ట్రం తెలంగాణ 798 అడుగుల వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది అని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపాలమూరు,రంగారెడ్డి దిండి లిఫ్ట్ అనే రెండు ఎత్తిపోతల పథకాలను కూడా నిర్మించారు అన్నారు. వీటి ద్వారా 800 అడుగుల వద్ద ప్రతిరోజూ 22,000 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తున్నారు అని తెలిపారు. 798 అడుగుల వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసి, తెలంగాణ రాష్ట్రం 800 అడుగుల వద్ద ప్రతిరోజూ 22,000 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తే, నీటి మట్టం 880 అడుగులకు ఎప్పుడు చేరుకుంటుంది ఇలాగైతే గ్రేటర్ రాయల సీమ ప్రాజెక్టులకు హక్కుగా ఉన్న నీరు ఎలా లభి స్తుంది అని ప్రశ్నించారు. పైన పేర్కొన్న సమస్యను అధిగమించడానికి 2020 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు అన్నారు. అంతేకాకుండా పని పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఈప్రాజెక్ట్ వలన రాయలసీమ, నెల్లూరు జిల్లాల కోసం 800 అడుగు ల వద్ద ప్రతిరోజూ 3 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే లక్ష్యంతో రూపొందించబడింది అన్నారు. కావున దీని మీద తగు చర్యలు తీసుకుని పూర్తి చేయాలని ఆయన కోరారు.

# కడప నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాభూమి, కడప సిటీ :



సోమవారం కడపనగరపాలక సంస్థ కార్యాలయంలో కమిష నర్ ఎన్.మనోజ్ రెడ్డి ప్రజా ఫి ర్యాదుల పరిష్కార వేదిక ఏర్ప టు చేశారు.ఈ సందర్భంగా ప్ర జల నుండి అందిన వివిధ ఫి ర్యాదులను ఆయన ప్రత్యక్షం గా స్వీకరించి,వాటి పరిష్కారా నికి సంబంధించిన శాకాది కా రులతో నమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు త్వరితిగతి న పరిష్కారమయ్యేలా అధికా రులకు తగిన సూచనలు, అదే శాలు జారీ చేశారు. ఏ విభాగా నికి సంబంధించిన సమస్యలు అయిన ఆలస్యం కాకుండా త క్షణ చర్యలు తీసుకుని ప్రజల కు నాణ్యమైన సేవలు అందిం చాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ, రో డ్లకుసంబంధిత ఫిర్యాదులు ఎ క్కువగావచ్చాయి,వీలు అయి నంత త్వరగా సమస్య పరిష్కా రం చేస్తాంఅని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్,ఎస్ఈ చెన్న కేశవ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ రాంబాబు,సిటీ ప్లానర్ శైలజ, హెల్త్ ఆఫీసర్ రమేష్ అన్నిశా ఖలకు చెందిన సిబ్బంది పాల్గొ న్నారు.

# బెల్లగోడు కాలువలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి, దుర్వాసన నుండి ప్రజలను కాపాడండి సిపిఐ

### చెత్తతో నిండిన బెల్లగోడు కాలువ , కంపుతో అల్లాడుతున్న ప్రజలు సిపిఐ ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మల్లకతువా నుంచి రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడు కాలువ చెత్త, పూడిక, పిచ్చి మొక్కలను తొలగించి, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ లు. వారి బఅందంతో బెల్లగోడు కాలువ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ, పోరుమామిళ్ల మండలంలోని పెద్ద చెరువు నుండి మల్లకతువా ద్వారా, రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడు కాలువ లో చెత్త, పిచ్చి మొక్కలు, పూడిక తీయక, రెండు వైపులా తుమ్మ చెట్లు దట్టంగా పెరిగి పంటకాలవ ఉన్నదో లేదో తెలియని పరిస్థితి గా ఉన్నది. కాలవలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలు వలన కుళ్ళి విపరీతమైన దుర్వాసన తో చితానంద్ నగర్ నుండి, పాత ఉజ్వల స్కూల్ వరకు 12 వీధులకు చెందిన ప్రజలు ఇండ్లలోని డ్రైనేజీ నీళ్లు ఈ పంట కాలవలోకి వెళ్లాల్సిన పరిస్థితి, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం చైర్మన్లు, అందరికీ ఈ కాలువ గురించి తెలిసినప్పటికీ కంటికి కనపడని గుడ్డివాడిలా, చెవులకు వినబడని చెవిటి వాడిలా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా బాధాకరమని అన్నారు. అలాగే గతంలో ఈ పంట కాలువకు నీళ్లు వెళ్లే సమయంలో అన్ని వీధులకు వెంబడి బట్టలు ఉతికేవాళ్లు, ప్రధానంగా రజక కుటుంబాలకు బాగా ఉపయోగపడేది. రంగసముద్రం చెరువు నిండడం వలన, రంగసముద్రం పంట పొలాలకు, , గురప్పగారిపల్లె, రంగసముద్రం పంచాయితీ ఉన్న ప్రతి ఇంటిలోని, వ్యవసాయ బోర్ల కు, నర్సింగ్ పల్లె గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా ఉండేది ఈరోజు ఆ పరిస్థితి లేకుండా పోయింది అందుకోసమే ఇరిగేషన్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఈ పంట కాలువ పూడిక తొలగించి, ప్రజలకు రోగాలను బారి నుండి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అధికారులకు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, పార్టీ సభ్యులు ప్రజాసంఘాల ప్రసాదు, శ్రీనివాసులు, యాకోబు తదితరులుపాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ మరియు వికసిత భారత్ జీ రామ్ జీ పథకం

### -ప్రజలకు వివరించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి




ప్రజాభూమి ,వేముల

కూటమి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకమును పేరు వికశిత భారత్ జి రామ్ జి గా మార్చడం అయిందని తెలిపారునివంద రోజులు ఉన్న పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని తద్వారా కూలీలకు వేతనాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారునికూలీల వేతనాలు కూడా సరైన సమయంలో నిర్ణీత సమయానికి చెల్లించే విధంగా ఆలస్యం అనేది లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఈ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం పంచాయతీలో ప్రణాళిక బద్ధంగా పనులు చేయడం మరి ముఖ్యంగా ఈ వికసిత భారత్ పథకంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని పేర్కొన్నారునివికసిత భారత ప్రధాన ఉద్దేశం మెరుగైన హామీ తృడమైన నిబద్ధత ,సమర్థ పాలనకు వికసిత భారత్ ముఖ్య ఉద్దేశమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉపాధి సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఎం అధికారులు ప్రజలు పాల్గొనడం జరిగింది

# కడప నగరంలో రోడ్ల విస్తరణ ప్రతిపాదన

ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరం లోని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పాక సురే ష్ కుమార్ ఛాంబర్నందు రోడ్ వైడింగ్ ప్రతిపాదనలు,15వఫై నాన్స్ ప్రతిపాదనపైన టౌన్ ప్లా నింగ్,ఇశీజనీరింగ్ విభాగ అది కారులతో ఆయన, కమిషనర్ మనోజ్ రెడ్డిసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ చర్చలలో అప్సర సర్కిల్- కొండయ్యపల్లె రోడ్,అల్మాస్ పేట్ సర్కిల్- మా సాపేట సర్కిల్,చిలకలబావి- పాలెంపల్లె బైపాస్ వయా అగా డి,అశోక హోటల్ - బి కే ఎం స్ట్రీట్ రోడ్ వైడింగ్ ప్రపోజల్స్ గురించి మేయర్ కార్పొరేటర్లశీ దరితో చర్చించి ఏకాభిప్రాయశీ తో తీర్మానించారు.ఈ సమీక్షస మావేశంలో కార్పొరేటర్లు,డివి జన్ ఇంచార్జిలు చెన్నయ్య,సు బ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి,బండి ప్రసాద్, నాగేంద్ర, మల్లికార్జున , శివకోటి రెడ్డి,రామ లక్ష్మణ రెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,ల క్ష్మయ్య,సుబ్బరాయుడు, రామచంద్రయ్య, ఐస్ క్రీం రవీంద్రా రెడ్డి, మెసా ప్రసాద్ , సూర్యనారాయణ,టౌన్ ప్లానిశీ గ్ సి పి శైలజా,ఏసీపీ లు ముని లక్ష్మ ,ముని రత్నం, అధికారు లు పాల్గొన్నారు.



# తొండూరు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల భవనం సమస్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి వద్దకు

ప్రజా భూమి తొండూరు :



మహాత్మా జ్యోతి భాపూలే బీసీ గురుకుల పాఠశాల ( గర్ల్స్ ) ప్రస్తుత బాడుగ పాఠశాల భవనం వ్యవసాయ పొలాల్లో అనేక భద్రతా సమస్యలు కలిగించే ప్రాంతంలో ఉన్నందున పిల్లల భద్రత విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆదివారంవిజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌళి వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవితని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు కలసి పాఠశాల సమస్యను వివరిస్తూ ప్రస్తుతం పాఠశాల భవనం వ్యవసాయ భూమిలో ఉన్నందున, పాములు మరియు ఇతర విష పురుగులు కూడా ఎక్కువగా పిల్లలని ఇబ్బంది పెడుతున్నాయని. ఈ పరిస్థితి పిల్లల ఆరోగ్యానికి మరియు భద్రతకు మరింత ప్రమాదకరంగా మారిందని.ఈ పాఠశాలలో ఇప్పటికే 300 మంది విద్యార్థినీలు ఇక్కడ విద్య ను అభ్యసిస్తున్నారు .రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు 2018 లో పాఠశాలను మంజూరు చేయడం జరిగినది .ఈ పాఠశాలను 2019 నుంచి బాడుగ భవనం వేంపల్లి లో నడుపుతున్నారు కానీ ఈ సంవత్సరం వేంపల్లి నుంచి కొన్ని కారణాల వాళ్ళ బాడుగ భవనం పులివెందుల కు మార్చడం జరిగినది .ఇక్కడ తరగతి గతి, డార్మిటరీ ఒకే చోట ఉండడం

# ఆరోగ్యవంతమైన డ్రైవర్లతోనే సురక్షత ప్రయాణం




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాల యంలో 37వ జాతీయ రహదారి భద్రతా వారోత్స వంలో భాగంగా ఎం. వి. ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు వైద్య కంటి పరీక్షలు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సిఐ హాజీవలి, ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా వైద్యులు పవన్ కుమార్ రెడ్డి డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆరోగ్యవంతమైన డ్రైవర్లతోనే సురక్షత ప్రయాణం సాగించవచ్చని, జాతీయ రహదారి భద్రత వారో త్సవాల లో భాగంగా 65 మంది డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాద న్నారు అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతలను తూచా తప్పకుండా పాటించా లని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్టీఐ కుళ్లాయప్ప, మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది పవన్ కుమార్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి వార్తకు స్పందన నినిపులివెందుల మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్గా సురేష్ బాబు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలో మహిళా ఉద్యోగులకు భద్రత కరువు, మహిళ ఉద్యోగిపై అధికారి లైంగిక దాడు లు అని ప్రజాభూమి దినపత్రికలో ప్రచురించడంతో అధికారులు వెంటనే స్పందించారు. మున్సిపల్ కమిషనర్ రాముడుపై వేధింపుల ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచా రం.పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు ను సీడీఎంఏ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవా లని ఆదేశాలు రావడంతో కమిషనర్ రాముడు సోమవారం సిడిఎం కార్యాలయంలో రిపోర్టు చేశారు. పులివెందుల ఇన్ఛార్జ్ కమిషనర్గా డీఈసీ సురేశ్ బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. నినిప్రజాభూమి,దినపత్రికకు కృతజ్ఞతలు చెప్పిన మహిళా ఉ ద్యోగులునినిలైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో మున్సిపల్ కమిషనర్ కడపకు రిపోర్ట్ చెయ్యాలని ఆదేశాలు రావడంతో సచివాలయ మహిళ ఉద్యోగులు, పారిశుద్ధ మహిళా కార్మికులు ఉన్నతాధికారులకు, ప్రజాభూమి దినపత్రిక కు, కృతజ్ఞతలు తెలియజేశారు.నిని పులివెందుల ఇంచార్జ్ కమిషనర్ గా సురేష్ బాబుని నిపులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడును సిడిఎం కార్యాలయంలో రిపోర్టు చేయడంతో ఆయన స్థానంలో మునిసిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా సురేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తాత్కాలికంగా నన్ను ఇంచార్జ్ కమిషనర్ గా నియమించడం జరిగిందన్నారు. కొత్త కమిషనర్ వచ్చేవరకు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.

# సౌత్ జోన్ పోటిలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె

హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ సౌత్ జోన్ టోర్నమెంట్ పోటిలకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంటర్ యూనివర్సిటీలో రానించిన విధ్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో ఆర్జియూకేటీ జట్టుకు ఎంపిక కావడం విశేషమని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ఈనెల 3,4 తేదిల్లో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో తమ అధ్భుతమైన ప్రదర్శన, ప్రతిభ ద్వారా విధ్యార్థులు సత్తా చూపారు. దీంతో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, వ్యాయామ అధ్యాపకులు పివి రమణారెడ్డి, బాలఓబయ్య, షంషాద్ బేగం హర్షం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. అలాగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో విజయాన్ని నమోదు చేసుకుని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు.



# అక్షరా పబ్లిక్ స్కూల్లో ఘనంగా 2025 - 26 అన్యువల్ స్పోర్ట్స్ మీట్

**విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసింది - ముఖ్య అతిదులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య -ఎంఈఓలు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం**





ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని అక్షరా పబ్లిక్ స్కూల్లో 25 - 26 సంవత్సరానికి సంబంధించి అన్యువల్ స్పోర్ట్స్ మీట్, కార్యక్రమాన్ని కరస్పాండెంట్ కొండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా చేపట్టారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య, మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి భారత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్పోర్ట్స్ జెండా, అక్షరా పబ్లిక్ స్కూల్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా సీఐ తిమ్మయ్య మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

# పల్లమాల రైతుల కరెంట్ కష్టాలు

**పగలు కరెంట్ ఇవ్వాలని సబ్‌స్టేషన్ వద్ద నిరసన**



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పల్లమాల గ్రామ రైతులు మూడు ఫేసుల వ్యవసాయ విద్యుత్ సరఫరా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో పొలాలకు పగటి పూట విద్యుత్ అందుబాటులో ఉండగా..ప్రస్తుతం ప్రధానంగా రాత్రి వేళల్లో మాత్రమే కరెంట్ ఇస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి మోటార్లు నడపాల్సి రావడం వల్ల పాము కాట్లు, అడవి జంతువుల భయంతో రైతుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు వాపోయారు. చీకట్లో పొలాల్లో పని చేయడం ఆరోగ్యానికి భద్రతకు అనుకూలం కాదని తెలిపారు. ఈ నేపథ్యంలో పల్లమాల సబ్‌స్టేషన్ వద్ద రైతులు పెద్ద సంఖ్యలో కూడి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పగలు సమయంలోనే నిరంతరంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సబ్‌స్టేషన్ అధికారులకు మెమొరాండం సమర్పించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఆందోళనలు మరింత తీవ్రం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జొన్నల.గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, శంకర్, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# వేణుగోపాలపురంలో గ్రామ సభ

**ప్రజా సమస్యల పై విస్తృత చర్చ**



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో పంచాయితీ కార్యాలయం నందు వేణుగోపాలపురం సర్పంచ్ రహిళమ్మ, ఎంపీటీసీ మనోహర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ తారీక్, ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ మనోహర్ నాయుడు మాట్లాడుతూ..గ్రామ సభ ప్రాధాన్యతను వివరించారు. గ్రామస్థులు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ సభలో తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం, సంక్షమ పథకాల అమలు తదితర అంశాల పై చర్చ జరిగింది. గ్రామస్థులు సమస్యలను అధికారులు నమోదు చేసుకుని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని గ్రామ సభల ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రమేష్ నాయుడు, జ్ఞాన శేఖర్, రమణమ్మ, భాస్కర్ నాయుడు, రాజా, మండలంలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...

# స్విమ్స్ ఆధ్వర్యంలో తారకరామానగర్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**-వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మ**



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట మండలంలోని తారకరామానగర్ గ్రామంలో ఉచిత మొబైల్



క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు తారకరామానగర్ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ _.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, ఎంఎల్ హెచ్ పివి.నవీన్, ఏఎన్ఎం_.వల్లి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# మృతుని కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలంలో మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట దళితవాడలో మృతి చెందిన మద్దూరు నాగయ్య కుమారుడు మద్దూరు శ్రీనివాసులుకి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ..2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల.సురేష్ బాబు తూపిలి. రాథక్రిష్ణారెడ్డి, పాలెపు సుధీర్ కుమార్ రెడ్డి, మద్రి.అనీల్, తిరువీధుల.నాగార్జున, ఉంటా నీలిమ, తీపలపూడి.పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు...

# మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగే ఆర్థిక దోపిడి పై న్యాయ విచారణ చేపట్టాలి -ఎస్ఎఫ్ఐ



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

ఎంబియులో ప్లేసెమెంట్ పేరుతో ఒక్కొక విద్యార్థి దగ్గర నుంచి 40,000/- రూపాయిలు వసూలు. ఆదియోగి అనే హైదరాబాద్ ప్రైవేట్ సంస్థతో ఒప్పందం చేస్కొని కోట్లకు పడగలు ఎత్తిన ఎం.బి.యు. యాజమాన్యం. ఇప్పటి ప్లేసెమెంట్ పేరుతో వసూలు చేసిన ఫీజులను మొత్తం విద్యార్థులకు తిరిగి చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ చేసిన సిఫార్సు రూ.26.17 కోట్ల రూపాయలు అధిక ఫీజుల తిరిగి విద్యార్థులకు చెల్లించాలి. తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం నిర్వాహకులు కన్వీనర్ కోటా ద్వారా చేరిన విద్యార్థుల నుండి రూ.40,000 రూపాయలు ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ఫీజు పేరుతో బలవంతంగా వసూలు చేస్తూ..మేనేజ్‌మెంట్ కోటా విద్యార్థులను మిన హాయిస్తూ ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ప్రజా సమస్యల వేదికలో ఈ సమస్య పై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఐఏఎస్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ..గతంలో రూ.15,000 రూపాయలు ఉన్న ఈ ఫీజును ఇప్పుడు రూ.40,000 రూపాయలుకు పెంచి తప్పనిసరి చేసిన యూనివర్సిటీ యాజమాన్యం, క్లాసుల్లో మరియు ఇతర మార్గాల్లో విద్యార్థులను బెదిరించి, ఫీజు చెల్లించకపోతే పరిణామాలు ఉంటాయని ఒత్తిడి చేస్తున్నారని జనవరి 03, 2026న ప్లేస్‌మెంట్ డ్రైవ్ కోసం నిర్వహించిన ప్రాజెక్ట్ రివ్యూలో ఫీజు చెల్లించని విద్యార్థులను పాల్గొనవివ్వకుండా నిరాకరించడం జరిగిందని ఇది మెరిట్ ఆధారిత అడ్మిషన్ల స్ఫూర్తికి విరుద్ధం కావడమే కాకుండా..ప్రైవేటు యూనివర్సిటీల ఫీజు నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ గతంలో మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థుల నుండి 2022-23 నుండి 2024 సెప్టెంబర్ వరకు అధికంగా వసూలు చేసిన రూ.26.17 కోట్లను విద్యార్థులకు రిఫండ్ చేయాలని ఆదేశించినప్పటికీ యూనివర్సిటీ నిర్వాహకులు దానిని పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ అక్రమాల పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ప్లేస్‌మెంట్ ఫీజును వెంటనే ఉపసంహరించి ఇప్పటికే చెల్లించిన ఫీజులు తిరిగి వారికి రిఫండ్ చేయాలని విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలని ఆదేశాల మేరకు రూ.26.17 కోట్ల అధిక ఫీజులను రిఫండ్ చేయాలని ఈ సమస్య పైన న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పై కలెక్టర్ స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సెక్రటరీ కి పంపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ తేజ, సంతోష్, మరియు నాయకులు రెడ్డి కుమార్, హరి హారన్, తదితరులు పాల్గొన్నారు...

# వికృతమాల ప్రభుత్వ గృహాల వద్దకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆర్టీసీ అధిరులకు విజ్ఞప్తి.**



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి వికృత మాల ప్రభుత్వ గృహాల వద్దకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు ఉదయం 11 గంటలకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆర్టీసీ అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తిరుపతి నగరంలో ఉన్న పేద ప్రజలకు ఏర్పేడు మండలం వికృతమాల పంచాయతీ పరిధిలో 18 ప్రభుత్వ గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదే పంచాయతీలో గత ప్రభుత్వం జగనన్న కాలనీని ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ 900 మందికి ఫ్లాట్లు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అదే ప్రాంతంలో టిసిఎల్ కంపెనీ కూడా ఉందని అందులో మూడు వేల మందికి పైగా కార్మికులు ఉపాధి పొందుతున్నారని వీరందరి సౌకర్యం మేరకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. పై కాలనీలకు సంబంధించి సంబంధించి ఆర్టీసీ బస్సును తిరుపతి, రేణిగుంట, యోగానంద కాలేజ్, కుర్రకాల్వ, దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ, వికృతమాల ప్రభుత్వ గృహాలు, టిసిఎల్ కంపెనీ మీదుగా ప్రతి రోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం అక్కడి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గృహాల అభివృద్ధి కమిటీ సభ్యులు సిహెచ్ శివకుమార్, సత్యనారాయణ, శ్రీనివాసుల రెడ్డి, నారాయణ, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు...

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్**

**- ఎమ్మెల్యే ఆదిమూలం కు వినతి**

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నారాయణవరం మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ సత్తిగాడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వికాసత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుందని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు కోసం జనవరి 5 నుండి 8 వరకు రాష్ట్రంలో ఉన్న శాసన సభ్యులకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా బి కేఎంయు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కర్నూలు జడ్పీ హాల్లో ఉపాధి హామీ చట్టంపై రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని తెలిపారు. కర్నూలు సదస్సులో భవిష్యత్ కార్యాచరణలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి చంద్రబాబు, వ్యవసాయ కూలీలు నాగులమ్మ, మునెమ్మ, శ్రీరాములు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో జాబ్ కార్డు ఉన్నప్రతి వ్యక్తికి 125 రోజుల ఉపాధి హామీ పని..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గంపరిధిలోని పాకాల మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలోసోమవారం గ్రామ సభలు నిర్వహించారు. వీటిలో భాగంగా గాదంకి పంచాయతీలో టిడిపి నేత ఇరుగు గురుమూర్తి ఆధ్వర్యంలో, సెక్రటరీ సంజీవ రెడ్డి,గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీఎంపీటీసీ ,టిడిపి నేత ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకమును వికసిత్ భారత్ జి రామ్ జి పేరుగా మార్పు చేయడంజరిగిందనితెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని, అనుసంధానం చేస్తే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు.రాష్ట్రంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 125 రోజుల ఉపాధి హామీ పని జరిగిందని తెలియజేసారు.గ్రామ పంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాలు ను అనుసంధానం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇరుగు విష్ణు, ఇంజనీర్ అసిస్టెంట్ హేమలత,డిజిటల్ అసిస్టెంట్ పురుషోత్తం,వెల్ఫేర్ అసిస్టెంట్ ముత్యాలు,ఫీల్డ్ అసిస్టెంట్ దేవా,ఆశా వర్కర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 425 అర్జీలు

**- పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలి**

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవ ప్రదంగా కుర్చీలు ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి త్రాగునీటి, టీ సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రామాల నుండి వచ్చే వారికి కావలసిన సదుపాయాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదని, అర్జీదారులు సంతృప్తి పొందేలా పరిష్కారం చూపాలని తెలిపారు. జిల్లా రెవెన్యూఅధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు తో సిబ్బందికి రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ -239, పంచాయతీరాజ్- 64, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-18, సెకండరీ హెల్త్ -1, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -11, జల వనరుల శాఖ-2, పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్- 1 , హెూమ్ -18, ఆర్ అండ్ బి -1, రిజిస్ట్రేషన్ శాఖ-3, గనులు మరియు భూగర్భ జలాల శాఖ- 4, సర్వే శాఖ-14, సివిల్ సప్లైస్ ఉ 8, మాతా శిశు సంక్షమ శాఖ -2, ఫ్యామిలీ వెల్ఫేర్- 14, హౌసింగ్- 03, తుడా -2, మైనారిటీ వెల్ఫేర్ -1, స్కిల్ డెవలప్మెంట్-1, విద్యుత్ శాఖ- 3, ఎక్సైజ్ శాఖ-1, పాఠశాల విద్యాశాఖ-5, వ్యవసాయ శాఖ- 1, సమగ్ర శిక్ష -1, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ -2, గ్రామ వార్డు సచివాలయం -1, పర్యాటక శాఖ -1, ఎండోమెంట్- 3, సైనిక వెల్ఫేర్ -1, టి టి డి -1, ఏ పి ఎస్ ఆర్ టి సి -1, సోషల్ వెల్ఫేర్ ఉ 1, ఫారెస్ట్ -1, మొత్తం 425 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# హాస్పిటల్ పెర్ఫార్మన్స్ ను అన్ని విభాగాలలో ఇంప్రూవ్ చేయాలి

- పేషెంట్స్ వివరాలు డిజిటల్ రికార్డులో మాత్రమే నమోదు చేయాలి
- ఈ హాస్పిటల్ రికార్డ్స్ ఈ హాస్పిటల యాప్ లో వుండాలని
- సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి, ఆర్ ఏం ఓ సివిల్ సర్జన్ డా రామనారాయణ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్:





ఈ హాస్పిటల్ అప్ లో పేషెంట్స్ వివరాలు డిజిటల్ రికార్డులో మాత్రమే నమోదు చేయాలి,హాస్పిటల్ పెర్ఫార్మన్స్ ను అన్ని విభాగాలలో ఇంప్రూవ్ చేయాలని, వందశాతానికి ఈ హాస్పిటల్ రికార్డ్స్ ఈ హాస్పిటల యాప్ లో వుండాలని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి అన్నారు. విజయవాడ అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. వెంకటేశ్వరరావ్ ఆదేశాలు మేరకు సోమవారం సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి, ఆర్ ఏం ఓ సివిల్ సర్జన్ డా రామనారాయణ రెడ్డి సంయుక్తంగా హాస్పిటల్ లోని అన్ని యూనిట్స్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, పోస్ట్రాడ్యుయేట్ డాక్టర్స్, నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్స్లు, స్టాఫ్ నర్స్లు, ఓపీ, లేబర్, ఎమర్జెన్సీ, సర్జరీ, వార్డ్,ఫార్మసీ, ల్యాబో రేటరీ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తో కలసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డా ప్రమీలదేవి డాక్టర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్స్, నర్సస్, సిబ్బందిని ఉద్దేశించి ప్రతి ఒక్కరూ సమయపాలనలో వారు నిర్వహించవలసిన భాద్యతలను సక్రమంగా నిర్వహించడం, ఈ హిస్పిటల్ రికార్డ్స్ అప్డేట్ చేయాలని, ఓపీ రిజిస్ట్రేషన్, డాక్టర్స్ ఎగ్జామినేషన్, ఒపీనియన్, ల్యాబ్ టెస్ట్, ట్రీట్మెంట్, రెఫరల్, మెడిసిన్స్, ఇన్ పేషెంట్స్ డీటెయిల్స్, సర్జరీ డీటెయిల్స్, డే వైస్ సర్వీసెస్, డిశ్చార్జ్ సుమ్మురీ, నెక్స్ట్ ఫాలోప్ మొదలగు సేవల వివరాలు ఆన్లైన్ ద్వారా నే ఈ హాస్పిటల్ యాప్ లో ఉదయం ఒపీ కి వచ్చిన వారికి సేవలు వివరాలును ఆరోజు సాయంత్రం 4 గంటల లోపే ఆన్లైన్ చేయాలని, చేస్తేనే ఆరోజు డేటా ఎంట్రీ అవుతుందని, కనుక ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని, ఏ యూనిట్ డేటా వివరాలు ఆ యూనిట్ ప్రొఫెసర్ రెస్పాన్సిబిలిటీ అని, నర్సింగ్ స్టాఫ్ కూడా వైద్యులు కు పూర్తిగా సహకరించి, వారు చేయవలసిన భాద్యతను సక్రమంగా నిర్వహించి, హాస్పిటల్ కు వచ్చిన గర్భవతులకు నాణ్యమైన సేవలతో పాటు, నవ్వుతూ పలకరించి, వారి బాధలను తొలగించి, సంతృప్తితో తల్లి బిడ్డలను ఆరోగ్యంగా వారి ఇంటికి పంపడం మన అందరి బాధ్యత అని, అడిషనల్ డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, విజయవాడ వారి ఆదేశాలును మనమందరం పాటించి మన హాస్పిటల్ పెర్ఫార్మన్స్ ను అన్ని విభాలలో వంద శాతం తీసుకురావాలని, పెండింగ్ వున్న డేటా ను యాప్ ద్వారా 3 రోజులలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. డా. రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ వైద్యులు అత్యవసరమైన సేవలులో వున్నపుడు, స్టాఫ్ నర్స్ లు డాక్టర్స్ సూచనల మేరకు పేషెంట్స్ /మదర్స్ డిటైల్స్ ను యాప్ లో వారికీ కేటాయించిన సమయంలో, అలాగే 3 షిఫ్ట్ లో పని చేసే సిబ్బంది కూడా వారి సమయంలో వారు అప్డేట్ చేయాల్సి ఉందని, యాప్ ద్వారా మాత్రమే వివరాలు నమోదు చేయాలని తెలియచేశారు. తద్వారాఈ హాస్పిటల్ యాప్ ద్వారా ఆన్లైన్ డేటా ట్రైనింగ్ ఇచ్చారు. హిస్పిటల్ ను పరిశుభ్రత తో పాటు, డాక్టర్స్ వార్డ్లో పేషెంట్స్ చూడడానికి వచ్చినపుడు సిస్టర్స్, హెడ్ సిస్టర్స్ రౌండ్స్ లో ఫాలో అయి వైద్యులు సూచించిన విషయాలును, పనిని వెంటనే నిర్వహించే విధంగా, గర్భవతులు, బాలిశీతలు, తల్లులు కు సేవలు అందే విధంగా నర్సింగ్ సూపరింటెండెంట్ చర్యులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు డేటా వివరాలను హాస్పిటల్ డాక్టర్స్, నర్సస్ గ్రూపులో యూనిట్ వైజ్ సాయంత్రం 4 గంటలలోపు పెట్టాలని, ఈ విషయాలు అందరికి తెలిసి, తక్కువ చేసిన వారి విషయాలు వెంటనే కనుకొని చర్యలు చుపట్ట వచ్చని తెలిపారు.

## తమిళనాడు డైయింగ్ యూనిట్లను వెంటనే తరలించాలని డిమాండ్

### నగరి పర్యావరణ పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో మహాధర్నా

ప్రజాభూమిప్రతినిధి - నగరి




జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉందా? లేదా? మాకు రోగాలు వస్తున్నా చోద్యం చూస్తూ ఉంటారా అంటూ విషపూరిత రసాయన నీటికి వ్యతిరేఖంగా జనాగ్రహం కట్టలు తెంచుకుంది. సోమవారం నగరి పర్యావరణ పరిరక్షణ సేవా సమితి, లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్, ఏఐఏఎంఎఫ్ జస్టిస్ ఫోరమ్‌తో కలసి నగరి ప్రజలు విషం నీళ్లు వద్దు.. మంచి నీళ్లు ఇవ్వండంటూ ఉద్యమించారు. టవర్‌క్లాక్ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నినాధాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా షామియానా వేసి భీష్మించుకు కూర్చున్నారు. తమిళనాడు డైయింగ్ యూనిట్లను వెంటనే తరలించాలని, విషపూరిత రసాయనాలు పూర్తి స్థాయిలో నిరోధించాలని, కాలువల్లో, చెరువుల్లో, నదిలో పారుతున్న రసాయనాలకు అడ్డుకట్ట వేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నగరి పర్యావరణ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ విషపూరిత రసాయన రంగునీటి కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలకు గురౌతున్నారన్నారు. భూగర్భ జలాలు కలుషితమై తాగడానికే కాకుండా స్నానానికి, వంటకు కూడా పనికిరాని స్థితిలో మారిందన్నారు. 16 భారీ డైయింగ్ యూనిట్లు లక్షల లీటర్ల నీటిని భూమినుంచి తీసి కలుషితం చేసి వదలిపెడుతోందన్నారు. ఈ డైయింగ్ యూనిట్లు మాత్రమే వినియోగించే నీరు నగరి, నింద్ర, విజయపురం మండలాలు మొత్తం వినియోగించే నీటితో సమానమన్నారు. ఇంతటి విషపూరిత నీరు కాలువల్లో, చెరువుల్లో, నదుల్లో ప్రవహిస్తుంటే అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ తమిళనాడులో నిషేధించిన డైయింగ్ యూనిట్లు నగరిలో మూసివుంచిన డైయింగ్ యూనిట్లను చాపకింద నీరులా ఆక్రమించి విషపూరిత రసాయనాలను విడుదలచేస్తోందన్నారు. తమిళనాడులో వస్త్ర ఉత్పత్తి చేసుకునే వారు నగరిని వ్యర్థనీరు వదలడానికి వాడుకుంటున్నారన్నారు. వారిని నగరి నుంచి తరిమికొట్టాలన్నారు. పర్యావరణం ఇంత కలుషితమౌతున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. అసలు ఆ విభాగం జిల్లాలో ఉందా, లేదా అన్న సందేహం కలుగుతోందన్నారు. కౌన్సిలర్ దయానిధి మాట్లాడుతూ రసాయన నీటి సమస్యలో ఇప్పటికే నగరి ప్రజలు కిడ్నీ సమస్య, క్యాన్సర్, చర్మవ్యాధులు, నరాల బలహీనత సమస్యతో సతమతమౌతున్నారన్నారు. మరో ఉద్దానంలాగో, తురకపాళెంలాగో నగరి మారకముందే అధికారులు స్పందించాలన్నారు. వైద్యులు రామచంద్రన్, హరీష్ మాట్లాడుతూ మానవ శరీరంలో 70 శాతం నీరే ఉంటుందని ఆ నీరు కలుషితంగా వాడితే ఆరోగ్య సమస్యలు తప్పదన్నారు. జీర్ణ వ్యవస్థతో పాటు శరీర భాగాలన్నింటికీ సమస్య వస్తుందన్నారు. మహాధర్నా అనంతరం నిరసనకారులు మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీస్తుళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సమితీ నేతలు వెంకటేశ్, మునికృష్ణ, సుబ్రమణ్యం, తిరుమలరెడ్డి, ఇంద్రయ్య, రిటైర్డ్ డీవైఈవో ప్రభాకర్‌రాజు, డాక్టర్ ఆంబ్రోస్ విల్సన్, జగన్నాథం, చిరంజీవిరెడ్డి, బాబు, ఎ.మోహన్, మహిళా సంఘాలు, లయన్స్‌క్లబ్, వాకర్స్ అసోసియేషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఆరూరులో త్రాగునీటి కోసం పోరాటం

### -పండుగల తరుణంలో చెరువులో పాత్రలు కడుక్కోవాల్సిన దుస్థితి

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామం మూడు నెలలుగా త్రాగునీటి కోసం మహిళలు పడుతున్న కష్టాలు. ఇప్పుడు పండుగల తరుణంలో మరింత తీవ్రతరం అయ్యాయి. గ్రామంలోని పైప్‌లైన్ ద్వారా నీరు రాకపోవడంతో, మహిళలు ప్రతిరోజూ రెండు కిలోమీటర్లు నడిచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి.మాకు ఇదేం కర్మ అని వాపోతున్న మహిళలు నూతన సంవత్సరం వేళ గృహపనులు, పాత్రల శుభ్రత కోసం కనీసం నీరు అందకపోవడంతో,గ్రామస్తులు చెరువులో పాత్రలు కడుక్కోవాల్సి వచ్చింది.సచివాలయం కూత వేటు దూరంలో ఉండి కూడా నీటి సమస్యను పట్టించుకోకపోవడం గమనార్హం అని మహిళలు మండిపడ్డారు.మహిళలు అధిక సంఖ్యలో సచివాలయానికి వెళ్లి సమస్యను తెలియజేసినా, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మేము కూలీ పనులకు వెళ్లాలి,కానీ నీటి సమస్య వల్ల పనికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ సమస్యను పట్టించుకునే అధికారులు ఎవరు అని మహిళలు ప్రశ్నించారు. ఎంపీడీవో జోక్యం కానీ పరిష్కారం ఇంకా దూరం.మహిళలు సమస్యను చిట్టమూరు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు దగ్గరకు తీసుకెళ్లగా, ఆయన పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించమని ఆదేశించారు.కానీ ఆరూరు పంచాయతీ కార్యదర్శి సోమవారం మీ త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పినా, సమస్య దగ్గరికి వెళ్లి చూడకపోవడం పట్ల మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈరోజు మీటింగ్ ఉంది, రేపు చూద్దాం అనే మాటలతో మూడు నెలలుగా కాలయాపన చేస్తున్నారని మహిళలు సూటిగా ప్రశ్నించారు. ఇవే కాకుండా గ్రామంలో కనీసం వీధిలైట్లు పండుగ తరుణంలో కూడా చీకటి అరణ్యంలో ఉండాల్సిన పరిస్థితిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరు మూడు నెలలుగా ఇదే మాటలు ఇదే నిర్లక్ష్యం ఇకనైనా త్రాగునీటి సమస్యను పరిష్కరించండి అని మహిళలు అధికారులను వేడుకుంటున్నారు.పండుగల తరుణంలో కూడా నీటి కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం గ్రామస్తులలో తీవ్ర ఆవేదనను రేపుతోంది.

## మీ భూమి మీ హక్కు.. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

### విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - కోట మండలం బిసి సెల్ అధ్యక్షలు పురిని.శ్రీనివాసులు

### ముఖ్య అతిథిలుగా పాల్గొన్న తెదేపా కోట మండలం బిసి అధ్యక్షలు పురిని.శ్రీనివాసులు, తిన్నెలపూడి గ్రామ కమిటీ అధ్యక్షలు కట్టా.జనార్దన్

ప్రజాభూమి ప్రతినిధి - కోట






తిరుపతి జిల్లా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీలోని లక్ష్మక్కకండ్రిగా గ్రామంలో కోట మండలం డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జునరావు, మరియు కోట మండలం బీసీ సెల్ అధ్యక్షలు పురిని.శ్రీనివాసులు తిన్నెలపూడి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షలు కట్టా.జనార్ధన్ ఆధ్వర్యంలో రిసర్వే పూర్తయిన గ్రామాలకు పట్టాదారు పాసు పుస్తకాలను స్థానిక నాయకులు చేతుల మీదుగా లక్ష్మక్కకండ్రిగా గ్రామం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట మండలం బీసీ సెల్ అధ్యక్షలు పురిని.శ్రీనివాసులు మరియు డిప్యూటీ తాసిల్దార్ లు మాట్లాడుతూ..సర్వే పూర్తయిన గ్రామాలలోని ప్రతి ఒక్క రైతుకు రాజ ముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు ప్రతి రైతుకు ఇవ్వడం జరుగుతుందని రీ సర్వేలో ఏమైనా తప్పులు తడకలు ఉన్నట్లయితే సరి చేసుకోవచ్చుని ప్రతి ఒక రైతు సంతోషంగా ఉండటమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని తెలిపారు. తిన్నెలపూడి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షలు కట్టా.జనార్ధన్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సరే నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవంతో అటు అభివృద్ధి, ఇటు సంక్షమ, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీలో 102 పుస్తకాలు మంజూరవుగా..అందులో 90 పాస్ పుస్తకాలు రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జున్, ఆర్ ఐ ప్రసాద్, తిన్నెలపూడి వీఆర్వో ఏడుకొండలు, మరియు తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు...

## పెళ్ళాకూరులో ఆదిలక్ష్మ అధ్యాయం ఆరంభం....

### ప్రజలలో లా అండ్ ఆర్డర్ మీద ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలవగలరా.....?

### ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించగలరా.....?

### నాయకుల ప్రలోభాలను పక్కనపెట్టి న్యాయం వైపు నిలబడగలరా....?

ప్రజాభూమిప్రతినిధి(సుధాకర్) - నాయుడుపేట



తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలానికి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా, సోమవారం దారం ఆదిలక్ష్మ బాధ్యతలు చేపట్టారు.గతంలో నాయుడుపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఆదిలక్ష్మ బదిలీ ద్వారా పెళ్లకూరు మండలానికి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.పెళ్లకూరు మండలం ప్రజలు పోలీసు వ్యవస్థ తమకు అండగా నిలబడి రక్షణ కల్పిస్తుందని నమ్మి పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదులు చేస్తూ ఉంటారు.నమ్మి వచ్చిన ప్రజలకు న్యాయవిచారణ చేసి ఆదిలక్ష్మ రక్షణగా నిలబడగలరా. మండలంలోని అక్రమార్కుల పాలిట ఆదిలక్ష్మ, అపర శక్తిగా అవతారం దాల్చగలరా.... నాయకుల ప్రలోభాలను పక్కనపెట్టి... చట్టం ఏ ఒక్కరికి చుట్టం కాదని న్యాయం వైపు నిలబడగలరా.? మండలంలోని ప్రజలు పోలీస్ వ్యవస్థ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేక ఆదిలక్ష్మ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటారా. ఏమో...! ఏం జరుగుతుందో... కాలమే సమాధానం చెబుతుంది... అంటున్నారు మేధావులు. పెళ్లకూరు మండలంలో పనిచేస్తున్న ఎస్సై నాగరాజును చిట్టమూరు మండలానికి బదిలీ చేశారు. చిట్టమూరు మండలంలో పనిచేసే చిన్న బలరామయ్యను విఆర్ కు బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## పేద గిరిజన మహిళలకు దుస్తులు పంపిణీ

### -సన్నారెడ్డి సరసమ్మ వారసులు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలంలోని కొండూరు పంచాయతీ గిరిజన కాలనీలో సోమవారం సన్నారెడ్డి సరసమ్మ మనవల్లు,మనవరాలు,కుటుంబ సభ్యుల దాతృత్వంతో గిరిజన మహిళలకు చీరలు బట్టలు పంపిణీ చేశారు.కొండూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త,వైసీపీ నాయకులు సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి,సన్నారెడ్డి రామచంద్రారెడ్డి,సన్నారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ల తల్లి స్వర్గీయ సన్నారెడ్డి సరసమ్మ ఐదో వర్ధంతి పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం 200 మంది పేద గిరిజన మహిళలకు చీరలు, బట్టలు పంచిపెట్టారు , అనంతరం జ్ఞాపకార్ధ కార్యక్రమనికి వచిని వారికి తేనీటి విందు ఇచ్చారు.ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు చంద్రభూషణ్ రెడ్డి మాట్లాడుతూ మా తల్లి గారైన సరసమ్మ ఐదో వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకొని అమ్మగారు జ్ఞాపకార్ధంగా పలు కార్యక్రమాలు చేయడం జరిగింది అని తెలియజేసారు.

## మా కోరికలు న్యాయమైనవి: రిలే నిరాహార దీక్ష వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ పిలుపుమేరకు తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ పరిధిలోని వెంకటగిరి, లాలాపేట, యాతలూరు, లింగసముద్రం, ఆల్తూరుపాడు, మోపూరు, గొల్లపల్లి, మాధవయ్య పాలెం, దగ్గోలు, డక్కిలి, యాచవారం, నిడిగల్లు, బైరవరం , కుందాం, మోపూరు పి ఎస్ సి ఎస్ వారు యొక్క డిమాండ్స్ పై రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సహకార సంఘాల నెల్లూరు జిల్లా ఉద్యోగుల యూనియన్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ జీ.ఓ.నెం.36 వెంటనే అమలుపరిచి, 2019, 2024 తాలుకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలి.సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి.ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా ను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరిని పర్మెనెంట్ చేసి, వారికి కూడ హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలి. అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు పద్దుల నందు ఉంచడం జరిగింది. ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయ్యాలి.ఈ కార్యక్రమంలో జి .వెంకటేశ్వర్లు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, ఎన్ ప్రతాప్ జిల్లా ఆర్గనైజర్, బ్రాంచ్ ఆర్గనైజర్ సిద్దేశ్ యాదవ్ మరియు 15 సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండ అడవుల్లో మళ్లీ వినిపించిన గొడ్డలి మోత..!

ప్రజా భూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్ న్



తిరుపతి జిల్లా వెంకటగిరి అటవీ క్షత్ర అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే. బుజ్జిబాబు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిఆర్ఓ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఒకటో తారీకు నుండి వెలకొండ అటవి పరిధిలోని దేవులపల్లి నుండి కుర్జా గుంట వరకు పటిష్టమైన గస్తి నిర్వహించి ఉండగా నాలుగో తేదీ రాత్రి 7:30 సమయంలో సిసి కండ్రిగ గ్రామ సమీపంలోని మూత గుంట ప్రదేశంలో ఆరుగురు వ్యక్తులు ఎర్రచందనం చెట్లను నరుకుతూ అధికారులకు తారసపడ్డారు వారిలో నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3 ఎర్రచందనం ముద్దలు,1 దుశీగ స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు వారికోసం గాయంపు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈగస్తీలో డిఆర్ఓ దక్కిలి సౌత్ సెక్షన్ వరప్రసాద్. వెంకటగిరి డిఆర్ఓ ఎస్ విజయ్ కుమార్. బీట్ ఆఫీసర్లు ఎం రాంబాబు. సందీప్. రహమతుల్లా. పెంచలయ్య. రవి. మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
మంగళవారం 06 జనవరి 2025

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్

## - జి రామ్ జి గా మార్పు చేసిన పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్:
వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) విబి-జి రామ్ జి బిల్లు 2025. వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) - విబి-జి రామ్ జి-బిల్, 2025 కు సంబంధించిన పోస్టర్లు మరియు పాంప్లెట్స్‌ను డి ఆర్ డి ఏ పిడి శ్రీనివాస్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. విబి-జి రామ్ జి బిల్లు, 2025 ఎంజిఎన్ఆర్ఈజిఏ స్థానంలో అధిక పని హామీలు, పరిమిత నిధులు, కాలానుగుణ విరామాలు, సాంకేతికతతో నడిచే పర్యవేక్షణను ప్రతిపాదిస్తుంది, ఇది సమ్మిళ్ళ మరియు ఆర్థిక ఆందోళనలను పెంచుతుంది. వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) - విబి-జి రామ్ జి-బిల్, 2025, ఎంజిఎన్ఆర్ఈజిఏ, 2005 స్థానంలో భారతదేశ రెండు దశాబ్దాల నాటి గ్రామీణ ఉపాధి వ్యవస్థను సమూలంగా మార్చాలని ప్రతిపాదిస్తుంది. గ్రామీణ ఉద్యోగాలు మరియు జీవనోపాధికి ఆధునీకరించిన చట్రంగా ఉ ంచబడినప్పటికీ, ఈ బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక మరియు పరిపాలనా భారాన్ని గణనీయంగా పెంచుతుందని విమర్శకులు వాదిస్తున్నారు, దీని సాధ్యాసాధ్యాలు మరియు సమాఖ్య చిక్కులపై ఆందోళనలను లేవనెత్తుతున్నారు. విబి-జి రామ్ జి-బిల్ బిల్లు ద్వారా ప్రతిపాదించబడిన కీలక మార్పులు వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 ఎంజిఎన్ఆర్ఈజిఏ, 2005ని భర్తీ చేయడం ద్వారా భారతదేశ గ్రామీణ ఉపాధి హామీ యొక్క ప్రాథమిక పునర్నిర్మాణాన్ని ప్రతిపాదించింది. సంబంధిత విభాగాలు మరియు నిబంధనలతో సహా ఐదు అత్యంత పర్యవసానమైన చట్టబద్ధమైన మార్పులు క్రింద ఇవ్వబడ్డాయి. హామీ ఇచ్చిన ఉపాధి దినాల విస్తరణ ఉ సెక్షన్ 3(1), విబి-జి రామ్ జి-బిల్ బిల్లు ఎ సెక్షన్ 3(1), ఎంజిఎన్ఆర్ఈజిఏ చట్టం ఈ బిల్లు గ్రామీణ కుటుంబానికి ప్రతి ఆర్థిక సంవత్సరానికి 125 రోజుల వేతన ఉపాధిని హామీ ఇస్తుంది, ఇది ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద c100 రోజులకు తక్కువ కాదు. ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద, చట్టపరమైన సౌలభ్యం ఉన్నప్పటికీ, ఎన్ఆర్ఈజిఏ సాఫ్ట్‌వేర్ పరిమితుల కారణంగా 100 రోజులు వాస్తవ సీలింగ్‌గా మారాయి. ఎంజిఎన్ఆర్ఈజిఏ సెక్షన్ 3(4) కింద అనుమతించబడిన ప్రస్తుత నిబంధనలు: కరువు లేదా విపత్తు-నోటిఫై చేయబడిన ప్రాంతాలలో అదనంగా 50 రోజులు. అటవీ ప్రాంతాలలోని కొన్ని షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు 150 రోజులు. ప్రత్యేక పరిస్థితుల వల్ల కలిగే మినహాయింపు కాకుండా, విబి-జి రామ్ జి-బిల్ 125 రోజులను ప్రామాణిక చట్టబద్ధమైన అర్హతగా చేస్తుంది. కేంద్రఉరాష్ట్ర నిధుల సరళిలో మార్పు ఉ సెక్షన్ 22(2), విబి-జి రామ్ జి-బిల్ రి నైపుణ్యం లేని వేతన ఖర్చులను కేంద్రం 100% చెల్లించిన ఎంజిఎన్ఆర్ఈజిఏ నుండి ఒక పెద్ద నిష్క్రమణ. విబి-జి రామ్ జి కింద ప్రతిపాదిత ఖర్చు-భాగస్వామ్యం: ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలు మరియు శాసనసభ కలిగిన కేంద్రపాలిత ప్రాంతాలకు (ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ ఉ కాశ్మీర్) 90:10 (కేంద్రం: రాష్ట్రం). శాసనసభ ఉన్న అన్ని ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు 60:40. శాసనసభ లేని యుటి లకు 100% కేంద్ర నిధులు. ఇది రాష్ట్రాలకు ప్రత్యక్ష వేతన బాధ్యతను బదిలీ చేస్తుంది, వారి ఆర్థిక బాధ్యతను గణనీయంగా పెంచుతుంది. ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద, రాష్ట్రాలు ప్రధానంగా వీటికి మాత్రమే బాధ్యత వహిస్తాయి:

**నిరుద్యోగ భృతి** :వస్తు ఖర్చులలో పంతు రాష్ట్ర స్థాయి పరిపాలనా ఖర్చులు కార్మిక బడ్జెట్లను సాధారణ కేటాయింపు భర్తీ చేస్తుంది. సెక్షన్లు 4(5) ఉ 4(6), విబి-జి రామ్ జి బిల్లు సెక్షన్ 4(5): కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్య పారామితుల ఆధారంగా రాష్ట్రాల వారీగా నియమబద్ధ కేటాయింపులను నిర్ణయిస్తుంది. సాధారణ కేటాయింపు అనేది ఒక వ్యవస్థ, దీనిలో కేంద్ర అధికారం రాష్ట్రాలు/ప్రాంతాలకు నిధులు లేదా వనరులు పంపిణీ కోసం డిమాండ్-ఆధారిత నమూనాల నుండి మారుతూ స్థిరమైన, సూత్రప్రాయ పరిమితులను (నిబంధనలు) నిర్దేశిస్తుంది. సెక్షన్ 4(6): ఈ కేటాయింపును మించిన ఏదైనా ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. c సాధారణ కేటాయింపు అనేది ఒక రాష్ట్రానికి కేంద్ర నిధుల కేటాయింపుగా నిర్వచించబడింది. ఇది ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద కార్మిక బడ్జెట్ యంత్రాంగాన్ని భర్తీ చేస్తుంది, ఇక్కడ: జనవరి 31 నాటికి రాష్ట్రాలు వార్షిక పని ప్రణాళికలు మరియు కార్మిక బడ్జెట్లను సమర్పించాయి. నిధులు డిమాండ్ ఆధారితంగా మరియు అపరిమితంగా ఉండేవి. హక్కుల ఆధారిత, డిమాండ్ ఆధారిత పథకాన్ని బడ్జెట్ పరిమితి కలిగిన, సరఫరా ఆధారిత కార్యక్రమంగా సమర్థవంతంగా మారుస్తుంది.

వ్యవసాయ సీజన్లలో గరిష్ట సమయంలో చట్టబద్ధమైన విరామం ఉ సెక్షన్ 6(1) - సెక్షన్ 6(2), విబి-జి రామ్ జి బిల్లు సెక్షన్ 6(1): నోటిఫై చేయబడిన పీక్ వ్యవసాయ సీజన్లలో ఎటువంటి పనిని ప్రారంభించకూడదు లేదా అమలు చేయకూడదు. సెక్షన్ 6(2): రాష్ట్రాలు ప్రతి ఆర్థిక సంవత్సరానికి 60 రోజుల వ్యవధిని ముందుగా తెలియజేయాలి, అవి విత్తనాలు మరియు కోతలను కవర్ చేస్తాయి. నోటిఫికేషన్లు వీటి ఆధారంగా మారవచ్చు: జిల్లాలు, బ్లాక్స్, గ్రామ పంచాయతీలు, వ్యవసాయ-వాతావరణ మండలాలు మరియు స్థానిక పంటల నమూనాలు అన్ని ప్రణాళిక మరియు అమలు అధికారులు ఈ కాలాల వెలుపల మాత్రమే పనులు జరిగేలా చూసుకోవడానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉంటారు. వ్యవసాయ కార్మికుల కొరతను పరిష్కరిస్తూనే, ఇది 125 రోజుల హామీని సాధించడానికి ప్రభావవంతమైన విండోను తగ్గిస్తుంది. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు ఉ జాతీయ మౌలిక సదుపాయాల స్టాక్ షెడ్యూల్ , విబి-జి రామ్ జి బిల్లు అన్ని పనులు వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల నుండి ఉద్భవించాలి,

**ఏకీకృతం చేయాలి:** గ్రామ పంచాయతీ బ్లాక్ జిల్లా రాష్ట్రం వీటిని జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా, వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ మౌలిక సదుపాయాల స్టాక్‌లో కలుపుతారు. స్టాక్ నాలుగు నేపథ్య డొమైన్‌లను కవర్ చేస్తుంది. నీటి భద్రత (నీటి సంబంధిత పనులు) గ్రామీణ మౌలిక సదుపాయాలు జీవనోపాధి సంబంధిత మౌలిక సదుపాయాలు తీవ్ర వాతావరణ ఉపశమన పనులు ప్రణాళికలు ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌తో అనుసంధానం చబడతాయి, ఇది ప్రాదేశిక ఆప్టిమైజేషన్ మరియు అంతర్-విభాగ కలయికను అనుమతిస్తుంది. ఎంజిఎన్ఆర్ఈజిఏ ప్రతిపాదిత సమగ్ర పరిశీలన వెనుక గల హేతుబద్ధత 2005లో అమలులోకి వచ్చిన ఎంజిఎన్ఆర్ఈజిఏ, ప్రస్తుత గ్రామీణ వాస్తవాలను ప్రతిబింబించడం దున, దీనికి సవరణ అవసరమని ప్రభుత్వం వాదిస్తోంది. తగ్గుతున్న పేదరిక స్థాయిలు మరియు విస్తరించిన డిజిటల్ యాక్సెస్‌తో , ఈ పథకం నిధుల దుర్వినియోగం, బలహీనమైన పర్యవేక్షణ మరియు తక్కువ -నాణ్యత గల ఆస్తుల సృష్టి వంటి నిర్మాణాత్మక సమస్యలను ఎదుర్కొంటోంది. 2024ఉ25 ఆర్థిక సంవత్సరంలో, దుర్వినియోగం 193.67 కోట్లుగా ఉంది, అయితే 7.61% కుటుంబాలు మాత్రమే 100 రోజుల పూర్తి పనిని పూర్తి చేశాయి. ప్రతిపాదిత విబి-జి రామ్ జి ఫ్రేమ్‌వర్క్ ఈ విచ్ఛిన్నమైన విధానాన్ని మరింత దృష్టి కేంద్రీకరించిన, జవాబుదారీతనం కలిగిన మరియు సాంకేతికత ఆధారిత గ్రామీణ ఉపాధి వ్యవస్థతో భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై విబి-జి రామ్ జి యొక్క అంచనా ప్రభావం కొత్త చట్టం గ్రామీణ ఉపాధి, ఆదాయాలు మరియు మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం వాదిస్తుంది. నీటి సంబంధిత పనులు, గ్రామీణ రోడ్లు, మార్కెట్లు మరియు వాతావరణ-నిరోధక ఆస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, ఈ పథకం వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం మరియు దుర్బలత్వాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటలైజ్డ్ ప్లానింగ్, చెల్లింపులు మరియు పర్యవేక్షణ సామర్థ్యం, పారదర్శకత మరియు డెలివరీని మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. రైతులకు దీని అర్థం ఏమిటి రైతులు అనేక విధాలుగా ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు: రాష్ట్రాలు ప్రజా పనులను 60 రోజుల వరకు నిలిపివేయవచ్చు కాబట్టి, విత్తనాలు విత్తడం మరియు కోత సమయంలో మెరుగైన కార్మిక లభ్యత. కీలకమైన వ్యవసాయ రుతువులలో తక్కువ వేతన ద్రవ్యోల్బణం. మెరుగైన నీరు మరియు నీటిపారుదల మౌలిక సదుపాయాలు, వ్యవసాయ స్థితిస్థాపకతను పెంచడం. గ్రామీణ కనెక్టివిటీ మరియు నిల్వ సౌకర్యాలను మెరుగుపరచడం, పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడం. గ్రామీణ కార్మికులకు లాభాలు కార్మికుల కోసం, ప్రభుత్వం ఈ క్రింది అంశాలను హైలైట్ చేస్తుంది: హామీ ఇచ్చిన ఉపాధి దినాలలో 25% పెరుగుదల (100 క బదులుగా 125 రోజులు). డిజిటల్ వేతన చెల్లింపులు మరియు ఆధార్ ఆధారిత ధృవీకరణ, జాప్యాలు మరియు వేతన దొంగతనాన్ని తగ్గించడం. పని కల్పించకపోతే తప్పనిసరి నిరుద్యోగ భృతి. రోడ్లు మరియు నీటి వ్యవస్థల వంటి మన్నికైన సమాజ ఆస్తుల సృష్టి. పంచాయతీ నేతృత్వంలోని ప్రణాళిక ద్వారా ఊహించదగిన ఉ ద్యోగ లభ్యత. బలమైన జవాబుదారీతనం మరియు పర్యవేక్షణ గల బలహీనంగా పనిచేస్తున్న పథకం, దీనిని బిల్లు బలమైన జవాబుదారీ విధానాలను పరిచయం చేస్తుంది: ఆధారిత మోసం గుర్తింపు వ్యవస్థల పనులపై గిపిఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ పథకం డేటా యొక్క వారపు బహిరంగ బహిర్గతం గ్రామ పంచాయతీ స్థాయిలో సంవత్సరానికి రెండుసార్లు సామాజిక తనిఖీలు పర్యవేక్షణ కోసం కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీలు పర్యవేక్షిస్తారు. ఈ మార్పును అందరు గమనించగలరని తెలిపారు.

# శెట్టిపల్లి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదిస్తాం

## -సిపిఎం ప్రతినిధి బృందానికి ఆర్డీవో హామీ



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్:
తిరుపతి నగర పరిధిలో ఏర్పాటు చేయనున్న శెట్టిపల్లి లేఔట్ లో పలు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఆయన స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నిర్దిష్ట కాల పరిమితుల్లో లేఅవుట్‌ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. ఆధునిక కాలంలో రోడ్లు వెడల్పు కనీసం 40 అడుగులకు తగ్గ ఉండాలని కోరారు లేఔట్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెలుగు గంగ నీటి సౌకర్యం అండర్ గ్రౌండ్ గ్యాస్ ఎలక్ట్రిసిటీ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. పార్కు స్కూలు గ్రౌండ్ ఎలక్ట్రికల్ క్రిమిసన్ స్మశానం ఏర్పాటు చేయాలని కోరారు. ఒకరు పేరుతో ఉన్న ప్లాట్ లన్ని ఒకే దగ్గర వచ్చేటట్లు చేయడం ఉపయోగకరంగా ఉం టుందని కోరారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఎం నాయకులు ఎం నరేంద్ర ఎస్ రెడ్డప్ప కేఆర్ సుబ్రహ్మణ్యం ఎస్ ఎ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నారాయణ పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాసా ప్రాజెక్ట్‌కు గతంలో శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులకు నారాయణ పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు మరియు స్థానిక పీఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లోకేష్ రెడ్డి నాసా కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో అంతరిక్షంలో నివసించే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అందుకు సంబంధించిన పరిస్థితుల పై విద్యార్థులు ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకోవాలని అన్నారు. డాక్టర్ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రసాంకేతిక రంగంలో థమస్ ఎడిసన్ చేసిన సేవలను గుర్తు చేస్తూ..నిరంతర పరిశోధనతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఐ కిరణ్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, డీన్ కేదర్, నాసా ఇన్‌చార్జ్ పావని, రాజేశ్వరి, ఏ.ఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం మాటిచ్చింది కరెంట్ ఛార్జీలు తగ్గించింది



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి
తిరుపతి ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఏపీజీ మరియు బిసి చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు.సుగుణమ్మ మాట్లాడుతూ..దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం లోట్టు బడ్జెట్ లో ఉన్న ఎన్నికలవేళ ఇచ్చిన మాట ప్రకారం పేదలకు అని సంక్షేమ పథకాలను ఇస్తున్నామని తెలియజేశారు. ఒక నిజమే విజనరీ నాయకుడు ఆయన చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు చెప్పింది చెప్పినట్లు చేస్తున్నారు. అందులో భాగమే ఈ కరెంటు చార్జీల తగ్గింపు అని చెప్పారు. గత ప్రభుత్వంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమంలో అనేక సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచను అని ఉన్న చార్జీలు తగ్గిస్తానని మాట చెప్పిన ప్రకారం తగ్గించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దంపూరి.భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, రుద్రకోటి.సదాశివమ్, ఊట్ల సురేంద్ర, మునిశేఖర్ రాయల్, వెంకటేష్, రేవతి, అనిత, సూర్య కుమారి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

# కొత్తమారి కుప్పం గిరిజనులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజు ఆధ్వర్యంలో ధర్నా





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:
సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు మండలం కొత్త మారి కుప్పంలో ఏళ్ల తరబడి నివసి స్తున్న గిరిజనులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గిరిజనులు ధర్నా చేయడం జరిగింది. ఈ సం దర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆభాకం చిన్ని రాజు మాట్లాడుతూ అనేకమార్లు సత్యవేడు తాసిల్దారు ఆఫీస్ వద్ద ధర్నాలు చేసి అర్జీలు సమర్పించిన ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కాలేదు. అయితే అదే రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 284 నుండి 350 వరకు వందలాది ఎకరాల భూములను స్థానిక ఇతరులు అనర్హులు కోటీశ్వరులు రాజకీయ పలుకుబడి కలిగిన పెత్తందారులు తగలం చెట్ల నాటుకొని గోడలు గట్టి ఫెన్సింగ్ వేసుకున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని అదే నిరుపేద గిరిజనులు ఇళ్ల స్థలాలు అడిగితే ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు మూడు సెంట్లు స్థలం ఇవ్వడానికి నెల తరబడి తమ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఇది అన్యాయమని చిన్ని రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మారి కుప్పంలోని రెవెన్యూ గ్రామంలో రీసర్వే నిర్వహించి అనర్హులు స్వాధీనపరచుకున్న భూములను పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి ఈ పద్ధతి మానుకోవాలని లేకుంటే ఛ ట్ట ప్రకారం వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని చిన్నిరాజు హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు వెంటనే కల్పించుకొని నిరుపేద గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తద్వారా గ్రామంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూడాలని ఆయన కోరారు గిరిజనులకు ఇళ్ల స్థలాల సమస్యను యుద్ధ ప్రాతిపదికపై పరిష్కారం చేయాలని లేని పక్షంలో సత్య వేడు తహసీల్దారు ఆఫీస్ వద్ద రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి ధనుంజయ శెట్టి ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు చంద్ర స్థానిక గిరిజన నాయకులు స్వప్న, పాపయ్య గిరిజనులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష!

## -నలుగురు స్మగ్లర్లకు 5 సంవత్సరం జైలు ఉ రూ.3,00,000 లక్షల రూపాయలు జరిమానా



ప్రజాభూమి:యర్రావారిపాలెం
తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఐపీఎస్ పర్యవేక్షణలో చేపట్టిన గట్ ట్రయల్ మానిటరింగ్: వ్యవస్థ విజయవంతమైంది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్‌ఏ ఎడిజె కోర్టు కీలక తీర్పును వెలువరించింది. భీమల శ్రీరాములు 46 సం.లు., తండ్రి బి. గోవిందయ్య , పట్టాభిరామారం గ్రామం, కొట్టాల, చంద్రగిరి మండలం,పెంచి హరి, వయస్సు 36 సం.లు., తండ్రి వెంకటరమయ్య, రామి రెడ్డి పల్లి గ్రామం, చంద్రగిరి మండలం,చుక్కలపాటి ఎర్రయ్య,వయస్సు 30సం.లు.తండ్రి జగ్గయ్య, భోరెడ్డి గారి గ్రామము, చిట్టి చెర్ల, చిన్నగొట్టి గల్లు మండలము. ,కనూరు శివ.వయస్సు 35 సం.లు తండ్రి సిద్ధయ్య చిట్టి చెర్ల, చిన్నగొట్టి గల్లు మండలం,అను స్మగ్లర్ ల కున్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి 5 సంవత్సరాల కారాగారశిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 3,00,000/- (మూడు లక్షల రూపాయలు) జరిమానా. జరిమానా చెల్లించకపోతే అదనంగా 6 నెలల జైలు శిక్ష విధించారు. యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో నమోదైన కేసు (నెం. 07/2018),కోర్టు తీర్పు చట్టాన్ని ఉల్లంఘించే వారికి గుణపాఠం. జిల్లాలో అడవుల సంపదను కాపాడటానికి పోలీసులు దృఢ సంకల్పంతో ఉన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై మా పట్టు కొనసాగుతుందని ఎస్ పి సుబ్బారాయుడు ఐ పి ఎస్ తెలిపారు.ఈ కీలక కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుతమైన కృషి చేసిన, బేతపూడి ప్రసాద్, డీఎస్పీ, చంద్రగిరి (పర్యవేక్షణ) ఏ.అమరనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీ డి. గోపి, అప్పటి ఎస్.ఐ, ఎర్రవారిపాలెం (దర్యాప్తు అధికారి), ఇమ్రాన్ బాషా, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎర్రవారిపాలెం , బి.వి. లోకేష్ ప్రస్తుత ఎస్.ఐ, ఎర్రవారి పాలెం , హరినాథ్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్, డి.దుర్గాప్రసాద్ , కోర్టు కానిస్టేబుల్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వీరి సమిష్టి కృషే ఈ విజయాన్ని అందించింది,c అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసులు అక్రమ రవాణాపై పోరాటాన్ని కొనసాగిస్తారని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు రాయలసీమలో ఏర్పాటు చేయాలి- మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

## రాయలసీమ యువతకు ద్రోహం చేస్తున్నది ముమ్మాటికి నారా చంద్రబాబు నాయుడే



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్ల ఒప్పించి ఆ సంస్థ పెట్టుబడులు వెనకబడిన ప్రాంతమైన రాయలసీమలోనే ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలియజేశా రు. మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు రాయలసీమలోని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలో నిరుద్యోగిత ఎక్కువగా ఉందని దృష్టితో ఆనాటి కాంగ్రెస్ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మన్నవరం ప్రాంతంలో సుమారు ఎనిమిది వేల కోట్ల బెల్ ప్రాజెక్టును స్థాపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2014 ఎన్నికలలో ఓడిపోకున్నట్లయితే నేడు అది సజావుగా సాగింది. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత బెల్ ప్రాజెక్టును నిర్వీర్యం చేసి గుజరాత్‌కు తరలించడం వల్ల యువతకు చాలా నష్టం జరిగిందని తెలిపారు. దుగ్గరాజపట్నం పోర్టును కూడా దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి ఆమోదించారు. కానీ దురదృష్టం శాతం చంద్రబాబు నాయుడు దుగ్గరాజపట్నం పోర్టు వద్దని కేంద్రమంత్రికి లెటర్ రాసిన ఘనత చంద్రబాబుకే దక్కింది. ఇకపైనా బెల్ ప్రాజెక్టు, దుగ్గరాజపట్నం పోర్టును ప్రారంభించాలని తెలిపారు. రాయలసీమలోని రాజంపేట మండలానికి చెందిన మాతృమూర్తికి జన్మించిన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్ల రూ 10 లక్షల కోట్లు పెట్టుబడులు భారత్‌లో పెట్టాలని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీని కలిసి గుజరాత్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మోడీ సూచించినట్లు తెలిపారు. ఇదే సమయంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాకచక్యంగా వ్యవహరించి వెనుకబడిన ఇదే ప్రాంతానికి చెందిన సత్య నాదెండ్ల ద్వారా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావాలని వీలైతే రాయలసీమలోనే ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి దేవస్థానంలో అవినీతి కూడా బాగా పెరిగిపోయిందని సంక్రాంతి తర్వాత దేవస్థానంలో జరిగే అవినీతిపై ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ ఆఫీసుల్లో అధికారులకు మామూలు లేనిదే పని జరగటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బత్తయ్య నాయుడు, కూలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు...

# అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు
అంగన్వాడి కేంద్రం, చియ్యవరం నందు ప్రారంభ బాల్య సంరక్షణ విద్య సి.సి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరు అయిన ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిటి బిడ్డలు(రాలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు, గర్భిణీ స్త్రీలు, 7 నెలల నుంచి 3 సంవత్సరముల బాల, బాలికలు , 3 నుండి 5 సంవత్సరముల బాల, బాలికలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికాహారము మరియు నాణ్యమైన బాల్య సంరక్షణ విద్యని గూర్చి విపులంగా వివరించడం జరిగినది. చియ్యవరం ఆవాస ప్రాంతం లో ఉన్న అందరు బాల్య విద్యార్థులను అంగన్వాడీ కేంద్రం నందు ఖచ్చితంగా చేర్పించాలని తద్వారా ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలు బలోపేతం అవుతాయని, ప్రతి ఒక్కరూ సహకరించాల ని కోరారు. ఈ సందర్భంగా విష్ణు అనే బాలికకి అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రం ఉపాధ్యాయునీలు సుజాత, సుబ్బలక్ష్మి, ఆయా సుజాత, తదితరులు పాల్గొన్నారు...

## వాకాడులో ప్రజాదర్బార్ కి విశేష స్పందన

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు




వాకాడు.... నా గెలుపు కోసం కష్టపడింది నా పేదోలే,వారే నా బలం,నా ధైర్యం పార్టీలకు అతీతంగా పేదవాళ్ళకి న్యాయం చేయాలని గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అధికారులకు సూచించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యుడు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ రూపకర్త మంత్రి నారా లోకేష్ అని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు,మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పేద ప్రజలకు అధికారులు న్యాయం చేయాలని తెలిపారు, ప్రజా దర్బార్లో వచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులు స్పందించాలన్నారు, మండలంలోని ఆయా పంచాయతీలో ఉన్న నాయకులు ఇంటి వద్ద ఉండకుండా ప్రజల కోసం అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యాలయంలో పని చేయించాల్సిన బాధ్యత నాయకులు మీద ఉందన్నారు, పేదోలు పనులు సకాలంలో అధికారులు చేయకపోతే తాను అధికారులను ఏం చేయాలో నాకు బాగా తెలుసు అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేశారని సగర్వంతో మీ ముందు చెప్పుకుంటున్నామన్నారు, మహిళల కోసం ఉచిత బస్సులు తో పాటు మహిళలకు రావలసిన అన్ని సంక్షమ పథకాలు చంద్రబాబు నాయుడు ఇస్తున్నారు అన్నారు, పేదోలకి రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు, గత వైసిపి పాలనలో ఒక సెంటు భూమి ఇచ్చి ఇల్లు కట్టుకోలేని దుస్థితిలో పేదోలు ఉన్నారని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం కూడా మంజూరు చేస్తానన్నారు, మండలంలోని పక్కా గృహాల ఇంటి నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులు గత వైసిపి ప్రభుత్వం లో ఒక్క రూపాయి ఆన్లైన్లో పడి ఆగిపోయిన గృహాలకు త్వరలో బిల్లులు పడతాయని ఎమ్మెల్యే లబ్ధిదారులకు శుభవార్త తెలిపారు, టిడిపి కార్యకర్తలు గురించి వైసిపి నాయకులు రకరకాల ప్రెస్మీట్లో ఇస్తున్నారని ఆధారాలు లేకుండా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు, మండలంలోని అభివృద్ధి జరిగిందంటే టిడిపి పార్టీ హయాంలోనే జరుగుతున్నాయని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.దుగ్గరాజ పట్నం గ్రామంలోని నౌక మరమత్తుల కేంద్రం సుమారు 4వేల కోట్ల రూపాయలతో మంజూర అయిందని ఇండియాలో టాప్ ఫైవ్ లో ఒకటిగా నిలిచిందన్నారు, వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు,వాకాడు మండలం తిరుపతి జిల్లాలోనే కొనసాగడం చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలిపారు అన్నారు, నాయుడుపేట నుండి దుగరాజపట్నం పోర్టు వరకు ఆరు లైన్లతో రోడ్లు తొందరలోనే వస్తాయన్నారు, మండలంలోని పేద ప్రజలందరికీ అధికారులు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ ప్రమీల,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లి ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు లక్ష్మ ప్రసాద్ రెడ్డి, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్,డిప్యూటీ ఎంపీడీవో దేవదానం,ఎంఈఓ లు ఆనంద్ బాబు,నసీం అలీ,పి ఆర్ ఏ ఈ కిరణ్,ఆర్డబ్ల్యూఎస్ సుమాంజలి,ఎండిఓ రెడ్డి నాయక్,విద్యుత్ ఏఈ విజయలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వివిధ శాఖల అధికారులు,వైద్యాధికారి రోహిత్ జేమ్స్,టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, హరీష్ నాయుడు,మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రమీల, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, తిరుమురు శ్రీనివాసరెడ్డి, అన్నమేటి చంద్రయ్య,కోట శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి,ఎంబేటీ పోలయ్య, బిజెపి నాయకుడు అగస్తి మణి,తదితరులు పాల్గొన్నారు.ప్రజా దర్బార్ కార్యాలయం ఆవరణ వద్ద మెడికల్ క్యాంపు జరిగింది.

## ప్రజల పక్షాన నిలిచే పత్రికకు గుర్తింపు.. శ్రీకాళహస్తిలో ప్రజాభూమి క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

- నిజాయితీ జర్నలిజానికి నిదర్శనంగా ప్రజాభూమి
- విభిన్న రాజకీయ నేతలు, సంస్థల ప్రతినిధుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ
- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే ప్రజాభూమి ప్రత్యేకత
- ఒకే వేదికపై అన్ని వర్గాల నేతల హాజరు
- ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ప్రజాభూమి ప్రయాణం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



నిజాయితీతో కూడిన జర్నలిజం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్కు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విశేష ఆదరణ లభించింది. సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఆర్సీ ఇన్చార్జి పెరిమిడి రఘు ఆధ్వర్యంలో ప్రజాభూమి క్యాలెండర్ను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, సంస్థల ప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ చింతా మోహన్ చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ, బాధ్యతాయుత జర్నలిజాన్ని ప్రజాభూమి నిర్వహిస్తోందని ప్రశంసించారు. అలాగే శ్రీకాళహస్తిలోని సుజుకి షోరూంలో షోరూం అధినేత రవి, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య సమక్షంలో అక్కడికి విచ్చేసిన ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్ను ఆవిష్కరించారు. ప్రజల పక్షన నిలిచే వార్తలతో ప్రజాభూమి విశ్వసనీయతను సంపాదించుకుందని వారు పేర్కొన్నారు..ఇక ఎం. మణి చేతుల మీదుగా కూడా ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రికగా ప్రజాభూమి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విభిన్న పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపై ప్రజాభూమి క్యాలెండర్ను ఆవిష్కరించడం, పత్రికకు ప్రజల్లో లభిస్తున్న విశ్వాసానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసమే పని చేస్తున్న ప్రజాభూమి ప్రయాణం మరింత బలపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు రిపోర్టర్ సుధీర్, ఏర్పేడు రిపోర్టర్ యర్రంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి నిల్.... కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఫుల్

### - ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో చంద్రగిరిలో అభివృద్ధికి పరుగులు.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

చంద్రగిరి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వంలోని 19 నెలల పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బ్లూ మీడియాలో వచ్చిన అసత్య కథనాలను టిడిపి నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని 19 నెలల పాలనలో మండలంలో రూ. 10 కోట్ల రూపాయలతో అనుపల్లి రాయలచెరువు, తిరుపతి – పచ్చికాపలం తారు రోడ్డు నిర్మాణం, గుండోడు కణం రోడ్డు, గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మించారన్నారు.



చంద్రగిరి నియోజకవర్గంలో గత పాలకులు అభివృద్ధి విస్మరించడంతో అభివృద్ధిలో పాతికేళ్ళు వెనక్కి వెళ్ళిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను చోరీ చేసి టిడిపి ఖాతాలోకి వేసుకున్నట్లు బ్లూ మీడియాలో అసత్య కథనాలు ప్రచురించడం సిగ్గుచేటని అన్నారు. మండలంలో ఆరు వాటర్ ప్లాంట్లకు (కూనేపల్లి, మోటవారి కండ్రిగ, కుప్పం బాదూరు, బలిజపల్లి, కోదండ రామాపురం, మిట్టూరు హరిజనవాడ ) 29/7/2024 తేదీన ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో రూ. 21 లక్షల రూపాయలు తుడా నిధులు మంజూరయ్యాయని మంజూరు పత్రాలను చూపించారు. రాయల చెరువు కట్టపై చేపల మార్కెట్, బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అవినీతి సొమ్ముతో పుట్టిన ఆ పత్రికకు వాస్తవాలు రాయడం చేతకాదు..... అసత్యాలను అల్లడం వెన్నతో పెట్టిన విద్యేనని విమర్శించారు. ఆధారాలు లేకుండా అసత్య కథనాలు ప్రచురించడం మానుకోవాలని హితవు పలికారు.....లేకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధి, సంక్షమం, ప్రజా సమస్యల పరిష్కారం చూసి ఓర్వలేక అసత్య, నిరాధారమైన బ్లూ మీడియా కథనాలను ప్రచురించడం శోచనీయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సింగల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు కే నరసింహారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు చేకూరి వెంకట ప్రసాద్, బండి విజయ్ కుమార్ రెడ్డి, బండి లీలా ప్రకాష్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారులకు వరంగా మారిన రేషన్ బియ్యం

### -ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న రేషన్ బియ్యం

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు



ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా దారులకు వరంగా మారింది. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని పలు గ్రామాల నుండి సేకరించిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతు గత మూడేళ్లుగా కొనసాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా బియ్యం పేదల నుండి సేకరించి ఆటోల్లో తరలిస్తే అనుమానం వస్తుందని బైకుల ద్వారా తరలించకపోతున్నారు. సోమవారం రావులపాడు గ్రామం నుండి పట్టపగలే రేషన్ బియ్యాన్ని తరలించకపోతున్నారు. అక్రమ వ్యాపారం సజావుగా సాగడానికి ప్రభుత్వపరంగా పలు శాఖ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో యదేచ్ఛగా పెళ్ళకూరు మండలం నుండి ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిపోతోంది. ఇలాంటి అక్రమ వ్యాపారాల పై ఉక్కు పాదం మోపి కట్టడి చేయాల్సిన పోలీస్, రెవెన్యూ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎందుకు పట్టించుకోకపోవడం లేదని పలు విమర్శలు ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక అక్రమ వ్యాపారాలను కట్టడి చేస్తూ.. సూత్రధారులను పట్టుకొని చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజల కోరుకుంటున్నారు...

## ఇష్టారాజ్యంగా ఇసుకసుర్లు ఇసుక దోపిడీ

### -రాత్రి పగలు తేడా లేకుండా తరలింపు

ప్రజాభూమిప్రతినిధి – నగరి





మండలంలోని తెరణి దళితవాడ వద్ద కుశస్థలి నదిలో విచ్చలవిడిగా ఇసుక తరలింపు జరుగుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక దోపిడీ చేస్తున్నారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పథకం అక్రమార్కులకు వరంగా మారిందని స్థానిక యువకులు తెలుపుతున్నారు. ట్రాక్టర్ యజమానులు ఇసుకను డంప్ చేసుకొని సమయం చూసి తమిళనాడుకు తరలించేస్తున్నారన్నారు. పోలీసుల హెచ్చరికలను కూడా వారు పెడచెవినపెడుతున్నారన్నారు. ఇసుక తీయడంతో శ్మశానం కొట్టుకు పోవడంతో కొత్తగా శ్మశాన స్థలం మంజూరు చేశారని అక్కడ కూడా ఇసుకాసురులు తవ్వేస్తున్నారన్నారు. వారిని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. ఉదయం సాయంత్రం పూట మహిళలు కాలకృత్యాలకు వస్తే పనిగట్టుకొని అక్కడే ఇసుకను తీస్తున్నారన్నారు. ఇసుక లోడ్డుతో వెళ్లే ట్రాక్టర్ అధిక వేగంతో వెలుతోందని ఆ మార్గంలో రావాలన్నా ప్రజలు భయపడుతున్నారన్నారు. ఇసుక ఎక్కువగా తీసేస్తుండటంతో తెరణి బ్రిడ్జి కూడా కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన వాళ్లు వచ్చే సమయానికి అదృశ్యమైపోతున్నారని అధికారులు అటు వెళ్లగానే ఇటు వచ్చేసి వారి ప్రతాపం చూపిస్తున్నారన్నారు. ఇసుక తరలింపుకు అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.

## అన్నీ ఉన్న అలసత్వం ఎందుకు? - అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు





తంగేళ్లపాలెం సింగిల్ విండో బ్యాంకు తరపున తొట్టంబేడు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో హెచ్ పి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి గతంలో పెట్రోల్ ట్యాంకర్లను తీసుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల కొన్ని నెలల తరబడి ఆ ట్యాంకర్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరగతిన పూర్తి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని స్థలాన్ని పరిశీలించడం జరిగింది. తంగేళ్లపాలెం సింగిల్ విండో బ్యాంక్ అధికారులను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామస్తులు, అధికారులు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, బాల సుబ్రమణ్యం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు...

## కోటకాడపల్లిపంచాయతీ లో ఏకీకృత కుటుంబసర్వే

ప్రజాభూమి:యర్రావారిపాలెం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన ప్రతికుటుంబానికి సంక్షమ పథకాలు సక్రమంగా అందేలా ఇంటింటికి వెళ్లి కుటుంబసభ్యుల ఆర్థిక, సామాజిక, విద్య ఉద్యోగ వివరాలు సేకరించడం సమగ్ర సర్వే ముఖ్య ఉద్దేశం. ఉన్న డేటాను ఒక చోట చేర్చి పదే పదే వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా చేయడం, కొత్త బెనిఫిట్ కార్డు జారిచేస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ లో ఇంటింటికి సర్వే జరుగుతోంది.సచివాలయ సెక్రటరీ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుంచే సిబ్బంది సర్వే లో పాల్గొంటున్నారు. సచివాలయ వైద్యాధికారి (ఏ. ఎన్ ఎమ్) లావణ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు తప్పకుండా ఈ సర్వే చేసుకోవాలని ప్రజలుసహకరించాలని తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి:కోట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహార సంఘాల ఉద్యోగస్తుల జె ఏ సి ఆదేశం మేరకు కోట మండలంలో పని చేస్తున్న ప్యాక్ ఉద్యోగులు కోట లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్యాక్ ఆవరణలో ప్లకార్డులు చేతపట్టి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట మండల జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ..సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 36ను భేషరతుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సహకార సంఘాల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. 2019 తర్వాత చేరిన తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న సహకార సంఘం ఉద్యోగులకు గ్రాట్యుటీ రెండు లక్షల మాత్రమే ఉందని దీన్ని 10 లక్షలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. 9వ తేదీ వరకు న్యాయమైన తమ డిమాండ్ల కొరకు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని తరువాత ప్రభుత్వం స్పందించకుంటే జేఏసీ ఆదేశాను సారం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఊనుగుంటపాలెం సీఈవో శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అవధానం కోటి, కొత్తపాలెం, శ్రీనివాసులు సిద్ధవరం, కే.శ్రీనివాసులు తెన్నేలపూడి, కరుణాకర్ రెడ్డి చిట్టెడు, ప్యాక్ సిబ్బంది పాల్గొన్నారు...

## శాంతి భద్రతలకే ప్రాధాన్యం ఎస్ఐ ఆదిలక్ష్మ

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ..అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేస్తూ పెళ్లకూరు మండలంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే నా లక్ష్యం అని ఎస్ఐ ఆదిలక్ష్మ వెల్లడించారు. ఇక్కడ పదవి బాధ్యతలు నిర్వహించిన ఎస్సై నాగరాజును చిట్టమూరు పిఎస్ కు బదిలీ చేయడంతో ఆ స్థానంలో జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు ఆమె సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మండలంలో ప్రజానీకానికి న్యాయం జరుగుతుందని ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేస్తూ పెళ్ళకూరు మండలంలో శాంతియుత వాతావరణం నెలకొల్పగలరనే ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు...

## రావిళ్ళ కాంతమ్మ పార్థవా దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు





తిరుపతి జిల్లా తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరజా నాయుడు మాతృమూర్తి రావిళ్ళ కాంతమ్మ స్వర్గస్తులయ్యారు. ఆ విషయం తెలిసిన వెంటనే భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు. టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ఉత్తమ మహిళా ప్రధానోపాధ్యాయురాలిగా హరిప్రియకు అవార్డు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ మహిళా ప్రధానోపాధ్యాయురాలిగా ఎంపికైన బి.ఎన్. కండ్రిగ మండలం నెలవాయి జెడ్పీ ఉన్నత పాఠశాల ద్వితీయ శ్రేణి ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తరఫున ఆమెను ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో ఆమె చూపిన అంకితభావం, బాధ్యతాయుతమైన సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని పలువురు అభినందనలు తెలిపారు. ఈ సత్కార కార్యక్రమంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్. మురళి, ఆర్.తిరుపాల్, . శ్రీనివాసులు, సి.హేమంత్ కుమార్, నెలవాయి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు విద్యాసామాగ్రిని బహుకరించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షమ కళాశాలను సోమవారం మధ్యాహ్నం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సందర్శించారు. ప్రిన్సిపాల్ కిషోర్ ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి వారితో కుర్చొని ఎమైన ఇబ్బందులు ఉన్నాయ అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులకు విద్యాసామాగ్రిని. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దారా ప్రమీల, తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, నెల్లిపూడి టిడిపి ఇన్చార్జి కల్లూరు హరీష్ బాబు నాయుడు, పలువురు టిడిపి నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## జనరల్ 12

మంగళవారం 6, జనవరి 2026


## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలు

**-డి టి వో ఆర్ సురేష్**



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మండపేటలోని ది మండపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రాంగణంలో గోదావరి ఐ నేత్రాలయము సుబ్బారాయుడు మెమోరియల్ హాస్పిటల్ వైద్య బృందాల సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనచాలకులు కంటి చూపు సరిగా లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే వాహనాలు నడపాలని, ప్రయాణ సమయంలో మద్యం సేవించరాదని, వేగ నియంత్రణ పాటించాలని, సీట్‌బెల్ట్ మరియు హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలని తెలిపారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా విరామం తీసుకోవడం కూడా రోడ్డు భద్రతకు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ అసోసియేషన్ డ్రైవర్లు ఆటో యూనియన్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత రక్తపోటు పరీక్షలు నిర్వహించగా, దాదాపు 100 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్‌తో పాటు వైద్య అధికారులు, వైద్యులు, అసోసియేషన్ సభ్యులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. సంపత్ కుమార్, ఎం. రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, జి. రాధికా దేవి, చైతన్య సుమ, పి.వి.వి.డి. సాయి కుమార్, అలాగే వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలు

**-డి టి వో ఆర్ సురేష్**





ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మండపేటలోని ది మండపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రాంగణంలో గోదావరి ఐ నేత్రాలయము సుబ్బారాయుడు మెమోరియల్ హాస్పిటల్ వైద్య బృందాల సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనచాలకులు కంటి చూపు సరిగా లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే వాహనాలు నడపాలని, ప్రయాణ సమయంలో మద్యం సేవించరాదని, వేగ నియంత్రణ పాటించాలని, సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలని తెలిపారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా విరామం తీసుకోవడం కూడా రోడ్డు భద్రతకు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ అసోసియేషన్ డ్రైవర్లు ఆటో యూనియన్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత రక్తపోటు పరీక్షలు నిర్వహించగా, దాదాపు 100 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్‌తో పాటు వైద్య అధికారులు, వైద్యులు, అసోసియేషన్ సభ్యులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. సంపత్ కుమార్, ఎం. రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, జి. రాధికా దేవి,. చైతన్య సుమ, పి.వి.వి.డి. సాయి కుమార్, అలాగే వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## చేతిపంపు బోరు ఏర్పాటు చేసిన సాపిడ్ సంస్థ




ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

పోలవరం జిల్లా చింతూరు మండలంలోని రామన్నపాలెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గ్రామ దేవతల సన్నిధిలో గత కొన్ని సంవత్సరాల గా చేతి పంపు లేక నీటి కోసం గ్రామస్థులు చాలా ఇబ్బంది పడుతూ ఉండేవారు. ఈ విషయాన్ని మాజీ ఎంపీటీసీ పండా నాగరాజు, పంచాయతీ సర్పంచ్ మడకం వెంకటలక్ష్మ ఆధ్వర్యం లో సాపిడ్ సంస్థ ప్రతినిధులు అహ్మద్ అలీ దృష్టికి తీసుళ్లారు. అహ్మద్ అలీ వెంటనే స్పందించి సాపిడ్ సంస్థ సాయంతో చేతి పంపును ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పూజారి దుమ్మిరి అప్పారావు చేతుల మీదుగా కొబ్బరి కాయ కోట్టి పూజలు చేసి రిగ్గును ప్రారంభించారు, గ్రామ దేవతల సన్నిధిలో నీటి కొరత లేకుండా చేసిన సాపిడ్ సంస్థ ప్రతినిధులకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండా నాగరాజు, రామన్నపాలెం పంచాయతీ సర్పంచ్ మడకం వెంకటలక్ష్మ, గ్రామ పూజారి దుమ్మిరి అప్పారావు, పూసం నారాయణ, వార్డు సభ్యులు దుమ్మిరి చంద్రరావు, పొద్దయ్య , రెడ్డి, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగ్గిరెడ్డిపై విరుచుకుపడ్డ కొత్తపేట టీడీపీ ఎస్సీ నాయకులు

- అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయాలకు వాడొద్దు.
- కాపు-ఎస్సీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు సహించబోమని హెచ్చరిక.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని లాగడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదు రోజులుగా రావులపాలెం వేదికగా కొనసాగుతున్న విగ్రహ వివాదంలో, అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండే ఎస్సీ, కాపు వర్గాల మధ్య కులాల కుంపటి పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏదైనా ఎన్నికలు వస్తేనే మీకు అంబేద్కర్ గుర్తుకు వస్తారా? మీరు అధికారంలో ఉన్నంత కాలం గుర్తుకురాని అంబేద్కర్ విగ్రహం ఇప్పుడు ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు, అంబేద్కర్ విగ్రహానికి సంబంధం ఏమిటని నిలదీశారు. మీ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో, మీ స్వగ్రామంలో మీ సామాజిక వర్గానికి చెందిన హెూటల్ యజమాని (రెడ్డి) ఎంగిలి ప్లేట్లపై మహనీయుడు అంబేద్కర్ ముఖచిత్రాన్ని ముద్రించిన ఘటనను ప్రశ్నించిన 18 మంది దళిత యువకులపై దేశద్రోహం కేసులు పెట్టినప్పుడు అంబేద్కర్ గుర్తుకు రాలేదా? అని విమర్శించారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం రావులపాలెం నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మర్చిపోయారని ఆరోపించారు. ఇప్పుడు ఎస్సీ వర్గాలు ఎవరూ అక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అడగనప్పటికీ, రాజకీయ మనుగడ కోసం ఆయన విగ్రహాన్ని తీసుకు రావడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కుటిల రాజకీయాల్లో అంబేద్కర్ విగ్రహాన్ని వాడకుండా ఉండాలని, లేకపోతే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కొత్తపేట డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలింగి రవిచంద్ర, కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోణాల అంబేద్కర్, సీనియర్ నాయకులు పల్లి యేసు, నల్లా రమణ, బద్దా యేసు, బీర ఇస్సాకు, సవరపు శ్రీను, యార్లగడ్డ మమ్ము తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

ప్రత్యేక గ్రామ సభల్లో ఎంపిడివో రాంబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మండల పరిదిలో ఆయా గ్రామాల్లో పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా తీర్చి దిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా చెత్త రహిత గ్రామ పంచాయతి అనే అంశంపై ఉపాధి హామీ చట్టం యొక్క పేరు మారుస్తూ వికసిత భారత్ - రోజ్ గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) టివిబి-జి రామ్ జిఊ నూతన చట్టం చేయడం వంటి అంశములపై అవగాహన కల్పించుట తోపాటు ఆయా పంచాయతీల్లో తీర్మానం చేయుట కొరకు గ్రామ సభలను నిర్వహించారు. ప్రభుత్వం జారి చేసిన ఆదేశముల మేరకు కాజులూరు మండల పరిధిలో ప్రతి గ్రామపంచాయతిల యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభలకు కాజులూరు మండల డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ రూపా , ఏపిఎం , ఏపీఓ, తదితరులను మోనిటరింగ్ అధికారులుగా నియమిస్తూ, ఈ గ్రామసభల లకు ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కరు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో సూచించిన అంశాల గురించి చర్చ అనంతరం తీర్మానం చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బందిని ఎంపీడీవో రాంబాబు ఆదేశించారు. ఈసందర్భంగా పర్యటనలో భాగంగా గొల్లపాలెం, ఆర్యవటం, ఐతపూడి ఆయా చోట్ల గ్రామపంచాయతీలను ఎంపీడీవో రాంబాబు గ్రామ సభల నిర్వహణ పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## కూనవరంలో వికసిత్ భారత్ జి రామ్ జీ సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామ పంచాయతీ నందు కేంద్ర ప్రభుత్వం ద్వారా వికసిత్ భారత్- జి రామ్ జి అవగాహన సదస్సు. స్వచ్ఛ సంక్రాంతి ఉద్దేశించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాన్ని చూపిస్తు గ్రామ శ్రామికులకు అవగాహన కల్పిస్తున్న గ్రామ సర్పంచ్ వాక పల్లి ఈశ్వరి సత్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటు వంటి మండల పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తులసి కృష్ణ మరియు గ్రామ కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది ఇన్చార్జి సెక్రటరీ బాలాజీ కీర్తన చెరువు సెక్రటరీ తేజ వీఆర్వో కుమారి మరియు సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ బి. దేవానందం మెట్లు శ్రామికులు తదితరులు పాల్గొన్నారు ,

## వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంతో ఉపాధికి మరింత గ్యారంటీ

- కొత్తపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.
- కొత్తపేట గ్రామసభలో రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు అందజేత
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమిప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొత్త రూపును తీసుకువచ్చి నేటి పరిస్థితులకు అనుగుణంగా అందరికీ మేలు కలిగే విధంగా వికసిత్ భారత్ జిరామ్ జీ పథకం రూపుదిద్దుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. దీనితో ఉపాధికి మరింత గ్యారంటీ రాబోతోందని ఎమ్మెల్యే బండారు అన్నారు. కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 125 రోజుల వేతన ఉపాధి హామీతో పాటు నీటి భద్రత, రైతాంగానికి మేలు చేసే విధంగా వికసిత్ భారత్ జీరామ్ జీ ఉండబోతుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఆస్తులు ఏర్పాటు చేసే విధంగా, మౌలిక సదుపాయాల కోసం, రహదారుల అనుసంధానం కోసం, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల గదుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. గతంలో 100 రోజులు ఉన్న పనిదినాల సంఖ్య నేడు 125 రోజులకు పెరగడం, వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు వ్యవసాయ పనుల సమయంలో విరామం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లో 125 రోజులు ఉపాధిహామీ గ్యారంటీ లభించడం పేదప్రజలకు మేలు చేసేవిధంగా ఉందని తెలియజేశారు. జీవనోపాధి పెంచడం కూడా ఈ పథకంలో భాగం అన్నారు. కొత్తపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. రూ.5లక్షలతో గవర్నమెంట్ హాస్పటల్ లో షెడ్ నిర్మించామని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.1.87కోట్లకు అంచనాలు రూపొందించి ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖా మంత్రులకు పంపడం జరిగిందన్నారు. వీఆర్వో ఆఫీసు సమీపంలో రెండు బస్ షెల్టర్లు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ తీసుకురావడం జరిగిందన్నారు. ఎక్సైజ్ కార్యాలయం బ్యాంక్ కాలనీకి షిఫ్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏనుగు మహల్ లో డ్రైన్లు, రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కైలాసభూమి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రూ.3 కోట్లతో నిర్మించనున్న కమ్మిరెడ్డి పాలెం - వాడపాలెం రహదారి పనులు త్వరలోనే మొదలుపెడతామన్నారు. వాడపాలెం పెదపేట రహదారి తారు రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. గత ప్రభుత్వ హయంలో జరి గిన అనేక రెవెన్యూ తప్పిదాలను సరిదిద్ది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఇంకా రైతులకు కొన్ని సమస్యలు మిగిలి ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సి ఉందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అనేక మార్పులు చేయడం జరిగిందని, 17 అధికారాలు డీ సెంట్రలైజ్ చేయడం జరిగిందన్నారు.

[illegible]

బాగుండాలంటే అందరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ని చెత్త రహిత రాష్ట్రంగా, కొత్తపేట చెత్త రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మన ఇల్లు ఎంత బాగున్నా, మన వీధులు, గ్రామాలు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే మనం అనారోగ్యం పాలవడం గ్యారంటీ అన్నారు. అందుకే అందరూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**కాకినాడ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్**



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా స్థాయి కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్. శ్రీధర్, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మ, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాస రావు తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఇన్చార్జి కలెక్టర్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం - 441 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదు అయిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం అందించాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ క్లినిక్ కు 134 అర్జీలు.

రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ డీఆర్వో వెంకటరావు, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రెవెన్యూ అంశాలపై 134 అర్జీలు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెకట రావు తెలిపారు. అనంతరం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలలో అందిన అర్జీల పరిష్కార పురోగతిని డీఆర్వో వెంకటరావు అధికారులతో సమీక్షంచారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# ఈ మార్గదర్శి వేసిన బాట.. భావితరాలకు బంగారు బాట..

- రూ. కోటి ఖర్చుతో పీ4 కింద వెల్వడంలో రహదారి
- డా. లకిరెడ్డి హనిమిరెడ్డి సామాజిక సేవ
- ఈ సేవాతత్పరత పేదల కుటుంబాలకు కొత్త వెలుగు
కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- 2029 నాటికి పేదరికాన్ని పూర్తిగా దూరంచేసే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమం ద్వారా ఇచ్చిన పిలుపుతో బంగారు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎందరో మార్గదర్శులుగా ముందుకొస్తున్నారు. సామాజిక సేవకు సై అంటూ పేద కుటుంబాల జీవన స్థితిగతులను మార్చే మౌలిక వసతుల కల్పనకు సైతం మరికొందరు కృషిచేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మైలవరం మండలం, వెల్వడం గ్రామంలో రూ.కోటితో డా. లకిరెడ్డి హనిమిరెడ్డి పీ4 కార్యక్రమం కింద 750 మీటర్ల పొడవైన సిమెంటు రహదారిని నిర్మింపజేశారు. వరవకట్ట నుంచి తోలుకొడు వెళ్లే రోడ్డు వరకు వేసిన ఈ రహదారిని గౌరవ స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. డా. లకిరెడ్డి హనిమిరెడ్డికి పీ4 ధ్రువీకరణపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డా. లకిరెడ్డి హనిమిరెడ్డి కుటుంబం ఇప్పటికే గ్రామంలో మూడు కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, నాలుగు కిలోమీటర్ల మేర డ్రెయిన్ల ఏర్పాటుకు నిధులు వెచ్చించిందన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళ్యాణమండపం, బస్ షెల్టర్, రెవెన్యూ భవన్.. ఇలా వివిధ నిర్మాణాలకు దాదాపు రూ. 20 కోట్లతో చేయూతనిచ్చి సేవాతత్పరతను చాటుకున్నార న్నారు. తాజాగా రూ.కోటి ఖర్చుతో మరో రహదారిని నిర్మింపజేసి పెద్ద మనసు చాటుకున్నారన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు మరింత మంది ముందుకురావాలని కోరారు. కేవలం ఆర్థిక వనరులే కాదు.. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు వేసే ఓ చిన్న అడుగు పేద కుటుంబాలు ఎదిగేందుకు దోహదం చేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పుట్లూరు మండలంలోని అన్ని చెరువులను నింపండి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.టి. రామాంజనేయులు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలం లోని సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టునుంచి సాగునీరు త్రాగానీరు విడుదల చేసిమండలం లోని అన్నిచెరువులను నింపాలి మండలానికిరెగ్యులర్ తహసీల్దార్ నినియమించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. టి. రామాంజనేయులు కోరారు.ఈరోజు పుట్లూరు మండల డిప్యూటీ తహసీల్దార్ గారిని కలిసి విన్నతిపత్రం ఇవ్వడం జరిగినదిఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. టి. రామాంజనేయులు మరియు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ లుమాట్లాడుతూ పుట్లూరు మండలంలో రైతులకు ప్రస్తుతం తీవ్రసాగునీటి కొరకతో ఇబ్బందులు పడుతున్నారు పుట్లూరు మండలంలోని పుట్లూరు కోమటికుంట్ల గరుగుచింతపల్లి గ్రామాలలోని చెరువులతో పాటు ఎల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువులకు సుబ్బరాయసాగర్ ప్రాజెక్టు ద్వారా తగినంత సాగు త్రాగునీటిని విడుదల చేయకపోవడం వల్ల ఆయకట్టు భూములుఎండిపోయి పంటలు దెబ్బ తినే పరిస్థితి నెలకొంది ఈ ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు ప్రస్తుత రబీ ఖరీఫ్ సాగుకాలంలో తక్షణమే సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి సంబంధిత చెరువులు నింపి చివరి ఆయకట్టు వరకు సమానంగా సాగునీరు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము తద్వారా రైతులు పంటలను కాపాడుకొని జీవనాధారాన్ని కొనసాగించగలుగుతారు అని అలాగే పుట్లూరు మండలం లో రెగ్యులర్ తహసిల్దారు లేక మండలంలోని రైతులందరూ కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నతాధికారులు గమనించి ఇప్పటికైనా తక్షణమే రెగ్యులర్ తహసిల్దార్ నియమించాలని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల గౌరవ ఉఫాధ్యక్షుడు బి. చిన్ని కృష్ణుడు యాదవ్, మండల సహాయ కార్యదర్శి టి.ఓబులయ్య, కమిటీ నాయకులు బి.ఓబుల్ రెడ్డి, మండల నాయకులు పుట్లూరు వీరయ్య, జి ఆంజనేయులు, కె చిన్న హుషాన్, నాగప్ప,తదితరులు పాల్గొన్నారు

## చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించిన కే. సాయి ఈశ్వర్

-హిందూపురం విద్యార్థికి అరుదైన ఘనత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన కే. సాయి ఈశ్వర్ అంతర్జాతీయ స్థాయిలో చదరంగంలో రేటింగ్ సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. స్థానిక పాంచజన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న సాయి ఈశ్వర్ ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచి ఎలో (ఈ ఎల్ ఓ) రేటింగ్ సాధించాడు.డిసెంబర్ నెలలో కన్నూర్ నిర్వహించిన అండర్-18 క్లాసిక్ చెస్ టోర్నమెంట్ లో పాల్గొని రేటింగ్ పాయింట్లు సాధించిన సాయి ఈశ్వర్, క్లాసిక్ విభాగంలో ఈ ఎల్ ఓ 1569 రేటింగ్‌ను సొంతం చేసుకున్నాడు. అలాగే తుముకూర్, బెంగళూరు నగరాల్లో జరిగిన అంతర్జాతీయ రాపిడ్ చెస్ టోర్నమెంట్ లో పాల్గొని రాపిడ్ విభాగంలో ఈ ఎల్ ఓ 1410 రేటింగ్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా సోమవారం పాంచజన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సాయి ఈశ్వర్‌ను పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అభినందించారు. ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే అంతర్జాతీయ రేటింగ్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. చదువుతో పాటు చెస్‌ను సైతం ప్రోత్సహించడంతో అటు చదువులో ఇటు చెస్ లో బాగా రాణిస్తున్నట్లు వివరించారు. సాయి ఈశ్వర్ మాట్లాడుతూ, ఈ విజయానికి ముఖ్యంగా తన కోచ్ గోపీనాథ్ మార్గ దర్శకత్వం, పాంచజన్య స్కూల్ యాజమాన్యం ఇచ్చిన ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ చదువుతో పాటు చదరంగానికి సుమారు నాలుగు గంటలు ఆన్‌లైన్‌లో సాధన చేయడం వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగానని తెలిపారు. భవిష్యత్తులో మరింత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి వన్నె తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఘనత సాధించిన సాయి ఈశ్వర్‌ను పాఠశాల యాజమాన్యం, కోచ్, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి, ఏఓ భాస్కర్, ఉపాధ్యాయురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

-అందుబాటులోకి టోల్ ఫ్రీ నెంబర్ -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తెలుసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. సోమవారం తన చాంబర్ లో కమీషనర్ మాట్లాడుతూ, ఇప్పటి కే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం కార్యాలయంలో నిర్వహించడంతోపాటు ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అయితే మరింత పారదర్శకంగా ప్రజాసేవలను మెరుగుపరచాలన్న ఉద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. నేరుగా కార్యాలయానికి వచ్చి సమస్యలను చెప్పుకోలేని ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే నిర్దిష్ట వ్యవధిలోగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నా రు. వీధి దీపాలు, కాలువలను శుభ్రం చేయకపోవడం, నీటి సరఫరాలో అంతరాయాలు, చెత్త సేకరణ వంటి సమస్యలతో పాటు ఇతర మున్సిపల్ సమస్యలను కూడా తెలియజేయవచ్చని కమిషనర్ తెలిపారు. ప్రతిరోజు కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ సమస్యలను ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 18004252633 ద్వారా తెలియజేయవచ్చన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా విభాగాలకు చేరవేసి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో 26 మందికి రూ.14.32 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో అనారోగ్య బాధితులకు ఆర్థిక ఊరట

సంక్షోభ సమయంలో సీఎం సహాయ నిధి జీవనరేఖ:హరీష్ బాబు





ప్రజాభూమిప్రతినిధి,ధర్మవరం:- ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 14 లక్షల 32 వేల 987 విలువైన చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయాల్లో ప్రభుత్వ అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని, అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నిధిని మరింత పారదర్శకంగా, వేగంగా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చిట్టా చివరి వ్యక్తి వరకూ చేరాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకులేటి వీరనారప్ప, పోతులనాగేపల్లి లక్ష్మీనారాయణ, వడ్డే శీనా, బోయ నరసింహులు, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు నబి రసూల్, సొమ్లా నాయక్, రవి, భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వద్దు

-భవిత కేంద్రంలో ప్రపంచ ఘనంగా అంధుల దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఎంజిఎం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రపంచ అంధుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల విద్యా శాఖ అధికారి డాక్టర్ ఏ.హెచ్. గంగప్ప హాజరై, అంధులుగా ఉంటూ వివిధ రంగాల్లో విజయాలు సాధించిన వారి స్ఫూర్తిదాయక విజయ గాథలను వివరించారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా, అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంటుందనిపేర్కొన్నారు. ఇటీవల వరల్డ్ కప్ లో విజయం సాధించిన కెప్టెన్ దీపిక విజయ ప్రస్థానాన్ని సభాముఖంగా వివరించారు. ఫిజియోథెరపిస్ట్ రూపేష్ నాయక్ దివ్యాంగ పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని సూచించారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ వెంకటరమణ తన జీవిత అనుభవాలను పంచుకుంటూ, పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వరకు దివ్యాంగ చిన్నారులకు ఉచిత చికిత్స అందిస్తామని ప్రకటించారు. అనంతరం బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయగా, అంధులుగా ఉంటూ ఉపాధ్యాయులుగా రాణించిన నాగార్జున, శంకరమ్మ, రామాంజనేయులు, నరేష్, రవీంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఐఆర్పీలు లలిత, నందిని, ఆయా గంగా రత్నమ్మ, దివ్యాంగ చిన్నారులు, తల్లిదండ్రులు పా పాల్గొన్నారు.

## పంటల సాగు భూసార పరీక్షలు ఎంతో అవసరం

-ఎన్ఎస్‌పీఆర్ లో రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భూసార పరీక్షల ద్వారా పంట దిగుబడులు పెంచడంతో పాటు వ్యవసాయ రంగాన్ని శాస్త్రీయంగా అభివృద్ధి చేయవచ్చని ఏరిస్ అగ్రో లిమిటెడ్ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భూసార పరీక్షలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కళాశాల బోటనీ, కెమిస్ట్రీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ముంబైకి చెందిన ఏరిస్ అగ్రో లిమిటెడ్ సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ వర్క్‌షాప్‌లో తొలి రోజున సైన్స్ విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, భూసార విశ్లేషణ, పంట మార్పిడి వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. కళాశాల ప్రాంగణంలోని మట్టిని సేకరించి, మట్టి పరీక్షల ప్రాధాన్యతను నిపుణులు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని, యువత వ్యవసాయ శాస్త్రాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వక్తలు సూచించారు. పీఎం ఉపాధి పథకం కింద గ్రామీణ, వ్యవసాయ నేపథ్యం కలిగిన 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, పీఎం ఉషా కోఆర్డినేటర్ డా. శ్రీధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భోజప్ప, ఏరిస్ అగ్రో లిమిటెడ్ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా సైకిల్ పోలోలో రాష్ట్రవిజయం

బి.మఠము, నందలూరు మండలాల విద్యార్థుల అద్భుత క్రీడాప్రదర్శన!

ప్రజాభూమిప్రతినిధి,మైదుకూరు :



కడప జిల్లా మేధా డిఫెన్స్ అకాడమీ, మైదుకూరులో రాష్ట్రస్థాయి సైకిల్ పోలో పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో బి.మఠము మండలం, నందలూరు మండలం విద్యార్థులు అసాధారణ ప్రదర్శన పొందించి, ఘన విజయం సాధించారు. ఫైనల్ మ్యాచ్‌లో చిత్తూరు జట్టిని 3-1 గోల్స్ తేడాతో ఘటకంగా ఓడించి, కడప జిల్లా స్టేట్ టీమ్‌లో చోటు సంపాదించారు. ఇక తదుపరి దశగా పులివెందుల్లో జరిగే నేషనల్ లెవల్ సైకిల్ పోలో టోర్నీకి ఈ జట్టు ఎంపికైంది. ఈ విజయం జిల్లా క్రీడా రంగానికి గర్వకారణంగా మారింది.



పాల్గొన్న పాఠశాలలు & విద్యార్థులు- భీమటం మండలం, కందిమల్లాయపల్లె జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు.
నందలూరు మండలం గురుకుల పాఠశాల విద్యార్థులు
కడప జిల్లా సబ్-జూనియర్ విభాగంలో ప్రవళిక నందిని, సంధ్య షర్మిల, రవణీ బాయ్*లు సైకిల్ పోలో విభాగంలో మొదటి స్థానం సాధించి విజేతలుగా నిలిచారు. వీరి క్రీడాసామర్థ్యం, టీమ్‌వర్క్ ఈ విజయానికి కీలకం.

పోటీ నేపథ్యం & పాల్గొన్న జిల్లాలు

8 జిల్లాల నుంచి ఘనంగా పాల్గొన్న ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో కడప జట్టు అఖండ విజయం సాధించింది.

పాల్గొన్న జిల్లాలు:- ఈస్ట్ గోదావరి- విజయనగరం- కృష్ణ- చిత్తూరు- కర్నూలు- అనంతపురం- ప్రకాశం- కడప

ఫైనల్‌లో చిత్తూరును 3-1 తేడాతో ఓడించడం ద్వారా కడప జిల్లా మొత్తం ట్రోఫీని స్వాధీనం చేసుకుంది. ఈ పోటీలు క్రీడా ఆసక్తిని పెంచడానికి, డిఫెన్స్ అకాడమీ ద్వారా నిర్వహించబడ్డాయి.



సిబ్బంది అభినందాలు

ఈ ఘనవిజయాన్ని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.విజయలక్ష్మి, పి.డి.పుష్పలత మరియు ఉపాధ్యాయులు కొండారెడ్డి, నారాయణమ్మ, చెన్నమ్మ, చంద్రిక, సంధ్యారాణి, కళాభారతి, సుమతి, శివప్రసాద్ రెడ్డి, పరిమళ, కమల్, బి.ఎలిజబెత్ రాణి, ఓబులే సులు హృదయపూర్వకంగా అభినందించారు. "వీరి కష్టం,







అంకితభావం జిల్లాకు గర్వకారణం. నేషనల్‌లో కూడా విజయం సాధించాలి" అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా




ప్రతికూలీకి ఉపాధి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీ కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. మండలంలోని సంక్రాంతికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వికసిత్ భారత్ జి రామ్ జి అనే పేరు ప్రవేశ పెట్టిందని కూలీలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వంద రోజులు ఉన్న పనులను 125 రోజులకు ప్రభుత్వం పెంచిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా సంక్రాంతి లోపు ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయా గ్రామ ప్రజాప్రతితులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రెడ్డెయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి షపినాయక్, సర్పంచ్ చంద్రాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఆసుపత్రి కమిటీ సభ్యులు వెంకట్రామరాజు, భాస్కర్ రెడ్డి, మైనార్టీ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్, విజయ భాస్కర్, సాదుల్లా, పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వార్డులలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరింపజేయాలి

పలు వార్డుల్లో పర్యటించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వార్డులలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, గుత్తేదారులు పరిష్కరింపజేయాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి కాలనీ, గాయత్రి కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వార్డులలో తిరిగి వార్డు ప్రజలను స్వయంగా వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పులివెందుల మున్సిపాలిటీ కి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. నిధులు ఇవ్వకున్నా సాధారణ నిధుల తో మునిసిపల్ కౌన్సిల్ ద్వారా, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిధుల ద్వారా పనులు చేస్తున్నామని తెలియచేసారు . వార్డులో ఏమి సమస్యలు ఉన్నా వెంటనే మాకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఛైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ , మునిసిపల్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజాభూమి






## మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా 09 మరియు 10వ తరగతి విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపడాలి

### వికసిత్ భారత్ జి-రామ్-జి పథకాన్ని వినియోగించుకొని జిల్లాలోని చిన్న తరహా నీటిపారుదల చెరువులను నింపాలి:జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా 09 మరియు 10వ తరగతి విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపడాలని, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని వినియోగించుకొని జిల్లాలోని చిన్న తరహా నీటిపారుదల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... మదనపల్లి సబ్ కలెక్టర్ రాయచోటి మరియు పీలేరు ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తాసిల్దార్లు, హౌసింగ్ తదితర శాఖల సిబ్బందితో... మై స్కూల్ మై ప్రైడ్ వికసిత్ భారత్ జి రామ్ జి పి జి ఆర్ ఎస్ ద్వారా అందే అర్జీల పరిష్కారం జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులకు భూసేకరణ రీ సర్వే స్వామిత్వ స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం పై సమీక్షిస్తూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న గెజిటెడ్ అధికారులు ఆయా పాఠశాలల్లో 9 మరియు 10 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు గెజిటెడ్ అధికారులు రోల్ మోడల్ గా నిలిచి అభ్యసన ఫలితాలను పెంచాలన్నారు. ఇంగ్లీష్ మాట్లాడే ఆసక్తిని పెంచాలని ఇంగ్లీష్ మాట్లాడగలిగే సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. జిల్లా పాలన యంత్రాంగం రూపొందించిన ఏఎన్ఎం విస్తా మొబైల్ అప్లికేషన్ లో సంబంధిత గెజిటెడ్ అధికారులు వారికి కేటాయించబడిన పాఠశాలల తనిఖీ, అభ్యసన వివరాలు తదితర అంశాలను పొందుపరచాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై సమీక్షిస్తూ... ప్రజలకు నాణ్యమైన పరిష్కారాలను చూపాలని ఆదేశించారు. నూతన సాంకేతికతలను వినియోగించుకొని అర్జీలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. వికసిత్భారత్ జి-రామ్-జి అంశంపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ... అన్ని మండలాల ఎంపీడీవోలు అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులైన ఎమ్మెస్ ఎం ఇ పార్కుల ఏర్పాటు రైల్వే లైన్ క్రాసింగ్ పాయింట్లు ఏర్పాటు తదితర ప్రాజెక్టులకు అవసరమయ్యే భూ సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖ పై సమీక్షిస్తూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని హౌసింగ్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై సమీక్షిస్తూ మున్సిపల్ కమిషనర్లు స్వచ్ఛతపై దృష్టి సారించి ప్రతిరోజు యాంటీ లార్వా కార్యక్రమాన్ని తూచా తప్పకుండా చేయాలన్నారు. మునిసిపల్ నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై సమీక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మరియు స్పందిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షిస్తూ ఎంపీడీవోలు మరియు నీటిపారుదల శాఖ ఏఈలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉన్న అన్ని చిన్న తరహా నేటిపారుదల చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలన్నారు. వికసిత్భారత్ జి రామ్ జి పథకాన్ని చెరువులకు నీటిని తీసుకువెళ్లే ఫీడర్ కాలువల పూడిక తీత తదితర పనులకు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేస్తున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే మరియు స్వామిత్వ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రెవెన్యూ శాఖ మరియు సర్వే శాఖ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, రాయచోటి మరియు పీలేరు ఆర్డిఓ శ్రీనివాస్, అన్ని మండలాల తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, ఇరిగేషన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## టేకూరుపేట గ్రామ సభలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డు చైర్మన్ నారిసెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



టేకూరుపేటలో జరిగిన గ్రామసభలో పాల్గొని కేంద్రము రాష్ట్రము సహ కారంతో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ పథకం.. గ్రామీణ భారతదేశన్ని కేవలం ఉపాధి ఇచ్చే స్థాయి నుండి స్వయం సమృద్ధి సాధించే స్థాయికి తీసుకెళ్లే ఒక గొప్ప విప్లవం అని ప్రధానంగా శారీరక శ్రమ మరియు తాత్కాలిక వేతనాల పై ఆధారపడి ఉంటే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ మాత్రం గ్రామాల రూపురేఖలు మారుస్తూ శాశ్వత ఆస్తుల కల్పన మరియు సుస్థిర అభివృద్ధి పెంపొందించడం పై దృష్టి సారిస్తుందని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారని ముఖ్యంగా వ్యవసాయ రంగానికి రైతులకు మంచి చేసే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రైతులకు గ్రామ ప్రజలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అదేవిధంగా నరేంద్ర మోడీ దేశం కోసం దేశ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని అందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణారెడ్డి పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి డెవలప్మెంట్ ఆఫీసర్ శేషారెడ్డి ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఏపీవో రవీంద్ర రెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఎంపీపీ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పద్మ సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజలు కూటమి నాయకులు రైతులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం-1గ్రామ పంచాయతీలో ఘనంగా “స్వచ్ఛ సంక్రాంతి-వికసిత్ భారత్” గ్రామసభ

ప్రజాభూమి, సిద్దవటం



కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశా ల తో సోమవారం అన్ని గ్రామ సచివా లయాలలో స్వచ్ఛ సంక్రాంతి- వికసిత్ భారత్ గ్రామ సభలు నిర్వహించారు అందులో భాగంగా సోమవారం మాధవరం-1 గ్రామపంచాయతీలో సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలను పరిశుభ్రంగా సుందరీకరించడమే లక్ష్యంగా పనిచేయాలని తీర్మానించారు. గ్రామ సభలో ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల అభివృద్ధి, రాబోయే వేసవి దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు, ఏవైనా పైపులైన్లు లీకేజీలు అరికట్టడం, వీధిలైట్లు, డిజిటల్ డోర్ నెంబర్స్, శ్మశానానికి కరెంటులైను, నీటి వసతి, జగనన్న కాలనీలో వీధిలైట్లు వేయడం, మెయిన్ రోడ్డులో ప్రతి వీధిని సులభంగా గుర్తించేందుకు ప్రతి వీధికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, నిరుపయోగంగా వుంటూ శిథిలావస్థలో వున్న వాటర్ ట్యాంకు తొలగింపు లాంటి తదితర అంశాలపై ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకుని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, యం. పి.టి.సి శివయ్య, పంచాయతీ కార్యదర్శి లక్షినరసయ్య, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు గ్రామ సభను విజయవంతం చేశారు.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కి ఘన సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరిని ఘనంగా సన్మానించారు. సోమవారం విజయవాడలోని ఆయన నివాస గృహంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం శాలువ, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి బాటలో రాష్ట్రం ముందుకెళ్తుందన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి

### పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ సుధాకర్ నాయుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల గ్రామపంచాయతీ గ్రామసభ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా వికసిత్ భారత్ జి రామ్ జీ కార్యక్రమం గురించి వక్తలు వివరంగా సభకు సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి జి రామ్ జి కార్యక్రమాన్ని సవివరంగా వివరించారు.



కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న మహాత్మా గాంధీ రోజ్గార్ యోజన పథకం పేరు మార్చి జి రామ్ జి అనే కొత్త పేరుతో మహాత్మా గాంధీ పనికి ఆహార పథకాన్ని ప్రస్తుతము జి రామ్ జి పేరుతో అదే కార్యక్రమాన్ని పునః ప్రారంభించారు. గతంలో 100 రోజులు గా ఉన్న పనికి ఆహార పథకాన్ని ఇప్పుడు 125 పని దినాలుగా మార్చారు. అలాగే శక్తివంతమైన జీవన భృతిని కల్పించారు. పనిచేసిన రోజులకు గడువు లోపలే చెల్లింపులు ఒకవేళ ఆలస్యం అయితే దానికి పరిహారం చెల్లిస్తారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాలను అనుసంధానిస్తారు ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతికను ఉపయోగించి ఈ కార్యక్రమాన్ని పటిష్ట పరుస్తారు అని ఏవో రవి సభను ఉద్దేశించి చెప్పారు . జి రామ్ జీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతంగా కేంద్రం నిర్ణయించింది. ఇలాగైతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం బాధ్యతగా పనిచేస్తుందని కేంద్రం భావించింది ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు కార్యదర్శి ఖాసిం పీరా ఏపీవో రవి మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజాభూమి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈఓ నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరిస్తు ప్రజాదారణ పొందుతున్న ప్రజాభూమి దినపత్రిక యజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి రిపోర్టర్ హరి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### రిలే నిరాశ దీక్షలు చేపట్టిన సహకార సంఘ ఉద్యోగులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను వెంటలే పరిష్కరించాలని ఉద్యోగులు సోమవారం స్థానిక సహకార సంఘ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఈనెల 5వ తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించా లని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సీలింగ్ విధించి రెండు లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని గ్రావిటీ చట్టాన్ని అమలు పరిచి చట్ట ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపులు చేపట్టా లని వారు డిమాండ్ చేశారు అలాగే ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా చెల్లించి ఉద్యోగ సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతుందని,కావున ప్రతి ఉద్యోగి కి 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. సహకార సంఘాల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార సంఘ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### - గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దిశా నిర్దేశంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా పూర్తయింది. ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన విమానం దిగిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు. అనంతరం మేదర రవికుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రుల కళ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆరంభం కావడంతో సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎంఆర్, ఎల్ & టి, డిజిసిఏ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సరికొత్త చరిత్రకు నాంది అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్, భోగాపురం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ 18 నెలల్లో పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచిందని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ అయినా, రాష్ట్ర అభివృద్ధి అయినా అది విజనరీ నేత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు.

## సువార్త వ్యాన్ ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### దళిత ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



సువార్త వ్యాను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా కొర్రకోడు గ్రామంలో సువార్త చెప్పేందుకు వెళ్లే వ్యాన్ ను కొంతమంది మతోన్మాదులు దంశం చేసి అందులో ఉండే విశ్వాసులను లాగడం, రాళ్లతో కొట్టడం చాలా దుర్మార్గమన్నారు. వారి గ్రామంలో సువార్త చెప్పాలని వెళ్లినవారిని గ్రామంలో సువార్త చెప్పేందుకు వీలులేదని వెనక్కి పంపించాలి గాని ఇలా రాక్షసుతత్వంగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించారు.ఇలాంటివారిని పోలీసులు ఉపేక్షించేం దుకు వీలు లేదన్నారు. రాష్ట్రంలో క్రైస్తవుల మీద అనేక దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాలకుడి చిత్తశుద్ధి.. అధికారుల నిర్లక్ష్యం!

### -పీజీఆర్ఎస్ వేదికగా తేడా స్పష్టం

### -సంతకాలు పెట్టి వెళ్లిపోతున్న అధికారులు

### -సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్ష పర్యవేక్షణ



రిజిస్టర్ లో అధికారులు సంతకాలు చేసిన దృశ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీ జి ఆర్ ఎస్ వేదిక హిందూపురంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారుతోంది. ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించాల్సిన ఈ కార్యక్రమానికి అధికారులు అరకొరగా హాజరై, సంతకాలు పెట్టి వెళ్లిపోతుండటమే తప్ప ప్రజల అర్జీలపై స్పందన లేకుండా సమావేశం ముగుస్తోందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పీ జి ఆర్ ఎస్‌కు అరకొరగా హాజరవుతున్న అధికారులు, సంతకాలు పెట్టి వెళ్లిపోతుండటమే తప్ప ప్రజల అర్జీలపై సమీక్ష గాని, పరిష్కారానికి స్పష్టమైన చర్యలు గాని తీసుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు, రేషన్, ఉపాధి హామీ పనులు, గృహాల సమస్యలు వంటి కీలక అంశాలతో వేదికకు వస్తున్న ప్రజలు సమాధానం లేకుండానే తిరిగి వెళ్లాల్సి వస్తోంది. అయితే ఈ నిర్లక్ష్యానికి పూర్తి భిన్నంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజా సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. అధికారులపై ఆధారపడకుండా, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ప్రతినెలా ప్రత్యేకంగా ప్రజా



అధికారులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ సమస్యలపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేపడుతున్నారు. సమస్యను వినడమే కాకుండా, సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసి పరిష్కారానికి గడువు విధిస్తున్నారు.పాలకుడిగా ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుంటే, అదే స్థాయిలో అధికారుల్లో బాధ్యతాభావం కనిపించడం లేదన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. ప్రజా సమస్యల విషయంలో పాలకులు చూపుతున్న చిత్తశుద్ధి అధికారుల్లో కనిపించడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు సంతకాలతో కాదు... చర్యలతోనే పరిష్కారమవుతాయని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలకు అంతా సిద్ధం



ప్రజాభూమి, సిద్ధవటం

నూతన సంవత్సరము, సంక్రాంతిని పురస్కరించుకొని భాకరాపేట ఎన్టీఆర్ గ్రౌండ్ నందు త్వరలో జరగబోవు బిపి ఎల్ మెగా క్రికెట్ టోర్నమెంటుకు రెం డు రోజులుగా ఆటస్దలం సిద్ధం చేస్తు న్నారు. జిల్లా నుండి ఆటగాళ్ళు ఆసక్తి కలిగిన క్రికెట్ టీములు ముందుగా ఎంట్రీ ఫీజు చెల్లించి తమ యొక్క జట్టు పేరు నమోదు చేసుకోవాలని మేనేజ్మెంట్ కమిటీ తెలిపారు. మొదటి బహుమతి రూ. లక్ష రూపాయలు రెండవ బహుమతిగా రూ.50వేల రూపాయలు మూడో బహుమతిగా రూ.15వేల రూపాయలు గెలుపొందిన జట్లకు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. జనవరి 7వ తేదీ నుండి మ్యాచ్ లు ప్రారంభమవుతాయని ఆరవ తేదీ ఎంట్రీ ఫీజుకు చివరి గడువు అని వారు తెలిపారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో భాకరాపేట సచివాలయం దగ్గర ఎన్టీఆర్ గ్రౌండ్ నందు మ్యాచ్ లు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొని క్రికెట్ పోటీలను తిలకించవచ్చునని తెలిపారు. ఆటగాళ్ళు ఇంకేదైనా సమాచారం కోసం కొన్ని నిర్వాహకుల ఫోన్ నెంబర్లు శీను నాయుడు 8074504481, రెడ్డయ్య నాయుడు,9177243628, రామకృష్ణ నాయుడు, 8309327684 లను సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి గల జట్లు ఫోన్ ద్వారాగాని నేరుగా వచ్చిగాని మీయొక్క జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## స్వచ్ఛ సంక్రాంతిని విజయవంతం చేద్దాం

### - పరిశుభ్రం, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ నాగభూషణం రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గోసల ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.